సాహితీ గత వారంరోజుల పై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

3-9-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 216 పేజీలు: 12 వెల: 6.50

## కొట్టుకుపోయిన ఏడు వంతెనలు 2లో

ఒక్కడే 41 మంది పోలీసులను ఎలా గాయపరిచాడు: స్వామి 9లో



మోకాటిలోతు నీటిలో వరదబాధితులను పరామర్శించేందుకు వెళ్తున్న సిఎం చంద్రబాబు

# అంతులేని జలవిషాదం



## ఇంకా భారీ వరదల్లోనే చిక్కుకున్న విజయవాడ

● రెండు రోజులుగా కురుస్తున్న ఎడతెగని వర్షాలకు కకావికలైన రాష్ట్ర ప్రజలు ● బుడమేరు పొంగడంతో మరింత దిగజారిన పరిస్థితి ● పెదలంకలో కొట్టుకుపోయిన 300 పాడి గేదెలు ● ముమ్మరంగా సాగుతున్న సహాయక చర్యలు ● ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది, ప్రత్యేక హెలికాప్టర్లతో బాధితులకు చేయూత

**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ పశ్చిమ, మధ్య నియోజకవర్గాల్లోని చాలా ప్రాంతాలు వరద గుప్పిట చిక్కుకున్నాయి. రెండురోజుల పాటు కురిసిన వర్షాలకు నగరం నీట మునిగింది. బుడమేరు పొంగడంతో పరిస్థితి మరింత దిగజారింది. దాదాపు 2.76 లక్షల మంది ఆహారం, తాగునీరు లేక అల్లాడుతున్నారు. వారి ఇళ్లన్నీ ఆరడుగుల మేర నీటిలో మునిగాయి. ముందస్తుగా భారీ వర్ష సమాచారం ఉన్నా అధికార యంత్రాంగం సమర్థంగా వ్యవహరించలేదు. అనుకున్న విధంగా సహాయక చర్యలు చేపట్టలేకపోయింది. ఇంత వరద వస్తుందని అంచనా వేయలేకపోవడంతో పరిస్థితి అత్యంత దారుణంగా తయారైంది.
దీంతో సిఎం చంద్రబాబు రంగంలోకి దిగాల్సి వచ్చింది. సింగ్‌నగర్ ప్రాంతంలో ఆయన పడవలో పర్యటించారు. అనంతరం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌కు వచ్చి అక్కడే మకాం వేయాల్సి వచ్చింది. బుడమేరు ముంపు సమస్య ఇప్పటిది కాదు. దీన్ని నిర్లక్ష్యం చేసిన పాపం ఇప్పుడు నగరాన్ని ముంచెత్తింది. వరద ప్రభావంతో విజయవాడ నగరం, శివారు ప్రాంతాలు, పలుకాలనీలు నీటమునిగాయి. నగరానికి రాకపోకలు పూర్తిగా స్తంభిం >>2

## అవిశ్రాంత సహాయం

### మోకాలిలోతు వరదనీటిలో నడుస్తూ సహాయక చర్యలను పర్యవేక్షించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగరాన్ని బుడమేరు వరద ముంచెత్తిన క్రమంలో వరద బాధితులకు పునరావాసం,సహాయక చర్యలు కల్పించే విషయంలో సిఎం చంద్రబాబునాయుడు అవిశ్రాంతంగా శ్రమిస్తున్నారు. భద్రతా సిబ్బంది వద్దంటున్నా,ఆయన వరద నీటిలో బోటుల్లో ప్రయాణం చేస్తూ బాధితులను కలుసుకుంటున్నారు.సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఆదివారం మధ్యాహ్నం నుంచి సోమవారం రాత్రి వరకు ఆయన వరదబాధితులను కలుసుకుంటున్నారు.మధ్య,మధ్యలో ఆయన విజయవాడ జిల్లా కలెక్టరేట్‌లో అధికారులతో వరద పరిస్థితులపై సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఆ వెంటనే మళ్లి సహాయక చర్యల పర్యవేక్షణకు >>2



వరద సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటున్న ఎన్డీఆర్ఎఫ్ బృందాలు

## వరదల్లో 19 మంది మృతి, ఇద్దరు గల్లంతు 2లో

## విజయవాడ - హైదరాబాద్ రాకపోకలు పునరుద్ధరణ

**జగ్గయ్యపేట, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** బంగాళాఖాతంలో ఏర్పడ్డ తుఫాను కారణంగా సంభవించిన అతిభారీ వర్షాలు వరదలకు దారితీసి వేలాది కుటుంబాలకు నరకాన్ని చూపాయి. కట్టుబట్టలతో ఉన్నఫళంగా ఇంటిని, పశువులను వదిలి ప్రాణాలు కాపాడుకోడాన్ని పరుగులు తీసిన ప్రజలు పెద్దసంఖ్యలో ఆస్తులను, గృహోపకరణ వస్తువులను కోల్పోయారు. సోమవారం సాయంత్రం ఆంధ్రా-తెలంగాణ రాష్ట్రలను కలుపుతున్న గరికపాడు పాలేటి కొత్తబ్రిడ్జినుండి హైవే-65పై వాహనాల రాకపోకలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఎన్టీఆర్‌జిల్లా జగ్గయ్యపేట ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మాజీమంత్రి, ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్, శ్రీరాం బ్రదర్స్ ధనుంజయ, సాయిప్రసాద్ హైవేపై నిలిచిపోయిన వాహనదారులకు ఆహారం, మంచినీరు అందజేశారు. నందిగామ మండలం ఐతవరం వద్ద మునేటి వరద ప్రవాహం తగ్గటంతో ట్రయల్ రన్ నిర్వహించిన తర్వాత వాహనాలకు రాకపోకలకు అనుమతి ఇచ్చారు. దాదాపు గం.24ల పాటు విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలను నిలిపివేయటంతో ప్రయాణీకులు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయి సురక్షిత ప్రాంతాల్లో తలదాచుకుంటున్న బాధితులను కలుసుకున్న నేతలు రాజగోపాల్, రఘురామ్ వారిని పరామర్శించి ప్రభుత్వంద్వారా తగిన పరిహారం అందే విధంగా కృషిచేస్తామని, ఎవరికి అన్యాయం జరుగకుండా చూస్తామని భరోసా ఇచ్చారు. జగ్గయ్యపేట పట్టణ ప్రాంతంలోని బాధిత కుటుంబాలకు మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర నిత్యావసర వస్తువుల కిట్స్‌ను వితరణగా అందజేశారు.



వరద ప్రభావానికి దెబ్బతిన్న రైలు మార్గాలను పరిశీలిస్తున్న రైల్వే జిఎం జైన్

## ధ్వంసమైన రైలు మార్గాలను పరిశీలించిన రైల్వే జిఎం జైన్ 2లో

## వరద సాయానికి అడ్డంకులు లేవు

### ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్



**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగరంలో వరద సహాయక చర్యలకు ఎటువంటి ఆర్థిక సమస్యలు అడ్డంకిగా లేవని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ విజయవాడ అన్నారు.వరదల్లో చిక్కుబడిన వారిని పునరావాస కార్యక్రమాలు విజయవంతంగా జరుగుతున్నాయన్నారు.చరిత్రలో కనీవిని ఎరుగని రీతిలో వర్షాలు కురియడంతో సింగ్ నగర్ ప్రాంతంలో వరద ఉధృతి పెరిగింది. 100,200 ఏళ్ల చరిత్ర చూసినా ఇంత భారీగా వర్షం అదే విధంగా విజయవాడలో వరద ప్రభావం లేదని తెలుస్తోంది. 2009 కంటే ఇప్పుడు భారీగా వర్షాలు కురిసాయి. ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షాలకు ఇంత పెద్దస్థాయిలో వరద వస్తుందని ఊహించలేదు. తెలంగాన ప్రాంతంలో ఎగువన కురిసిన వర్షాలకు స్థానికంగా వర్షాలు తోడవడంతో ఈ పరిస్థితి ఎదురైంది.
ముఖ్యమంత్రి దార్శనికత ముందుచూపు వల్ల ఆపదలో ఉన్న ప్రజలకు యుద్ధప్రాతిపదికన సహాయ చర్యలు చేపట్టేందుకు వీలైంది. అర్ధరాత్రి అపరాత్రి అని చూడకుండా కష్టాల్లో ఉన్న ప్రజలకు సాయం అందించడంతో అధికార యంత్రాం గాన్ని సర్వసన్నద్ధం చేశారు. రెవెన్యూ, పోలీస్ పురపాలక అన్ని శాఖల అధికారుల సమ న్వయంతో ముంపు ప్రభావిత బాధితులకు సహాయ సహకారాలుఅందించడం జరుగుతోంది. మానవ >>2

## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

### మరింతగా వర్షాలు కురిసే అవకాశం

**విజయవాడ, ఆగస్టు2 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మళ్లీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ హెచ్చరించింది. సెప్టెంబర్5వ తేది నాటికి పశ్చిమ మధ్య బంగాళా ఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే సూచనలున్నాయని తెలిపింది. కోస్తాంధ్ర తీరాన్ని అనుకొని ఏర్పడనున్న అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో మళ్లీ వర్షాలు కురిసే అవకాశాలున్నట్లు పేర్కొంది.
రాజస్తాన్ జైసల్మేర్ నుంచి విదర్భ తెలంగాణా మీదుగా మచిలీపట్టణం వరకు రుతుపవన ద్రోణి ఆవరించి ఉండనున్నట్లు అంచనా వేసింది. ఇప్పటికే పలు చోట్ల కురుస్తోన్న భారీ వర్షాలకు అనేక ప్రాంతాలు నీట మునిగి ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు.పంట పోలాలు దెబ్బతిన్నాయి.,రవాణా వ్యవస్థ దెబ్బతింది. వంతెనలు ఒరిగాయి.15మంది వరకు మరణించారు.మళ్లీ తుఫాను అంటుంటే ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.

## వరదసాయంలో ఇంత అలసత్వమా?

### నేను స్వయంగా రంగంలోకి దిగినా మొద్దనిద్ర వదలని అధికారులు

### ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దు: సిఎం చంద్రబాబు ఆగ్రహం



సహాయ చర్యలపై ఓ అధికారితో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,సెప్టెంబరు 2, ప్రభాతవార్తప్రతినిధి:** అధికారులు మానవతా దృక్పథంతో వ్యవహరించాలని,ఆపదలో ఉన్న వారికి సహాయక చర్యలు అందించడంలో నిర్లక్ష్యం ఏమిటీ? అని సిఎం నారా చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఇది ఎంత మాత్రం సహించరాని విషయమన్నారు.స్వయంగా తానే రంగంలోకి వరద సహాయక చర్యల్లో పాల్గొంటుంటే కొందరు అధికారులు మొద్దునిద్ర వదలకపోవడం దారుణమన్నారు.అనుకున్న స్థాయిలో ఆహారం తెప్పించినా వరద బాధితులకు అందించడంలో ఆలస్యం దారుణమన్నారు. అధికారుల పనితీరు ప్రభుత్వానికి మంచిపేరు తీసుకుని వచ్చేదిగా ఉండాలన్నారు. సహాయక చర్యలో ఇప్పటి అధికారులు మొద్దు నిద్ర వదలలేదన్నారు. ఇదే రకంగా వ్యవహరిస్తే గత ప్రభుత్వం మాదిరిగా తాను సహించనన్నారు. బుడమేరు ముంపు ప్రాంతాల్లో డ్యూటీలో ఉన్న కొందరు ఉన్నతాధికారుల కారణగా ఆహారం పంపిణీలో జాప్యం జరిగిందని ఓ మంత్రి సిఎం దృష్టికి తీసుకుని వచ్చారు.గత ప్రభుత్వంలో అప్పటి ప్రభుత్వ విధేయులుగా ముద్రపడి,నాటి అధికారపార్టీలో అంటకాగిన కొందరు అధికారులు విధుల్లో ఉన్న చోట ఈ సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. పంపిణీ సక్రమంగా వేగంగా జరుగకుండా ఉద్దేశపూర్వకంగానే అధికారులు వ్యవహరిస్తున్న తీరును గుర్తించినట్లు తెలిపారు. వీఆర్‌లో ఉండి వరద బాధిత ప్రాంతాల్లో విధులు నిర్వహించేందుకు డిఎస్పీ నుంచి డిఐజీ స్థాయి అధికారులు కొందరు వచ్చారని,వారిలో కొందరు ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకుని వచ్చే విధంగా వ్యవహరిస్తున్నారని మంత్రులు చేసిన వాదనతో సిఎం చంద్రబాబు ఏకీభవించారు.ఆయా అధికారుల పనితీరుపై వెంటనే నివేదిక ఇవ్వాలని సిఎం చంద్రబాబు కోరారు.
ఆహారం పంపిణీ ఎందుకు ఆలస్యమైందో వివరణ కావాలన్నారు. బుడమేరుతో పాటు వరద ప్రభావిత ప్రాంతాల్లోని పరిస్థితిపై మంత్రులు ఉన్నతాధికారులతో సిఎం సమీక్ష నిర్వహించారు.విధుల్లో ఉన్న హెలికాప్టర్ ద్వారా అందుతున్న సాయంపై వివరాలు అడిగి సిఎం తెలుసుకున్నారు.మిగిలిన హెలికాప్టర్లను కూడా వీలైనంత త్వరగా రప్పించాలని అధికారులకు ఆదేశించారు.ఆహార పంపిణీ ఎంతమేరకు పంపిణీ చేశారో డివిజన్ల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఇతర జిల్లాల్లో తయారు చేసి తరలిస్తున్న ఆహారంపైతో పాటుగా పునరావాస కేంద్రాలకు వచ్చే వారికి దుస్తులు సిద్ధంగా ఉంచాలని ఆదేశాలు జారీ చేసారు. బాధితులు సెల్‌ఫోన్ ఛార్జింగ్ కోసం పవర్ బ్యాంకులు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. కమ్యూనికేషన్‌లో అంతరాయం ఏర్పడ >>2

## కొత్తగా ఏడు వ్యవ'సాయం' పథకాలు

### గుజరాత్‌లోని సనంద్‌లో మొట్టమొదటి సెమికండక్టర్ యూనిట్

### ఉద్యానవన సుస్థిర అభివృద్ధికి 1129.30 కోట్లు

### కృషివిజ్ఞాన కేంద్రాలకు 1202 కోట్లు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన కేంద్రక ఏబినెట్ ఏడు ప్రధాన పథకాలను ఆమోదించింది. రైతుల జీవనశైలినిపెంపొందించి వారికి రాబడులను మరింత పెంచేందుకుగాను ఈస్కీంలు తోడ్పడతాయని కేంద్రం వెల్లడించింది. మొత్తం ఏడు పథకాలకు 14,235.30 కోట్ల వ్యయం కాగలదని ఈ మొత్తం కేటాయింపులకు కూడా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. మొదటగా డిజిటల్ వ్యవసాయ మిషన్‌ను ఏర్పాటుచేసి రైతుల జీవితాలను మరింత మెరుగుచేసేందుకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకోవాలని కేంద్రం ప్రతిపాదించింది. ఇందుకోసం ఈమిషన్ ఏర్పాటుకు 2817 కోట్ల వ్యయంతో అంచనాలు వచ్చాయి.
ముందు రైతుల రిజిస్ట్రీని ఏర్పాటుచేస్తారు. గ్రామాలు, భూమి మ్యాప్‌లతో రిజిస్ట్రీ ఉంటుంది. అలాగే సాగుచేసిన పంటల రిజిస్ట్రీకూడా ఉంటుంది. ఇక రెండో అంశంకింద క ృషి నిర్ణాయక ప్రోత్సాహక వ్యవస్థ ఉంటుంది. భూసారం వివరాలు, డిజిటల్ వ్యవస్థలో పంట అంచనాలు, మొత్తం పటల దిగుబడుల వివరాలను డిజిటైజ్‌చేస్తారు. పంటరుణాలకు కూడా ఈ మిషన్‌లోనే అనుసంధానంచేస్తారు. కృత్రిమ మేధ, బిగ్‌డేటా వంటి ఆధునిక టెక్నాలజీలు అమలవుతాయి. మొబైల్‌ఫోన్లలోనే కొత్త పరిజ్ఞానాన్ని అందచేస్తారు. ఇక ఆహార పౌష్టికాహార భద్రతకు మొత్తం ఆరు కీలకాంశాలతో మరో పథకం ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకోసం 3979 కోట్ల ఖర్చు అవుతుందని అంచనా. ఈ కార్యాచరణవల్ల 2047 నాటికి ఆహారభద్రతను కల్పించవచ్చని అంచనా. వ్యవసాయంలో కొత్తకొత్త పద్ధతులపై విద్యావిధానం, పర్యవేక్షణ, సోషల్ సైన్సెస్ వంటి వాటికి 2291 కోట్లు కేటాయించారు.
ఈ పథకం కింద వ్యవసాయ విద్యార్థులు, పరిశోధకులు ప్రస్తుత సవాళ్లకు ధీటుగా ఎదురయ్యేవిధంగా ఈ పథకం అమలుచేస్తారు. ప్రకృతి వ్యవసాయం, వాతావరణ మార్పులపై ఈ చర్యలుంటాయి. అలాగే పశుసంవర్ధకశాఖకు సంబంధించి మరో 1702 కోట్లతో కొత్తపథకం తీసుకువస్తున్నారు. పశుసంవర్ధక, డైయిరీపరంగా మరింతగా అధునాతన పద్ధతులతో >>2

## రాజస్థాన్‌లో కుప్పకూలిన మిగ్29 యుద్ధ విమానం

**బార్మర్(రాజస్థాన్), సెప్టెంబరు 2:** భారత వాయుసేనకు చెందిన మిగ్29 యుద్ధవిమానం కుప్పకూలిపోయింది. ప్రమాదానికి సాంకేతిక లోపమే కారణమని ప్రాథమికంగా నిర్ధారించారు. అయితే పైలట్‌మాత్రం సురక్షితంగా బయటపడినట్లు పోలీసులు తెలిపారు. రాత్రివేళ శిక్షణా సమయంలో ఈ యుద్ధవిమానం కూలిపోయింది. బార్మర్ సెక్టార్‌లో రాత్రివేళల్లో యుద్ధవిమానాలపై శిక్షణ ఇస్తారు. ఐఎఎఫ్ మిగ్ 29 విమానం ఆదిశగానే రాత్రివేళల్లో శిక్షణ ఇస్తున్న తరుణంలో తీవ్రస్థాయి సాంకేతిక లోపం తలెత్తి కుప్పకూలిపోయినట్లు తేలింది.అయితే ముందుగానే సమస్యను గుర్తించిన పైలట్ పారాచూట్ సాయంతో బయటపడినట్లు చెపుతున్నారు. పైలట్ సురక్షితంగానే ఉన్నాడని, ఎలాంటిప్రాణనష్టం, ఆస్తినష్టం జరగలేదని ఎయిర్‌పోర్స్ వెల్లడించింది. అయితేప్రమాదానికి గల కారణాలపై కోర్టు ఆఫ్ ఎంక్వయిరీకి ఆదేశించారు. రాత్రి పదిగంటలనప్రాంతంలో ఈ యుద్ధవిమానం నివాసిత ప్రాంతంలోనే కుప్పకూలింది.

3-9pg2exHMNWJQE.qxd:3-9pg2exHMNWJQE.qxd 01/01/01 9:45 AM Page 1





వరదనీటిలో చిక్కుకున్న విజయవాడ నగరం



వరదబాధితులను పడవల్లో సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్న దృశ్యం



ప్రకాశం బ్యారేజ్ గేట్లను ఢీకొన్న బోట్లు

# అవిశ్రాంత సహాయం

>> వెళ్తున్నారు. ఆదివారం మధ్యాహ్నం నుంచి ఆయన నిర్విరామంగా సింగ్‌నగర్ తదితర ప్రాంతాల్లో ఆయన సుడిగాలి పర్యటన చేసారు. సోమవారం ఉదయం వరకు ఆయన ఆయన ఈ పర్యటన కొనసాగించారు. నేరుగా వరద బాధితులను కలుసుకున్నారు. వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో బోటులో పర్యటిస్తు న్నారు. అజిత్‌సింగ్‌నగర్, కృష్ణలంక, ఇబ్రహీం పట్టణం, ఫెర్రీ, జుపూడి, మూలపాడు ప్రాంతాల్లో పర్యటించారు. మూలపాడు, జూపూడి ప్రాంతాల్లో పర్యటించారు. జూపూడి, మూలపాడుల్లో ఇళ్ళలోకి నీళ్ల వచ్చి చేరడంతో ప్రజలు రోడ్లపైకి వచ్చారు. ఆదివారం అర్ధరాత్రి సమయంలో బాధి తుల వద్దకు వెళ్లి సిఎం సమస్యలు తెలుసుకు న్నారు. విపత్తును దీటుగా ఎదుర్కొనే విషయంలో ప్రతి ఒక్కరు ధైర్యంగా ఉండాలని చంద్రబాబు కోరారు. ఇబ్బందులుంటే ప్రభుత్వం ప్రకటించిన టోల్ ఫ్రీనెంబర్‌కు 112,107లకు కాల్‌చేసి సమాచారం అందించాలని సూచించారు. ఎవ్వరు అధైర్యపడవద్దని, అండగా ఉంటానని బాధితులకు భరోసా ఇచ్చారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం సూచించిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. నిర్విరామ పర్యటన అనంతరం సిఎం చంద్రబాబు ఉదయం 4గంటల సమయంలో విజయవాడ కలెక్టర్ వద్ద ఏర్పాటు చేసిన బస్సులో విశ్రాంతి తీసుకునేందుకు వెళ్లారు. కొద్దిసేపటికే నిద్రలేచి అధికారులు, ప్రజాప్రతినిధులతో మాట్లాడారు. అనంతరం మళ్లీ బాధితులను పరామర్శించేందుకు ఆయనసిద్ధమయ్యారు. ఆ తరువాత సింగ్‌నగర్‌కు బోటులో వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించారు, కృష్ణలంక, జక్కంపూడి తదితర ప్రాంతాల్లో సిఎం చంద్రబాబు పర్యటించారు. బాధితులతో మాట్లాడి ప్రభుత్వం తరపున చేపట్టి పునరావాస కార్యక్రమాలు, ఆహార పంపిణీపై ఆరా తీసారు.

యనమలకుదురు, పటమట, రామలింగేశ్వర్‌నగర్, జక్కంపూడి, భవానీపురం తదితర ప్రాంతాల్లో పర్యటించి సిఎం చంద్రబాబు బాధితులతో మాట్లాడారు. ప్రకాశం బ్యారేజీ దిగువ లోతట్టు, ఎగువ ప్రాంతాల్లోను ఆయన పర్యటించారు. వాహనం వెళ్ళగలిగినంత దూరం అందులో ప్రయాణించి. మిగిలిన చోట్ల కాలినడక వెళ్లారు. కొన్ని చోట్ల మోకాలి లోతులో నడుచుకుంటూ వెళ్లారు. బురద నీటిలోను కాలినడకనే తనపర్యటన కొనసాగించారు, మరింత ఎక్కువ నీరు ఉన్న ప్రాంతాల్లో బోటు ద్వారా బాధితుల వద్దకు చేరకుని వారితో స్వయంగా మాట్లాడి కష్టాలు తెలుసుకున్నారు. బాధితులు చెప్పే ఫిర్యాదుల పరిష్కారానికి ఎప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ప్రభుత్వం ఆదుకుంటుం దని, ,ధైర్యంగా ఉండాలంటూ ప్రజల్లో భరోసా కల్పించారు.

## వ్యవ'సాయం' పథకాలు

>> రైతులను చదువరులను చేయాలని నిర్ణయించారు. ఇక ఉద్యానవన శాఖపరంగా కూడా సుస్థిర అభివృద్ధిదిశగా రూపుమార్చేందుకు వీలుగా 1129.30 కోట్లతో కొత్తపథకం తీసుకువచ్చారు. వాతావరణపరిస్థితులను తట్టుకునే వీలైన పంట లను అభివృద్ధిచేయడం, కూరగాయలు, పూల సాగు, పుట్టగొడుగుల పెంపకం వంటి పంటలను కూడా ప్రోత్సహించేందుకు ఈపథకం ముఖ్యోద్దేశ్యం. కృషి విజ్ఞాన కేంద్రాలను 1202 కోట్లతో అభివృద్ధిచేసేందుకు ఆమోదం తెలిపారు. అలాగే సహజవనరుల పర్యవేక్షణ, అభివృద్ధికి 1115 కోట్లతో మరో కొత్తపథకానికి కూడా కేంద్ర కేబినెట్‌ఆమోదం తెలిపింది. అదేవిధంగా భారత్ సెమికండక్టర్ మిషన్‌లోభాగంగా కేబినెట్ గుజరాత్‌లోని సనంద్‌లో 3300 కోట్లతో కొత్తసెమికండక్టర్ యూనిట్‌ను ఏర్పాటుచేసేందుకు ఆమోదం తెలిపింది. పారిశ్రామిక, ఆటోమోటివ్, విద్యుత్ వాహనాలు, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, టెలికామ్, మొబైల్‌ఫోన్లకు ఎంతో ఉపకరించే సెమి కండక్టర్ చిప్‌లకొరత తీరినట్లవుతుంది.

# జలవిషాదం

>> చాయి. బుడమేరు ప్రభావిత ప్రాంతాలు, కాలనీలు చెరువులను తలపిస్తున్నాయి. శివారు ప్రాంతాలవారు పడవల్లో ప్రయాణిస్తున్నారు. పల్లపు ప్రాంతాల్లో దాదాపు 5-7 అడుగుల మేర వరదనీరు చేరగా, ప్రధాన, అంతర్గత రహదారులపై 4 అడుగుల ఎత్తున వరద నీరు ప్రవహిస్తోంది. ప్రజలు బయటకు వచ్చేందుకు అవకాశం లేక, నిత్యావసర వస్తువులు తెచ్చుకునేందుకు వీలులేక బిక్కుబిక్కుమని ఇళ్లలోనే కాలం గడుపుతున్నారు. ఆదివారం ఉదయం నుంచి వరద నీరు పెరుగుతూ ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ చేరడంతో విద్యుత్ సరఫరా ఆపేశారు. దీంతో అనేక ప్రాంతాలు చీకట్లో మగ్గుతున్నాయి. ఎత్తయిన భవనాల్లో చిక్కుకుపోయినవారు సహాయక చర్యల కోసం ఎదురుచూస్తున్నారు. మంత్రులు అధికారులు ఆదివారం ఉదయం నుంచి నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తున్నా, సహాయక చర్యలు ఆశాజనకంగా లేక ఆందోళన చెందుతున్నారు. ముంపు ప్రాంతాల్లో కొన్ని కుటుంబాలని పునరావాస కేంద్రాలకు తరలించగా చాలామంది ఇళ్లలోనే ఉండిపోయి అవస్థలు పడుతున్నారు. నూజివీడు వైపు వెళ్తున్న ఓ కుటుంబం వరదనీటిలో చిక్కుకుపోగా వాహనం నీటి ప్రవాహానికి కొట్టుకుపోయింది. వారు తప్పించుకుని సింగ్‌నగర్‌లో ఎత్తయిన ఓ ఇంటిలో తలదాచుకోగా చుట్టూనీరు చేరడంతో వారికి ఆహారం, తాగునీరు అందలేదు. విజయవాడ శివారు వాంబేకాలనీలోకి నాలుగు అడుగుల మేర నీరు చేరింది. బుడమేరు ఉద్ధృతి పెరిగి కట్ట పై నుంచి పొంగి ఏలూరు కాలవలోకి పొర్లడంతో విజయదుర్గనగర్ బుడమేరు మధ్యకట్ట అంచున ఉన్న 600 నివాసాలు మునిగాయి. కండ్రికలోని ఓ కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్‌లో ఆన్‌లైన్ పరీక్షలు రాసేందుకు 50 మంది విద్యార్థులు వచ్చారు. ఇంతలో బుడమేరు పొంగడంతో వరదనీటిలో చిక్కుకున్నారు. వీరిని కొందరు ట్రాక్టర్ ద్వారా సీమపంలోని ఓ హోటల్‌కు తీసుకొచ్చి అక్కడ ఉంచారు. ఇప్పటివరకు సురక్షిత ప్రాంతానికి తరలించలేదు. జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎం కాలనీ పూర్తిగా మునిగిపోయింది. 20వేల మంది బిక్కు బిక్కు మంటూ ఉంటున్నారు. పోలవరం కుడి కాలువతో పాటు బుడమేరకు కొంపల్లి , వెలగలేరు మధ్య చాలా ప్రాంతాల్లో గండ్లు పడ్డాయి. దీనివల్ల వరద మరింతగా ముంచెత్తే ప్రమాదం ఉందనే భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇబ్రహీం పట్నం మండలం ఈలప్రోలు వద్ద బుడమేరకు గండి పడింది. వెలగలేరు వద్ద 11 షట్టర్లను 11 అడుగులు ఎత్తి దిగువకు నీరు వదలడంతో ఆ ప్రభావం విజయవాడ నగరంపై పడింది. వెలగ లేరు వద్ద షట్టర్లను ఎత్తకపోతే ఎగువ ప్రాంతాలకు తీవ్ర నష్టంవాటిల్లుతుందని, కృష్ణా వరద వెనక్కు తన్ని ఎన్టీటీపీఎస్ ప్లాంట్‌లోకి నీరు చేరే ప్రమాదం ఉందని ఒత్తిళ్లు రావడంతో వెలగలేరు షట్టర్లను శనివారం రాత్రికి ఎత్తిడంతో విజయవాడను వరద అతలాకుతలం చేసినట్లు తెలుస్తోంది.

**ఎదలంకలో కొట్టుకు పోయిన 300 పాడిగేదెలు**

కృష్ణానది సమీపంలో లంక గ్రామాలు పూర్తిగా వరద నీటిలో మునిగిపోయాయి. రాయపూడి పెద లంకలో సుమారు 300 పాడిగేదెల వరద నీటిలో కొట్టుకుపోయాయి. సుమారు 300 మంది గ్రామ స్థులను సమీపంలోని ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీం పట్నం పునరావాస కేంద్రానికి తరలిం చారు. ఇంకా సుమారు 70 మంది బాధితులు పెదలంక లోనే ఉన్నారు. వారంతా ఇళ్లపైకి ఎక్కి సాయం కోసం అభ్యర్థిస్తున్నారు. హెలికాప్టర్లద్వారా వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. గ్రామంలో 170 కుటుంబాలు ఉండగా..సుమారు 400 మంది జనాభా నివసిస్తున్నారు. కృష్ణానదిలో వరద ఉద్ధృతి కారణంగా మంతెన సత్యనారాయణ ఆశ్రమం సమీపంలో కరకట్టకు ఉన్న గేటు వద్ద వరద నీరులీక్ అవుతోంది.

**పునరావాస శిబిరానికి వస్తున్న బోటు గల్లంతు**

కృష్ణా జిల్లా తోట్లవల్లూరు మండలంలో పునరా వాస శిబిరానికి తీసుకొస్తున్న బోటు గల్లంతైంది. అన్నవరపులంక నుంచి బాధితులను తరలిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాద సమయంలో బోటులో 8మంది ఉన్నారు. వీరిలో ఆరుగురిని స్థానికులు కాపాడారు మరో ఇద్దరి ఆచూకీ కోసం సహాయం బృందాలు గాలిస్తున్నాయి.

# కొట్టుకుపోయిన ఏడు వంతెనలు

## 5 వందల మందికిపైగా సిబ్బందిచే పునరుద్ధరణ పనులు

## నాలుగు వందలకుపైగా రైళ్ల రద్దు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావం రైల్వే శాఖపై తీవ్రంగాపడింది. దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో అనేకచోట్ల రైల్వే ట్రాక్ దెబ్బ తినింది. విజయవాడ-ఖాజీపేట రైల్వే సెక్షన్‌లో రెండు వేర్వేరు చోట్ల మొత్తం ఏడు వంతెనలు కొట్టుకుపోయినట్లు రైల్వే అధికారవర్గాలు తెలిపాయి. మహబూబ్‌బాద్ జిల్లా కేసముద్రం సమీపంలో ఇంటికన్నె వద్ద రైలు మార్గం పూర్తిగా దెబ్బతిన్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. మహబూబాబాద్ సమీపంలో అయోధ్య చెరువుకట్ట వరద నీటి ప్రవాహానికి కొట్టుకుపోవ డంతో రైలు ట్రాక్‌పై భారీ వరదనీరు ప్రవాహానికి కంకర పూర్తిగా కొట్టుకుపోయిందని సంబంధిత ఉన్నతాధికారులు చెప్పారు. అప్రమత్తమైన అధికార యంత్రాంగం సోమవారం ఎక్కడి రైలు సర్వీసులను అక్కడే నిలిపివేసి ప్రయాణికుల భద్రతా, రక్షణ చర్యలలో భాగంగా అల్పాహారం, భోజనం, ఆర్టిసి బస్సులు, ప్రైవేట్ వాహనాల ద్వారా సమీప స్టేషన్‌లకు తరలించారు. యుద్ధ ప్రాతిపదికన రైలు మార్గాల పునరుద్ధరణ చర్య లను చేపట్టామని మంగళవారం నాటికి రైలు మార్గాలను పునరుద్ధరించేందుకు దాదాపు 15 మందికిపైగా అధికారులు, 500 మందికిపైగా కార్మికులు రైలు మార్గాల పునరుద్ధరణ పనులను చేస్తున్నట్లు రైల్వే వర్గాల సమాచారం.

ఇదిలా ఉండగా, కడపటి వార్తలు అందే సరికి దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో మొత్తం 438 రైళ్లు రద్దు చేయగా, పాక్షికంగా రద్దు చేసిన రైళ్లు 18, కాగా దారిమళ్లించిన రైళ్లు మరో 137 వెరసి మొత్తం 593 రైళ్ల నిర్వహణకు అంతరాయం ఏర్పడినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

# అడ్డంకులు లేవు

>>వనరుల అభివృద్ధి శాఖ మంత్రి లోకేష్ బాబు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ బాధితులకు సహాయం అందించే చర్యలు సరైన విధంగా జరిగేలా చూస్తున్నారు. డివిజన్ల స్థాయిలో వార్డు సచివాలయ స్థాయిలో మంత్రులకు ప్రత్యేకంగా బాధ్యతలు అప్పగించి వివిధ అధికారులను క్షేత్రస్థాయి సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ బాధితులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్నాం. గత ప్రభుత్వంకాలువలు డ్రైన్లను సరైన మరమ్మత్తులు చేయకుండా గాలికి వదిలేయడంతో వరద ప్రవాహం సరిగా లేకపో వడం వల్ల ఈ దుస్థితి ఎదురయింది. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఎన్డీఆర్ ఎఫ్ బృందాలను బోట్లను రంగంలోకి దిగేలా చేశారు. ముందుగా ప్రజలకు అత్యవసరమైన ఆహార పదార్థాలను అందించేందుకు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగి అహర్నిశలు కృషి చేస్తున్నాయి. స్థానికంగా ఆహార ప్యాకెట్లను సిద్ధం చేయడంతో పాటు పక్క జిల్లాల నుంచి కూడా ఆహారం సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగింది.

## వరద ప్రభావం

**రద్దు అయిన మొత్తం రైళ్లు 471**

**పాక్షికంగా రద్దు చేసిన రైళ్లు 18**

**దారి మళ్లించిన రైళ్లు 160**

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావం రైల్వే శాఖపై తీవ్రంగా పడింది. సోమవారం సాయంత్రం వరకు దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో రద్దు చేసిన మొత్తం రైళ్లు 471 కాగా, పాక్షికంగారద్దు చేసిన రైళ్లు 18, దారి మళ్లించిన రైళ్లు మరో 160 వెరసి మొత్తం 649 రైళ్ల నిర్వహణకు, అంతరాయం ఏర్పడినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.


THE GOVERNMENT OF BODOLAND
Results of 02/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:10
1st Prize Rs.100000/- 676865
2nd Prize Rs.7000/- 35372
3rd Prize Rs.3500/-
01423 10356 24145 54208 60014
61271 62818 64021 73117 74203
4th Prize Rs.200/-
1125 1649 3298 5298 7358
8032 8199 8573 9112 9838
5th Prize Rs.100/-
0837 1105 1318 1751 2097
3599 4697 6533 7703 9488
6th Prize Rs.50/-
0123 1513 3226 4985 7007 8527
0206 1873 3291 5111 7066 8549
0249 1946 3409 5189 7152 8574
0293 1967 3449 5261 7350 8833
0301 1995 3534 5386 7354 8869
0306 2103 3540 5422 7419 8916
0620 2155 3817 5476 7487 8950
0633 2159 3849 5768 7502 8961
0693 2183 3884 5838 7772 9012
0732 2325 4020 5985 7831 9095
0762 2375 4328 6014 7855 9354
0832 2410 4362 6152 7870 9368
1007 2425 4433 6264 8136 9540
1124 2463 4677 6284 8206 9607
1297 2558 4870 6700 8356 9805
1384 2847 4900 6755 8362
1421 2979 4984 6808 8400

SINGAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 629529
2nd Prize Rs.7000/- 29160
3rd Prize Rs.3500/-
11015 13466 38566 50624 52081
58633 75033 88526 92941 93744
4th Prize Rs.200/-
0107 1705 4068 4430 4708
6907 7279 7678 8244 9356
5th Prize Rs.100/-
2148 2973 3312 3455 5449
5971 6038 6483 6728 9929
6th Prize Rs.50/-
0021 2069 3274 4741 6335 8094
0202 2083 3301 4851 6360 8129
0231 2297 3401 5052 6442 8172
0337 2392 3411 5225 6460 8328
0408 2452 3485 5287 6503 8576
0448 2473 3550 5455 6567 8796
0547 2515 3791 5531 6626 8898
0758 2775 3898 5656 6636 9067
0784 2788 4028 5875 6814 9088
0800 2794 4063 5938 6826 9105
0847 2979 4115 6008 6946 9245
0989 3032 4185 6051 7306 9267
1159 3059 4346 6073 7664 9374
1586 3091 4407 6106 7669 9539
1638 3109 4519 6128 7735 9729
1707 3142 4524 6229 7809
2044 3204 4714 6257 8024

DEAR SERIES Dr No:10
1st Prize Rs.100000/- 997346
2nd Prize Rs.7000/- 71836
3rd Prize Rs.3500/-
06752 09534 16547 47673 55780
59997 68695 72501 76453 89530
4th Prize Rs.200/-
1109 1326 2041 3421 3474
3560 7012 8258 8860 9784
5th Prize Rs.100/-
0070 0481 2394 3862 4562
5853 6225 7712 9029 9956
6th Prize Rs.50/-
0004 1871 3697 5289 7379 8828
0014 1937 3706 5318 7406 8898
0198 2059 3823 5362 7487 8920
0547 2257 3965 5826 7489 9077
0679 2375 4017 5839 7661 9094
0712 2393 4085 5843 7723 9097
0780 2532 4210 5893 7804 9167
0839 2727 4256 5906 7869 9242
0840 2743 4298 6395 8158 9304
0912 2854 4330 6436 8207 9457
1162 3040 4342 6536 8229 9554
1272 3107 4414 6681 8302 9623
1347 3136 4611 6720 8679 9639
1375 3275 4799 6727 8727 9685
1412 3372 5051 6827 8768 9827
1802 3576 5207 7069 8817
1838 3679 5286 7233 8822

THANGAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 771822
2nd Prize Rs.7000/- 80796
3rd Prize Rs.3500/-
01229 04636 34591 49706 50659
57497 59414 68108 80761 93341
4th Prize Rs.200/-
0110 0680 0960 1316 3581
5078 5201 8469 9441 9841
5th Prize Rs.100/-
2033 2588 3410 4115 4203
5789 5923 5965 8289 8846
6th Prize Rs.50/-
0115 1523 3618 5523 7678 8812
0139 1576 3699 5677 7702 8875
0232 1588 3798 5775 7722 8927
0253 1591 3831 5805 7800 9005
0285 1696 3909 5810 7943 9036
0385 1821 4028 6124 7945 9105
0449 1970 4039 6465 8160 9222
0562 2050 4225 6589 8329 9313
0712 2140 4834 6744 8372 9379
0823 2333 4957 6765 8420 9432
0882 2350 4963 6984 8483 9446
1064 2575 5203 7054 8501 9688
1076 3202 5255 7058 8506 9697
1304 3210 5257 7078 8581 9762
1311 3244 5318 7353 8703 9837
1475 3390 5392 7587 8739
1517 3506 5441 7617 8756

ABBLE SERIES Dr No:10
1st Prize Rs.100000/- 648124
2nd Prize Rs.7000/- 12121
3rd Prize Rs.3500/-
07787 10156 12391 21244 31466
51506 55587 57503 59195 77066
4th Prize Rs.200/-
0623 1039 1148 1288 2268
3241 3401 3835 4388 8102
5th Prize Rs.100/-
0120 0476 0605 0777 1638
2209 2471 6443 8842 9889
6th Prize Rs.50/-
0301 1922 3855 5311 7145 9082
0406 2048 3955 5345 7456 9164
0728 2064 3969 5384 7481 9224
0763 2318 4303 5579 7710 9228
0824 2469 4344 5629 7713 9262
0943 2588 4415 5663 7801 9482
1044 2666 4441 5763 7827 9488
1058 2857 4539 5797 7861 9520
1071 2943 4735 5951 8070 9573
1134 3010 4766 6069 8112 9599
1168 3096 4826 6106 8222 9703
1181 3234 4828 6145 8403 9706
1206 3328 4873 6211 8584 9794
1287 3506 4878 6262 8675 9924
1483 3721 4912 6545 8686 9949
1490 3801 5179 6849 8863
1800 3820 5231 6903 8996

NALLANERAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 813700
2nd Prize Rs.7000/- 94866
3rd Prize Rs.3500/-
00617 17297 20956 45763 48350
63632 75021 92744 93172 97664
4th Prize Rs.200/-
0988 1200 2053 2091 3236
3509 7053 8179 9260 9715
5th Prize Rs.100/-
0672 1410 3924 5137 5246
7485 8296 8671 9550 9710
6th Prize Rs.50/-
0002 1225 3282 4752 6488 8489
0010 1285 3635 4925 6612 8518
0075 1290 3716 4928 6647 8603
0078 1308 3723 5182 6914 8763
0108 1332 3777 5388 6987 8989
0302 1486 3849 5449 7264 9284
0349 1810 4003 5461 7294 9322
0351 1835 4016 5615 7413 9394
0432 2005 4059 5626 7539 9395
0548 2041 4093 5645 7777 9404
0625 2150 4095 5796 7785 9534
0679 2231 4134 5866 7902 9761
0742 2361 4205 5945 8016 9810
0776 2500 4221 6231 8107 9891
0860 2597 4491 6240 8210 9992
0894 2853 4671 6404 8405
1215 2900 4701 6422 8449

THE GOVERNMENT OF BODOLAND
Results of 02/09/2024
M.R.P. ₹.2/-

KUIL SERIES Dr No:10
1st Prize Rs.100000/- 661618
2nd Prize Rs.7000/- 21405
3rd Prize Rs.3500/-
10954 16280 18269 20147 35985
62461 84828 88020 91428 96783
4th Prize Rs.200/-
0471 3562 3767 4313 5927
6193 8217 8362 9732 9833
5th Prize Rs.100/-
0141 0498 3404 3668 4049
4393 5352 6722 7002 8553
6th Prize Rs.50/-
0022 1939 3652 5407 6758 8744
0063 2049 3666 5625 6794 8766
0130 2177 3689 5699 6808 8847
0182 2260 3730 5700 6897 8873
0438 2302 3738 5769 7127 8903
0720 2338 3965 5829 7277 8995
0789 2360 4292 6030 7421 9012
0847 2474 4332 6196 7494 9147
1063 2550 4421 6296 7518 9198
1285 2587 4547 6320 7520 9345
1301 2668 4555 6337 7536 9353
1394 2686 4589 6362 7562 9409
1526 2775 4748 6390 7788 9641
1729 2779 5004 6531 8018 9829
1764 2943 5134 6552 8610 9866
1915 3105 5251 6553 8664
1935 3534 5294 6687 8739

ROSA SERIES Dr No:10
1st Prize Rs.100000/- 267965
2nd Prize Rs.7000/- 20822
3rd Prize Rs.3500/-
05477 14582 15730 19015 19675
45867 54269 64337 72395 86598
4th Prize Rs.200/-
1430 1945 2617 3227 4865
5085 5551 5778 6815 9676
5th Prize Rs.100/-
1639 2122 2803 3705 4640
4742 7344 7939 8356 9537
6th Prize Rs.50/-
0011 2014 3372 4898 6336 8370
0056 2048 3635 4996 6356 8443
0339 2181 3700 5207 6424 8444
0455 2265 3789 5260 6490 8597
0470 2330 3829 5432 6641 8799
0532 2331 4088 5710 6945 9026
0662 2335 4201 5742 6966 9046
0849 2676 4245 5810 7198 9324
0990 2821 4250 5832 7246 9400
1007 2963 4324 5903 7533 9425
1071 3089 4382 5940 7646 9464
1381 3122 4414 5967 7670 9623
1387 3226 4476 6000 7726 9699
1447 3237 4511 6034 7917 9881
1546 3267 4562 6162 8009 9907
1673 3340 4579 6287 8149
1907 3342 4749 6331 8168

KUMARAN SERIES Dr No:10
1st Prize Rs.100000/- 178334
2nd Prize Rs.7000/- 51276
3rd Prize Rs.3500/-
10502 28505 31042 43933 49949
60123 61310 61997 68862 79353
4th Prize Rs.200/-
2481 2753 2874 3100 3351
5179 6095 6587 6984 7398
5th Prize Rs.100/-
0897 3233 3292 5740 6314
6777 7509 7627 7687 8630
6th Prize Rs.50/-
0183 1414 2926 4450 6408 8208
0334 1423 2988 4669 6463 8243
0430 1436 3002 4780 6808 8295
0495 1647 3011 5148 6880 8328
0543 1673 3021 5174 6971 8680
0623 1767 3268 5178 7037 8743
0888 1945 3469 5193 7212 8819
0952 2041 3575 5525 7224 9004
0967 2097 3654 5827 7229 9015
1007 2134 3681 5962 7301 9084
1017 2189 3858 6090 7510 9092
1059 2241 3877 6152 7644 9522
1083 2248 3921 6189 7709 9587
1120 2384 3922 6199 7765 9588
1180 2502 4049 6232 7817 9902
1185 2653 4265 6238 7846
1284 2839 4418 6299 7977

VISHNU SERIES Dr No:10
1st Prize Rs.100000/- 573559
2nd Prize Rs.7000/- 10999
3rd Prize Rs.3500/-
07317 10484 24461 50313 50689
69262 76152 77209 84831 98156
4th Prize Rs.200/-
0610 1406 4071 5102 6646
7768 7793 8643 8655 9292
5th Prize Rs.100/-
0330 0817 1955 2460 4452
4756 5414 6204 6340 6353
6th Prize Rs.50/-
0061 2284 4422 5430 7123 8943
0282 2306 4584 5539 7339 8977
0343 2448 4609 5649 7416 8986
0401 2645 4628 5773 7488 9011
0468 2647 4675 5923 7720 9029
0693 3074 4824 6029 7728 9113
1009 3239 4841 6164 7876 9203
1219 3313 4907 6256 7924 9225
1237 3445 4928 6257 8063 9240
1254 3485 5099 6404 8106 9255
1318 3633 5126 6410 8178 9495
1373 3756 5190 6492 8195 9534
1483 3834 5240 6504 8374 9640
1666 3922 5253 6617 8577 9705
1969 4127 5283 6716 8692 9801
1993 4231 5302 6737 8819
2015 4269 5391 6911 8860

SWARNALAXMI SERIES Dr No:10
1st Prize Rs.100000/- 859511
2nd Prize Rs.7000/- 94591
3rd Prize Rs.3500/-
15349 15587 26306 26764 37574
48171 61559 72556 83282 94388
4th Prize Rs.200/-
1300 1449 2061 2882 4458
4701 4762 5138 6822 9492
5th Prize Rs.100/-
0331 1152 1842 2156 2702
4797 6505 6965 8147 9735
6th Prize Rs.50/-
0002 1447 3095 4346 5878 8386
0048 1753 3260 4432 5974 8535
0078 1811 3390 4536 6594 8798
0162 1833 3513 4552 6797 8811
0341 1835 3547 4641 6913 8915
0365 1906 3610 4830 6973 8987
0729 1986 3693 4862 7046 9185
0953 2058 3711 4979 7088 9318
1031 2435 3743 5057 7246 9510
1036 2555 3774 5111 7395 9552
1084 2576 3895 5366 7556 9569
1093 2711 3901 5386 7705 9607
1112 2818 3942 5410 7759 9623
1260 2849 4045 5579 7767 9711
1292 2870 4130 5594 8200 9835
1344 3017 4212 5630 8263
1353 3037 4234 5652 8360

LION SERIES Dr No:10
1st Prize Rs.100000/- 558625
2nd Prize Rs.7000/- 82933
3rd Prize Rs.3500/-
14302 14792 25291 36146 36419
47320 47824 58198 69720 71767
4th Prize Rs.200/-
0244 1345 3620 3632 3729
4375 5691 6688 8112 8259
5th Prize Rs.100/-
0838 1034 2247 2305 6065
7149 7705 7917 8344 9909
6th Prize Rs.50/-
0194 1594 3098 4939 6266 8641
0237 1823 3153 4978 6488 8727
0256 1941 3393 5001 6505 8862
0633 2146 3405 5044 6600 8929
0786 2263 3514 5211 6653 8966
0926 2362 3521 5229 6944 8990
0999 2543 3685 5348 7123 9083
1038 2605 3709 5416 7146 9144
1124 2606 3794 5502 7187 9185
1263 2616 3801 5590 7332 9419
1271 2630 3852 5789 7578 9637
1317 2721 4049 5803 7651 9718
1415 2826 4162 5818 7828 9777
1497 2921 4287 5865 7855 9864
1509 3003 4312 5930 7958 9920
1517 3006 4381 5953 8218
1567 3053 4891 5973 8365


# ధ్వంసమైన రైలు మార్గాలను పరిశీలించిన రైల్వే జిఎం జైన్

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు దెబ్బతిన్న రైలు మార్గాలను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్ పరిశీలించి రైలు మార్గాలను పునరుద్ధరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశ నిర్దేశం చేశారు. తన కీలక విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారు లతో కలిసి ఆయన సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోని దెబ్బతిన్న రైలు మార్గాలను పరిశీలిం చారు. విజయవాడ-ఖాజీపేట్ సెక్షన్‌లో ఇంటికన్నె-కేసముద్రం రైలు మార్గాల పునరుద్ధ రణ పనులను పరిశీలించారు. ట్రాక్ పునరుద్ధ రణ పనులపురోగతిని సమీక్షించారు. ఇంటికన్నె-కేసముద్రం సెక్షన్‌లోని కిలోమీటర్ నెంబర్ 418, 432 సమీపంలో శనివారం రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు వరద నీరు రైలు పట్టాలపై పొంగి ప్రవహిస్తుండటంతో రైల్వేట్రాక్ దెబ్బతినడమైంది. ఈ సందర్భంగా పునరుద్ధరణ పనుల పురోగతిని పరిశీలించి, సమీక్షించారు. ఇంటికన్నె-కే సముద్రం స్టేషన్‌ల మధ్య వరద ప్రభావిత ప్రాంతాలలో పునరుద్ధరణ ప్రణాళిక లపై వివరణాత్మక చర్చలు జరిపారు. పునరుద్ధ రణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టడంతో పాటు, వీలైనంత త్వరగా రైలు మార్గాలను పునరుద్ధరించి, రైలు సర్వీసులను వీలైనంత త్వరగా సాధారణ స్థితికి తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరూ రేయింబవళ్లు చిత్తశుద్ధితో పునరుద్ధరణ పనులు తెస్తున్నట్లు తెలిపారు.

కిలోమీటర్ నెంబర్ 418 కి.మీ వద్ద సెక్షన్‌లోని ఐదు ప్రాంతాలలో రైలుమార్గం తీవ్రంగా దెబ్బ తినిందని చెబుతూ అందులో 4 ప్రాంతాలను మరమ్మత్తులు చేయగా, చివరి ప్రదేశంలో పూర్తిగా దెబ్బతినిందని చెబుతూ అందులో 4 ప్రాంతాలను మరమ్మత్తులు చేయగా, చివరి ప్రదేశంలో పూర్తిగా దెబ్బతిన్న రైలు మార్గాలను పునరుద్ధరణ పనులు శరవేగంగా జరుగు తున్నాయని తెలిపారు. అలాగే 432 కిలోమీటర్ వద్ద 4 ప్రాంతాల వద్ద వంతెనలు దెబ్బతిన్నాయని, వాటిలో మూడింటిని పునరుద్ధ రించగా, మిగిలిన ప్రాంతంలో పనులు పురో గతిలో ఉన్నాయన్నారు.

# వరదల్లో 19 మంది మృతి, ఇద్దరు గల్లంతు

**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్ తాజా వరద ప్రభావితంశాలను సోమ వారం రాత్రి వెల్లడించింది., రాష్ట్రంలో ఇంత వరకు 19మంది మృతిచెందగా ఇద్దరు గల్లంతు అయ్యారు. 136 పశువులు, 59,700 కోళ్లు మర ణించాయి. 134 పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేసి 6వేల పశువులకు వ్యాక్సిన్ అందించడం జరిగింది. అధిక వర్షాల కారణంగా 808 కిలో మీటర్లు పొడవున ఆర్‌అండ్‌బి రోడ్లు దెబ్బతి న్నవి, 1,72,542 హెకార్లులో వరి పంట, 14,959 హెకార్డుల్లో హెకార్టుల్లో ఉద్యాన వన పంటలు నీట మునిగాయి, ఈ నష్టంపై కచ్చిత మైన అంచనా రావాల్సి ఉంది. ప్రకాశం బ్యారేజీ వద్ద 11,25చచ876 క్యూసెక్కుల వరద నీరు దిగువకు విడుదల, 41927 మందికి పునరావాస కేంద్రాలుద్వారా ఆశ్రయం కల్పించాం. 41927 మందికి 176 పునరావాస కేంద్రాల ద్వారా ఆశ్రయం ఇచ్చారు. 171 వైద్యశిబిరాలును ఏర్పాటు చేసామన్నారు. సహాయక చర్యల్లో 36 ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు నిరం తర సేవలు అందిస్తున్నాయి, బాధితులకు ఈ రోజు3లక్షలఆహార ప్యాకేట్లు, మంచినీరు, ఎప్పటి కప్పుడు అందించేందుకు 5హెలికాపర్టులును వినియోగిస్తున్నారు. 188 బోట్లురె, 238 బంది గజ ఈతగాళ్ళను అందుబాటులో ఉంచారు. టోల్‌ఫ్రీ నెంబరు 112, 1070, 18004250101 అందుబాటులో ఉన్నాయి.

# ఇంత అలసత్వమా?

>> కుండా చూడాలన్నారు. ఆహారంతో పాటు పండ్ల పంపిణీ కూడా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. రానున్న రెండు రోజుల్లో బాధితులకు అందించేందుకు కూరగాయలు కూడా అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. సమస్యను రెండుమూడు రోజుల పాటు ఎదుర్కొ నేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాల న్నారు. యనమలకుదురు, పటమట, రామలింగేశ్వర్ నగర్. జక్కంపూడి. భవానీపురం తదితర ప్రాంతాల్లో పర్యటించి సిఎం చంద్రబాబు బాధితులతో మాట్లాడారు. ప్రకాశం బ్యారేజీ దిగువ లోతట్టు, ఎగువ ప్రాంతాల్లోను ఆయన పర్యటించారు. వాహనం వెళ్లగలిగినంత దూరం అందులో ప్రయాణించి, మిగిలిన చోట్ల కాలినడక వెళ్లారు. కొన్ని చోట్ల మోకాలి లోతులో నడుచుకుంటూ వెళ్లారు. బురదనీటిలోను కాలినడకనే తన పర్యటన కొనసాగించారు, మరింత ఎక్కువ నీరు ఉన్న ప్రాంతాల్లో బోటుద్వారా బాధితుల వద్దకు చేరకుని వారితో స్వయంగా మాట్లాడి కష్టాలు తెలుసుకు న్నారు. బాధితులు చెప్పే ఫిర్యాదుల పరిష్కారానికి ఎప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.

## వారం - వర్జ్యం

తేది : 03-09-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
అమావాస్య ఉ.7.25
పుబ్బ రా.3.09
వర్జ్యం ఉ.9.16-11.03
దు.ఉ.8.31-9.21
2) రా.11.28-12.18
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. కోపతాపాలకు దూరంగా వుండండి.

**వృషభం :** కొత్త కార్యక్రమాలను చేపట్టినా సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి అనుకూలం.

**మిథునం:** దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుకొంటారు. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

**కర్కాటకం:** చేజారిన విలువైన డాక్యుమెంట్లు లభ్యమవుతాయి. కోర్టుకేసులనుండి బయటపడతారు.

**సింహం :** పోటీ పరీక్షలలో, ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

**కన్య :** సంఘంలో గౌరవ మర్యాదలు పొందుతారు. సోదరుల నుండి ధనలాభం పొందుతారు.

**తుల :** పనులు శ్రమానంతరం పూర్తికాగలవు. వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు. ధన లాభం.

**వృశ్చికం:** ఉన్నత హోదాల్లోని వారితో పరిచయాలు ఏర్పడతాయి. కాంట్రాక్టులు దక్కుతాయి.

**ధనుస్సు:** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారంవల్ల కొంత ఊరటచెందుతారు.

**మకరం:** రాజకీయ, పారిశ్రామిక రంగాలవారు అరుదైన సత్కారాలు పొందుతారు. వస్తులాభం.

**కుంభం :** అకారణంగా వివాదాలు ఏర్పడతాయి. జాగ్రత్త అవసరం. సమస్యలు కొంతవరకు తీరుతాయి.

**మీనం :** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. పెట్టుబడు లకు తగిన లాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

03-9Pg3exHMNWJQEL.qxd:03-9Pg3exHMNWJQEL.qxd 01/01/01 9:10 AM Page 1



# కరకట్టను కాపాడి, ప్రాణనష్టం జరగకుండా చూస్తాం



## మంత్రి నాదెండ్ల మనోహర్

**విజయవాడ,సెప్టెంబరు2 ,ప్రభాతవార్త ప్రతినిధి:** కృష్ణా కరకట్ట బలహీనంగా ఉన్న చోట్ల మరమ్మత్తులు చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. గుంటూరు జిల్లా పరిధిలో కరకట్టను పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు బలహీనంగా ఉన్నచోట్ల మరమ్మతులు చేస్తున్నామన్నారు. కృష్ణానది వరద దృష్ట్యా తీర ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. మొత్తం 12 చోట్ల కరకట్ట బలహినంగా ఉన్నట్లు గుర్తించామన్నారు. దాన్ని కాపాడటంతో పాటు ప్రాణనష్టం జరగకుండా చూస్తామని చెప్పారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబు స్వీయ పర్యవేక్షణలో వరద సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయని చెప్పారు.వరద బాధిత శిభిరాలకు అవసరమైన ఆహారం,పాలు, నీళ్ళు,వైద్య సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అధికార యంత్రాంగం చేపట్టే సహాయక చర్యలతో పాటు నాయకులు,శ్రేణులు కూడ సహాయం చేయడం అవసరమన్నారు. ఆహారం,రక్షిత నీరు అందించాలని, అదే విధంగా పిల్లలకు పాలు,బ్రెడ్, బిస్కెట్లు వంటివి అందుబాటులో ఉంచాలని, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం ఎంతో అవరసమన్నారు. అందరూ సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఉపముఖ్యమంత్రి, తమ పార్టీనేత పవన్ కల్యాణ్ పుట్టిన రోజు పేరిట వేడుకలు చేయ వద్దన్నారు. వాటికి బదులుగా ఆపదలో ఉన్న వరద బాధితులను ఆదుకోవాలన్నారు.ప్రతి ఒక్క రికి అండగా నిలవాలన్నారు.క్షేత్రస్థాయికి వెళ్ళి సేవలు అందించాలన్నారు. విధానం అమలు చేసామన్నారు,



## సిఎం చంద్రబాబుకు విరాళమందిస్తున్న ముగ్గురు అక్కాచెల్లెళ్లు

**విజయవాడ.ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** భారీ వర్షాలతో,వరదలతో ఇబ్బంది పడుతున్న బాధితుల సహాయక చర్యలు కోసం విజయ లక్ష్మి, నిర్మలాదేవి, రాణి అనే ముగ్గురు అక్క చెల్లెళ్ళు ఒక్కొక్కరు రూ.50వేల విరాళాన్ని సీ ఎం చంద్రబాబుకు నేరుగా అందించారు. ముఖ్యమంత్రి విజయవాడలో వరద సహాయక చర్యల్లో ఉండగా ఆయనను కలుసుకుని మొత్తాన్ని ఇచ్చారు. చంద్రబాబు వారిని అభినందించారు.

# తిరుమల సమాచారం

## వెంకన్న దర్శనంతో సంతోషం - శ్రీవారిసేవలో ప్రముఖులు



**తిరుమల,సెప్టెంబర్ 2ప్రభాత వార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో మనసు ఆనందంగా ఉంటుందని, ప్రజలందరికీ శుభాలు కలగాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. సోమవారం ఎంపి నాగరాజు, ఎన్ఎస్‌జి డిజి శ్రీనివాసన్, మహిళ కమిషన్ ఛైర్‌పర్సన్ జివి లక్ష్మి వేర్వేరుగా వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. తీర్థప్రసాదాలు అందజేశారు.

## అక్టోబర్ 7నుండి 9వరకు కొండకు ద్విచక్రవాహనాలు నిషేధం

**తిరుమల,సెప్టెంబర్ 2 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామికి అక్టోబర్ 4నుండి జరగనున్న సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో గరుడసేవకు ముందురోజు నుండి 48గంటలు పాటు ద్విచక్రవాహనాలు నిషేధం అమలుచేస్తున్నారు. దేవదేవుని బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు అత్యంత విశిష్టమైన గరుడసేవకు భక్తులు దేశంనలుమూలల నుండి విచ్చేస్తారు. దీన్ని దృష్టిలో వుంచుకుని భద్రతను కట్టుదిట్టం చేయడంలో భాగంగా అక్టోబర్ 7వతేదీ సాయంత్రం నుండి 9వతేదీ ఉదయం 6గంటల వరకు తిరుమల ఘాట్‌లో ద్విచక్రవాహనాలు టిటిడి పూర్తిగా నిషేధించింది. తిరుమల, తిరుపతి స్థానికులు ,భక్తులు సహకరించాలని కోరారు.

## వరదలకు పంట నష్టం బాగానే జరిగింది, అధికారిక లెక్కలు రావాలి : వ్యవసాయ మంత్రి కె.అచ్చెన్నాయుడు

**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వరదలకు ఇప్పటి వరకు 15 మంది మృతి చెందినట్లు ప్రాథమిక సమాచారమని వ్యవసాయశాఖా మంత్రి కె,అచ్చెన్నాయుడు తెలిపారు. వరదల్లో ముగ్గురు గల్లంతయ్యారని తెలిపారు.20 జిల్లాల్లో భారీగా పంట నష్టం జరిగిందని అంచనా వేస్తున్నామన్నారు.ఇంకా అధికారిక లెక్కలు రావాల్సి ఉందన్నారు.1067,57 మీటర్ల రోడ్లు దెబ్బతిన్నాయని తెలిపారు.సుమారు 4లక్షల ఎకరాల మాగాణి,ఉద్యాన పంటలపై వరద ప్రభావం ఉందన్నారు.రైతులందరికి అండగా ఉంటామన్నారు.విజయవాడ అజిత్ సింగ్ నగర్ వరద ముంపు ప్రాంతాల్లో మంత్రి అచ్చెన్నాయుడు పర్యటించారు.వరద నీటిలోకి దిగి సహాయక చర్యలను నేరుగా మంత్రి పర్యవేక్షిస్తున్నారు.వారికి అవసరమైన సహాయక చర్యలను స్వయంగా అందించే దిశలో ఆయన అధికారులకు ఆదేశాలను జారీ చేస్తున్నారు.వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని అచ్చెన్నాయుడు భరోసా కల్పించారు.ముంపు ప్రాంతాల్లో ప్రజలందరికీ ఆహారం పదార్థాలు అందించే విధంగా చర్యలు చేపట్టారు.వరద నీరు ఇంకా ఉన్న ప్రాంతాల వారిని పునరావాస కేంద్రాలకు వెళ్ళే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.అందరికి అవసరమైన సహాయాన్ని అందిస్తామన్నారు.వరదలు తగ్గుముఖం పట్టేవరకు వారిని పునరావాస శిభిరాల్లో ఉంచుతామన్నారు.

# 'లడ్డూ'పై ఆంక్షల దుమారం!



> - భక్తుల విషయంలో టిటిడి వైఖరిపై భిన్నాభిప్రాయాలు
> - దర్శనం భక్తులకు తగినన్ని ఇస్తామంటున్న టిటిడి

**తిరుమల,సెప్టెంబర్ 2 ప్రభాతవార్తప్రతినిధి:** ఆపదమొక్కులవాడు....అనాధరక్షకుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి క్షణకాల దర్శనం తరువాత అంతటి పవిత్రమైన లడ్డూప్రసాదాలు భక్తులు తీసుకెళ్ళే విషయంపై టిటిడి అధికారుల ఏకపక్ష నిర్ణయం పెద్ద దుమారంరేపుతోంది. అటు భక్తులనుండేగాక ఇటు ప్రజాసంఘాలు, రాజకీయనేతల నుండి భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రోజువారీగా తిరుమలకు చేరుకుంటున్న భక్తులు పలు రకాలుగా ఏడుకొండల వేంకటేశ్వరుని దర్శించు కుంటున్నారు. అన్ని రకాల దర్శనాల భక్తులకు ఒక ఉచిత లడ్డూను టిటిడి అందిస్తున్న విషయం విదితమే. అదనంగా లడ్డూప్రసాదాలు కావాలంటే 50 రూపాయలు ఒక్కోలడ్డూ కొనుగోలుచేస్తున్నారు. ఈ లడ్డూలు కొనుగోలుకు కూడా తాజాగా టిటిడి అధికారులు ఆంక్షలు అమలుచేయడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే ప్రోక్తం లడ్డూ ధర 50 రూపాయలు విక్రయిస్తున్నారు. కల్యాణోత్సవం లడ్డూ(పెద్దలడ్డూ) 200 రూపాయలుగా నిర్ణయించి భక్తులకు అమ్ముతున్నారు. ఇక వడ ప్రసాదం 100 రూపాయలు ధర పెంచినా అరుదుగా మారినా సామాన్య భక్తులకు వడలు దొరకడం గగనమే. ఈ నేపధ్యంలో రోజువారీగా తిరుమలకు లక్షమందికి పైగా భక్తులు వస్తున్నారు. రోజుకు సరాసరి 70వేలమంది నుండి 80వేలమంది వరకు భక్తులు స్వామివారిని దర్శనం చేసు కుంటున్నారు. తిరుమలలో ప్రస్తుతం టిటిడి పోటులో 4నుండి 4.20లక్షల వరకు లడ్డూలు తయారు చేస్తున్నారు. 70వేలలడ్డూలు ఉచితంగా అందిస్తే మిగిలిన 3.50లక్షల లడ్డూలు భక్తులకు విక్రయిస్తున్నారు. తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర, ఉత్తరాంధ్రకు చెందిన భక్తులేగాక తెలుగురాష్ట్రాల నుండి వస్తున్న శ్రీవారి భక్తులు కూడా ఒక్కో కుటుంబం కనీసం 10లడ్డూల నుండి 20లడ్డూల వరకు తమవెంట తీసుకెళుతున్నారు. తిరుమల దర్శనం అంటేనే స్వామివారి లడ్డూప్రసాదం ప్రియంగా స్వీకరిస్తున్నారు. అంతేగాక ఇష్టదైవమ్ దర్శనం చేసుకువచ్చామని చెబితే లడ్డూతీసుకురాలేదా అని అడిగే స్నేహితులు, కుటుంబసభ్యులు, బంధువులు లేకపోలేదు. ఈ నేపధ్యంలో కనీసం ప్రతి భక్త బృందం ఒక్కొక్కరు 10లడ్డూలు వెంట తీసుకెళ్ళినా 4లక్షల వరకు లడ్డూలు తిరుమలలో అవసరం అవుతాయి. లడ్డూల ఉత్పత్తిని పెంచడంపై దృష్టి సారించాల్సిన టిటిడి అధికారులు ఉన్న విధానం లోపభూయిష్టమని, దళారులు లడ్డూలను అధిక ధరకు విక్రయిస్తున్నారనే ఆరోపణలతో భక్తులపై ఆంక్షలు అమలు చేయడం ఇప్పుడు వివాదాస్పదంగా మారింది. తిరుమలేశుని లడ్డూప్రసాదానికి ఉన్న పవిత్రత,భక్తివిశ్వాసం ప్రపంచంలో మరే దేవుని లడ్డూకు లేదంటే అతిశయోక్తిలేదు. ఈ నేపధ్యంలో తిరుమల శ్రీవారి లడ్డూలకు ప్రత్యేకత సంతరించుకుంది. ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న ముడిసరుకుల ధరలను బట్టి ఒక్కో లడ్డూతయారీకి 38రూపాయల వరకు వ్యయం చేస్తున్నారు. ఇంకా 12రూపాయలు టిటిడికి లాభం చేకూరుతుందని ప్రజాసంఘాలు, టిటిడి వర్గాలు పేర్కొంటున్నాయి. ఇప్పుడు లడ్డూప్రసాదాలు దళారులు కొనుగోలుచేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారని టిటిడిఅధికారుల వాదనపై రాజకీయనేతలు, ప్రజాసంఘాలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. టిటిడి యాజమాన్యం ఇప్పుడు లడ్డూప్రసాదాలపై విదించిన ఆంక్షలను ఎత్తివేయాలని, అకారణంగా లడ్డూల దుర్వినియోగంపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. 1.30లక్షలమంది భక్తులు వస్తుంటే లడ్డూప్రసాదాలకు డిమాండ్ లేకపోతుందా?!అదనపు లడ్డూలు ఉత్పత్తికి ప్రణాళికలు రూపొందించాల్సింది పోయి భక్తుల లడ్డూలపై ఆంక్షలు ఎంతవరకు సమంజసమనే విమర్శలు గుప్పుమంటున్నాయి. ఇప్పటికే స్వామివారి లడ్డూప్రసాదం విక్రయాలపై ఆంక్షలను ఎత్తివేయాలని బిజెపి నేత నవీన్ కుమార్‌రెడ్డి, సిపిఎం నేత కందారపు మురళి టిటిడికి విజ్ఞప్తి చేశారు.

టిటిడి అధికారులు మాత్రం దర్శనం చేసుకున్న భక్తులకు తగినన్ని లడ్డూలు ఇస్తామంటున్న విషయంలో తేడా ఉందని చెబుతున్నారు.

# కుప్పం రెస్కో మాజీ ఛైర్మన్ సెంథిల్‌కుమార్ అరెస్ట్

**- 23.85లక్షలు డీజిల్ బిల్లుల పేరిట దుర్వినియోగం .. 13వతేది వరకు రిమాండ్!**



మాజీ రెస్కోఛైర్మన్ సెంథిల్‌కుమార్‌ను పోలీస్‌స్టేషన్‌లోకి తీసుకెళ్తున్న దృశ్యం

**కుప్పం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త** కుప్పం గ్రామీణ విద్యుత్ సహకార సంస్థ (రెస్కో) మాజీ ఛైర్మన్ సెంధిల్‌కుమార్‌ను కుప్పం అర్బన్ సిఐ జిటి నాయుడు అరెస్ట్ చేశారు. కుప్పం రెస్కో పరిధిలో సంస్థ నిధులను దుర్వినియోగం చేశారనే ఫిర్యాదు మేరకు రెస్కోఛైర్మన్ సెంధిల్‌కుమార్, మాజీ ఎండి సుబ్రమణ్యం, జెఎఒ కృష్ణమూర్తిలపై కుప్పం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో రెస్కో ఛైర్మన్ సెంధిల్‌కుమార్‌ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి ఈనెల 13వతేది వరకు రిమాండ్‌కు ఆదేశించారు. అనంతరం పోలీసులు సెందిల్‌కుమార్‌ను మదనపల్లి సబ్‌జైలుకు తరలించారు. ఈసంఘటనకు సంబంధించి రెస్కో మేనేజింగ్ డైరెక్టర్ సోమశేఖర్ ఆగస్టు 23వతేది కుప్పం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదే రోజు అర్బన్ సిఐ జిటి నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. గతంలో రెస్కో ఛైర్మన్‌గా పనిచేసిన సెంధిల్‌కుమార్ రెస్కో మేనేజింగ్ డైరెక్టర్‌కు కేటాయించిన స్కార్పియో వాహనం (ఎపి03సిటి4242)ను జెఎఒ కృష్ణమూర్తి సహకారంతో దుర్వినియోగపరచినట్లు రెస్కో ఎంపి సోమశేఖర్ ఫిర్యాదులో పేర్కొన్నారు. రెస్కో పరిధిలో ఉండే ఈ వాహనానికి డీజిల్ బిల్లుల పేరిట 23.85లక్షల నిధులు పక్కదారి పట్టించి సంస్థకు ఆర్థికంగా నష్టపరచినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అర్బన్ సిఐ జిటి నాయుడు బృందం సెంధిల్‌కుమార్ ఆచూకీ కోసం గాలించగా తమిళనాడులో సోమవారం ఉదయం సెందిల్‌కుమార్ పట్టుబడడంతో సాయంత్రం కుప్పం జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి ఈనెల 13వతేది వరకు రిమాండ్‌కు ఆదేశించారు. దీంతో సెందిల్‌కుమార్‌ను పోలీసులు మదనపల్లి సబ్‌జైలుకు గట్టి బందోబస్తు మధ్య తరలించారు. మరో పక్క కుప్పం రెస్కోలో చోటు చేసుకున్న అవినీతి, అక్రమాలపై దర్యాప్తులు సైతం కొనసాగుతున్నాయి. ఓ పక్క సహకార శాఖ అదనపు రిజిస్ట్రార్ శ్రీలక్ష్మి ఇదివరకే రెండుసార్లు విచారణ చేపట్టారు. అలాగే ట్రాన్స్‌కో విజిలెన్స్ అధికారుల బృందం కూడా రెండు దఫాలుగా రెస్కో కార్యాలయంలో విచారణ చేపట్టి పలు ఫైళ్లను తీసుకెళ్లారు. త్వరలోనే ఈ విచారణ నివేదికలు సైతం కొలిక్కి రానున్నాయి.

## పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలలో అపశ్రుతి

### విద్యుత్ షాక్‌తోయువకుడు మృతి

**రామచంద్రాపురం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలలో సోమవారం అపశృతి చోటుచేసుకున్నది. విద్యుత్ షాక్‌తో యువకుడు బత్తల గోపి (38) మృతి చెందాడు. స్థానిక వివరాల మేరకు.. తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం అనుప్పల్లి గ్రామానికి చెందిన కొంత మంది యువకులు అనుప్పల్లి కూడలిలో పవన్ కళ్యాణ్ జన్మదిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తుండగా పైన వున్న 11 కెవి విద్యుత్ తీగలు ఫ్లెక్సీల ఫ్రేమ్‌లకు తగలడంతో బత్తల గోపి మృతి చెందగా, అదే గ్రామానికి చెందిన మధుకు తీవ్రగాయాలయ్యాయి. మధును హుటాహుటిన తిరుపతి రుయాకు తరలించి, వైద్య చికిత్సలు అందిస్తు న్నారు. సమాచారం అందుకున్న ఎస్ఐ రామాంజనేయులు సంఘటనా స్థలికి చేరుకుని శవ పంచనామా నిర్వహించి, కేసు విచారణ చేపట్టారు.

# వాడ వాడల్లో సంబరాలు: సామాజిక కార్యక్రమాలు

## పుణ్యక్షేత్రంలో డిప్యూటీ సిఎం జన్మదిన వేడుకలు



శ్రీకాళహస్తిలో రక్తదాన శిబిరంలో పాల్గొన్న యువకులు, వారికి ధృవ పత్రాలు అందిస్తున్న ఇన్‌చార్జి వినూత

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తి దివ్యక్షేత్రంలో సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మ సంబరాలు మిన్ను ముట్టాయి.కార్యకర్తల్లో నూతనోత్సహం చోటు చేసుకుంది. ఆయన జన్మదిన సందర్భంగా అన్నదానాలు, రక్తదానాలు,కేక్ కటింగ్‌లు నిర్వహించారు. జనసేన,బిజెపి,తెలుగుదేశం నాయకులు హాజరై సంబరాలను జరుపుకున్నారు.నియోజకవర్గం ఇన్‌చార్జి వినూత కోట ఉదయం నుంచి నియోజకవర్గంలో సుమారు 24 కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే అదే పార్టీకి చెందిన ఉమ్మడి జిల్లా కార్యదర్శి చక్రధర్ సారథ్యంలో సామాజిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమాల్లో తెలుగుదేశం పట్టణ అధ్యక్షుడు జి.విజయకుమార్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ కుమార్‌లు హాజరయ్యారు.పలు చోట్ల 'క్లీన్ అండ్ గ్రీన్'కార్యక్రమాల్లో భాగంగా వీధులను పరిశుభ్రం చేస్తూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలను నాటారు.

**జనసైనికుల్లో నూతనోత్సహం:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలోని తేరువీధి,కృష్ణారెడ్డి మండపం వద్ద నియోజకవర్గం వినూత కోట సారథ్యంలో జనసేన జెండా ఆవిష్కరణ జరిపారు.రామసేతు వంతెన వద్ద జెండాను ఎగురవేసి కేక్ కటింగ్ జరిపారు. పేదలకు అన్నదానం జరిపారు. తొట్టంబేడు మండలం పొయ్య గ్రామంలో జెండా ఆవిష్కరణ కేక్ కటింగ్ జరిపారు. శ్రీకాళహస్తి మండలంలోని ఎగువ వీధిలో జెండాఆవిష్కరణ గావించారు. అక్కడ అభిమానుల మధ్య కేక్ కటింగ్ జరిపి సంబరాలు నిర్వహించారు. రాచగున్నేరి పంచాయతీలోని కోళ్ళ ఫారం లోనూ, గ్రామంలో సామాజిక కార్యక్ర మాలు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. కాగా ఏర్పేడు మండలంలోని ఏర్పేడు పంచాయతీ, పాపానాయుడుపేటలో నిర్వహించిన కార్యక్రమాల్లో బిజెపి రాష్ట్ర నాయకుడు కోలా ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.

**రక్తదానాలు:చెట్లు నాటే కార్యక్రమాలు:** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల సందర్భంగా నిరుపేదలకు ఉపయోగపడే కార్యక్రమాలతో పాటు ప్రకృతికి ఉపయోగపడే కార్యక్రమాలను జరుపుకున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీరామనగర్ కాలనీ,రోటరీ క్లబ్ నందు రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాల్లో వందలాది మంది జనసైనికులు రక్తదానం జరిపారు. ఈ కార్యక్రమాల్లో కోట చంద్రబాబు,జనసైనికలు, వీర మహిళలు రక్తదానం జరిపారు. కాగా శ్రీకాళహస్తిలోని ఏరియా ఆసుపత్రి,తొట్టంబేడు మండలంలోని గురుకుల పాఠం,శ్రీకాళహస్తి మండలంలోని మిట్ట వీధి,ఏర్పేడు మండలంలోని మండల అభివృద్ధి కార్యక్రమాలు,రేణిగుంట మండలం విప్పమాను కండ్రిగ గ్రామాల్లో పర్యావరణ పరిరక్షణకు పచ్చని చెట్లను నాటారు. కాగా రేణిగుంటలోని అభయక్షేత్రం దివ్యాంగుల ఆశ్రమంలో కేక్ కట్ చేసారు.వారికి అల్పాహారం అందించారు.ఈ కార్యక్రమాల్లో జనసైనికులతో పాటు వీర మహిళలు పాల్గొన్నారు.

# 1000 కేజీల కేకుతో జనసేనాని పవన్ జన్మదిన వేడుకలు



**నెల్లూరు,సెప్టెంబరు2 ప్రభాతవార్త -విద్య** నెల్లూరు జిల్లా పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం అధ్యక్షులు గుడి హరిరెడ్డి, పెనుమల్లి రాజశేఖర్ ఆధ్వర్యంలో నెల్లూరుజిల్లా గంగపట్నం గ్రామంలో జనసేన అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా 1000కేజీల(టన్ను) భారీ బరువున్న కేకున్‌కట్ చేసి వారి ఆనందాన్ని చాటుకున్నారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని నిర్వహించగా 500మందికి పైగా అభిమానులు స్వచందంగా పాల్గొన్ని రక్తదానం చేశారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిధులుగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు పాల్గొని కేక్‌ను కట్‌చేశారు. రానున్న రోజుల్లో పవన్ అబిమానులు మిరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు రూప్‌కుమార్‌యాదవ్, సన్నా రవీంద్రా రెడ్డి, ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశం బ్యారేజ్‌పై వాహనాల రాకపోకలు బంద్

**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** వరద ఉద్ధృతి నేపథ్యంలో ప్రకాశం బ్యారేజ్‌పై వాహనాల రాకపోకలను పోలీసులు నిలిపేశారు. మరోవైపు బ్యారేజ్ గేట్లకు బోట్లు అడ్డుపడ్డాయి. ప్రజలు , వాహనాలతో అక్కడరదద్దీ వాతావరణం ఏర్పడింది. ప్రకాశం బ్యారేజీ వద్ద రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. బ్యారేజి వద్ద 24.4 అడుగుల మేర నీటిమట్టం కొనసాగుతోంది. ఎగువ ప్రాంతాల నుంచి వరద ఉద్ధృతికి కొట్టుకొని వచ్చిన నాలుగు బోట్లు ప్రకాశం బ్యారేజీ గేట్లకు అడ్డుపడ్డాయి. గేట్ల నుంచి విడుదల చేస్తున్న నీటికి అడ్డుగా మారడంతో నీరంతా నిలిచిపోయింది. ఈ నాలుగు బోట్లు తగలడంతో బ్యారేజీలో ఓ పిల్లర్ పాక్షికంగా దెబ్బతింది.

## వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్



**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** వరద ముంపుకు గురైన విజయవాడ నగరంలోని లోతట్టు ప్రాంతాల్లో మాజీ సీఎం వైఎస్ జగన్ పర్యటించారు.మోకాటి లోతు నీటిలో ఆయన కృష్ణలంక,ప్రకాశం బ్యారేజీ దిగువ ప్రాంతాల్లోను,కరకట్ట ప్రాంతాల్లోను పర్యటించారు.అక్కడి వరద బాధిత ప్రజలను ఆయన పరామర్శించారు.వారికి సహాయక చర్యలు అందుతున్నది లేని స్వయంగా అడిగి తెలుసుకున్నారు.జగన్ ప్రభుత్వం కట్టిన రివాల్వింగ్ వాల్ వలన మంచి జరిగిందని ,వరద పోటు తమ ప్రాంతాలపై రాకుండా అడ్డుకుందని ఆయనకు పలువురు వివరించారు.వారికి సహాయక చర్యలు అందే విధంగా తన వంతు కృషి చేస్తానని మాజీ సీఎం జగన్ తెలిపారు. తమ పార్టీ పరంగా ప్రజలకు సేవలు అందుతాయని తెలిపారు.అందరికి మంచి జరిగేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకుని వస్తామన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమాలకు కడప వెళ్ళి తిరిగి వస్తూ మాజీ సీఎం జగన్ వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించారు

# విద్యార్థినిల పై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు

**- లైంగిక వేధింపులకు గురైన విద్యార్థినికి మంత్రి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం**

**- బాలయోగి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సస్పెండ్ - రవాణా,యువజన క్రీడల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**లక్కిరెడ్డిపల్లె,సెప్టెంబర్ 02,ప్రభాతవార్త:** విద్యార్థినిలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకొని తీవ్రంగా శిక్షించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా,యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.లక్కిరెడ్డిపల్లె మండలంలోని బాలయోగి గురుకుల పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థిని లైంగిక వేధింపులకు గురి కావడంతో బాలయోగి గురుకుల పాఠశాలను సోమవారం రాష్ట్ర రవాణా,యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా మంత్రి వర్యులు రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినిల పై లైంగిక వేధింపులకు పాల్పడడం క్షమించారని నేరమని లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తి పై కఠిన చర్యలు తీసుకొని తీవ్రంగా శిక్షించాలని పోలీస్ అధికారులకు సూచించారు.రాష్ట్రంలో ఎక్కడైనా విద్యార్థినుల పై లైంగిక వేధింపులకు పాల్పడినట్లయితే బాధితులు తీవ్ర పరిణమాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.లైంగిక వేధింపులకు గురైన విద్యార్థినికి మంత్రి వర్యులు ప్రభుత్వం తరుపున తన సొంత డబ్బు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు.విద్యార్థిని చదువుకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.విద్యార్థికి మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఆదివారం సాయంత్రం జరిగిన ఈ సంఘటన ఇంతవరకు తమ దృష్టికి రాలేదని ఇలాంటి సంఘటనలు తరిగి పేనారావృతమైతే గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరిని సస్పెండ్ చేసి ఇంటికి పంపడం జరుగుతుందన్నారు.లైంగిక వేధింపులకు పాల్పడిన ప్రిన్సిపల్ భర్తను లక్కిరెడ్డిపల్లె పోలీసులు అదుపులోకి తీసుకున్నారని కఠినమైన చర్యలు పోలీసులు తీసుకుంటారని అన్నారు.ఆస్పత్రి సూపరెంటెంట్ ,డాక్టర్ సులోచన,పద్మావతి, మదనమోహన్, ఆరిఫుల్ల, షఫీ నాయక్, అమీర్, మల్లికార్జున, నసీరుద్దీన్, నాయకులు పాల్గొన్నారు.

## ప్రపంచ దేశాలతో పోటీ పడుతున్న భారతావని

### బిజెపినేత సాయి లోకేష్‌కుమార్

**చౌడేపల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త** ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో భారతదేశం అన్ని రంగాల్లోనూ పోటీ పడుతోందని రాజంపేట పార్లమెంటరీ బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్‌కుమార్ అన్నారు. స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే కాలంలో ఐక్యరాజ్య సమితిలో భారతదేశాన్ని సామాజిక, ఆర్థిక, రక్షణ పరంగా శాశ్వత సభ్యత్వానికి పోటీ పడుతోందన్నారు. దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకొచ్చే విధంగా కృషి చేస్తున్న ప్రధాని నరేంద్రమోడీకి చేయూత నివ్వాలని కోరారు. బిజెపిని గ్రామీణ స్థాయి నుంచి బలోపేతం చేయడానికి పాటు పడాలన్నారు. సభ్యత్వ నమోదులో ముందుండాలని పిలుపునిచ్చారు.

వార్త

మనిషి అన్నవాడు ముందు ఆత్మాభిమానం కలిగి ఉండాలి. ఆత్మాభిమానం లేనివాడు అసలు మనిషిగా ఎదగలేడు.

-జేన్ పోర్టర్

# ఆదుకోవాల్సిన తరుణమిది

మానవుడు సాంకేతికంగా ఎంత పరిజ్ఞానం సంపాదించినా ఇతర రంగాల్లో మరింత అభివృద్ధి సాధించినా ప్రకృతిముందు తలవంచని పరిస్థితుల నుంచి బయటపడలేకపోతున్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న కుంభవృష్టి వర్షాలు తెలుగు రాష్ట్రాలను చిగురుటాకులా వణికించాయి. ముఖ్యంగా శనివారం రాత్రి నుంచి ఆదివారం మధ్యాహ్నం వరకు ఆగకుండా ఏకధాటిగా కురిసిన వర్షాలు జనజీవనాన్ని అతలాకుతలం చేశాయి. వాతావరణ శాస్త్రజ్ఞుల అంచనాలకు అందకుండా ఈ వర్షాలు ఒక్కసారిగా జనజీవనంపై విరుచుకుపడ్డాయని చెప్పొచ్చు. తెలంగాణలో ఇరవైనాలుగు గంటల వ్యవధిలో ఎనిమిది ప్రాంతాల్లో ఏకంగా దాదాపు యాభై సెంటీమీటర్ల వరకు వర్షం కురిసి సరికొత్త రికార్డును సృష్టించింది. సాధారణంగా ఒక్కరోజులో ఇరవై సెంటీమీటర్లకుపైగా వానలు కురిస్తే కుంభవృష్టిగా పరిగణిస్తారు. కానీ ఎన్నో జిల్లాల్లోఅంతకుమించి కురిసిన వర్షాలతో వరదలు పోటెత్తి జనం విలవిల్లాడారు. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో పరిస్థితి క్లిష్టంగా మారింది. ఖమ్మం జిల్లాలో కాకరవాయిలో యాభైరెండు సెంటీమీటర్లకుపైగా అలాగే మహబూబాబాద్‌జిల్లా ఇనుగుర్తిలో నలభైఐదున్నర సెంటీమీటర్లకుపైగా వర్షపాతం నమోదైంది. అటు ఆంధ్రప్రదేశ్ లోని బుడమేరు విజయవాడ నగరాన్ని ముంచెత్తింది. ఒకపక్క కుంభవృష్టి, మరొక పక్క బుడమేరు పొంగి విరుచుకుపడడంతో విజయవాడ వాసులు విలవిల్లాడారు. దాదాపు మూడు లక్షల మందికిపైగా ముంపునకు గురై ఆహారం, తాగునీరు లేక అల్లాడుతున్నారు. వేలాది ఇళ్లు నీటమునగడంతో ప్రాణాలు కాపాడుకునేందుకు కట్టుబట్టలతో బయటకు వచ్చారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ వరదలు సృష్టించిన బీభత్సంలో దాదాపు ఇరవై మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. మరో పది మంది వరకు గల్లంతయినట్లు చెప్తున్నారు. భారీ వరదల కారణంగా భవిష్యత్ ఉన్న ఒక యువ సైంటిస్టుఅసువులు బాసింది. మారుమూల గిరిజన ప్రాంతంలో జన్మించిన ఆ యువతి వ్యవసాయ విద్యలో పిహెచ్‌డి సాధించింది. ఆమె తండ్రితోపాటు ప్రయాణిస్తున్న కారు ఆకేరువాగులో కొట్టుకుపోయింది. ఎట్టకేలకు ఆమె మృతదేహం దొరికినా తండ్రి శవం కోసం గాలింపు చర్యలు జరుగుతున్నాయి. ఖమ్మం జిల్లాలో తొమ్మిది గంటలపాటు సహాయం కోసం ఎదురుచూసిన ఒక కుటుంబం చివరకు వరద ఉధృతితో భార్యాభర్తలిద్దరూ కొట్టుకుపోగా వారి కుమారుడినిమాత్రం అధికార యంత్రాంగం రక్షించగలిగింది. రహదారులపై నీరు పొంగిపొర్లి ప్రవహించడంతో ట్రాఫిక్ అనేక ప్రాంతాల్లో స్తంభించిపోయింది. ముఖ్యంగా హైదరాబాద్, విజయవాడ, బెంగళూరు తదితర జాతీయ రహదారుల్లోవందల సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. మంగళవారం, బుధవారం వర్షాలు కురిసే అవకాశాలున్నట్లు హెచ్చరికలు వెలువడడంతో ఇప్పటికే వరదలకు గురైన ప్రాంతాల ప్రజలు వణికిపోతున్నారు. జలదిగ్బంధంలో చిక్కుకుపోయి ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని సహాయం కోసం ఎదురుచూస్తున్నవారు ఎందరోఉన్నారు. వర్షాల దెబ్బకు తెలుగు రాష్ట్రాల్లో దాదాపు ఎనభై రైళ్లుపూర్తిగా మరికొన్ని పాక్షికంగా రద్దయ్యాయి. గుక్కెడు మంచినీటి కోసంకూడా అలమటించాల్సిన దుర్భర పరిస్థితుల్లో వరద బాధితులు నరకం అనుభవిస్తున్నారు. వ్యవసాయరంగానికి భారీ నష్టం జరిగినట్లుఅంచనాలు వెలువడుతున్నాయి. వాయుగుండాలు, తుఫాన్లు, పెనుతుఫాన్ల వల్ల సాధారణంగా కోస్తా ప్రాంతాల్లో అపారనష్టం జరుగుతుందనే అంచనాలు ఉండేవి. కానీ ఇప్పుడు వచ్చింది తుఫాన్ కాదు. క్లౌడ్‌బస్టర్ కాదు. వాయుగుండంతో కలిసి రుతుపవనాలు చేసిన బీభత్సమేనంటున్నారు. ఈ విపత్తును ఎదుర్కొనేందుకు రాష్ట్రప్రభుత్వాలు శక్తి మేరకు కృషి చేశాయనే చెప్పొచ్చు. ఆ ప్రభుత్వాలు చేసిన ప్రయత్నాలతో ఆస్తినష్టాన్ని నివారించలేకపోయినా ప్రాణనష్టాన్ని నియంత్రించగలిగారు. ఇలాంటి ఉపద్రవాలు సంభవించినప్పుడు ఎవరు అధికారంలోఉన్నా, బాధితులందరిని అన్నిరకాలుగా ఆదుకోవడం మానవ మాత్రులకు సాధ్యమయ్యేపనికాదు. అయితే రాజకీయ ప్రయోజనాల కోసం విమర్శలు, ఆరోపణలు, ప్రత్యారోపణలు సాధారణమైపోయాయి. ప్రతిపక్షంలో ఉన్నాంకాబట్టి విమర్శించడమే కర్తవ్యంగా భావించి ఆరోపణలు గుప్పించడం అనవాయితీగా మారిపోయింది. అలాగే అధికారంలో ఉన్నాం గనుక ప్రభుత్వం చేసే అన్నిపనులను అధికార పార్టీ సమర్థించుకోవడం పరిపాటిగా మారిపోయింది. నిజనిజాలు ఏమిటో ప్రజలకు తెలియకుండాపోవు. అన్ని సక్రమంగా సకాలంలో బాధితులకు సహాయ సహకారాలు అందిస్తున్నారని చెప్పడంలేదు. కానీ ఎంతవరకు ప్రభుత్వమే చేయగలుగుతుందే ఆలోచించాలి. గతంలో తోటి ప్రజలు కష్టాల్లో ఉంటే ఆదుకునేందుకు ప్రజలు స్వచ్ఛంద సంస్థలు, మరెన్నో ప్రజా సంఘాలు తమకు తాముగా ముందుకు వచ్చి చేతనైనంత సహాయం అందించేవారు. మేమున్నాం, అధైర్యపడకండి అంటూ బాసటగా నిలిచేవారు. రానురానుతగ్గిపోతున్నారు. రికార్డుల్లో మాత్రం స్వచ్ఛంద సేవాసంస్థలు అంతకంతకు పెరుగుతున్నా ఆచరణకు వచ్చేసరికి ఇలాంటి ఉపద్రవాల్లో బాధితులకు చేయూతను అందించడంలో వారిపాత్ర తగ్గుతుందేమోననిపిస్తున్నది. ఇలాంటి ఉపద్రవాలు ఏర్పడినప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలు శక్తిమేరకు కృషి చేస్తున్నాయి. తాత్కాలిక సహాయం అందిస్తున్నాయి. కానీ కేంద్ర పాలకులు మాత్రం అవసరమైన రీతిలో ప్రజలకు చేయూతనివ్వడంలేదనే విమర్శ ఏనాటినుంచో ఉంది. ఈసారి ప్రధాన మంత్రి తెలుగురాష్ట్రాల ముఖ్యమంత్రులతో ఫోన్లో మాట్లాడి పరిస్థితులను తెలుసుకున్నారు. సహాయ, సహకారాలు ఏమేరకు కేంద్రం అందిస్తోందో వేచి చూడాలి. అన్నింటి కంటే ముఖ్యంగా రాజకీయాలకు అతీతంగా ఆపదలో ఉన్న వారికి చేయూతనివ్వాల్సిన తరుణమిది.

# కోర్టు తీర్పులపై వ్యాఖ్యలు అవాంఛనీయం

**నిజానికి సదరు కుంభకోణాల్లో నేరారోపణ అభియోగాలు మోపబడి అప్రూవర్‌లు మారిన వారు ఇచ్చిన సాక్ష్యాలు మినహావారు నేరంలో పాలుపంచుకున్నట్లు మరే ప్రాథమిక సాక్ష్యాధాలు లేవంటూ సుప్రీంకోర్టు వెలిబుచ్చిన అభిప్రాయాన్ని అనుసరించి విచారణ ఖైదీలను నెలలూ, సంవత్సరాలుపాటు జైళ్లలో ఉంచడం సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా భావించక తప్పదనే భావనతో లిక్కర్ కుంభకోణంలో నిందితులుగా కొనసాగుతున్న వారికి బెయిల్ లభ్యమైంది. సదరు నిందితులు నేరం చేసినట్లు ఆధారాలే లేవనే కఠోరమైన సత్యాన్ని గంటకు లక్షల రూపాయల్లో ఫీజులు వసూలు చేసే గొప్పగొప్ప అడ్వకేట్లు వాదించినా రౌస్ ఎవెన్యూ కోర్టు, సిబిఐ ప్రత్యేక కోర్టు, హైకోర్టుల్లో రుజువు చేయలేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.**



డాక్టర్ నీలం సంపత్

అవినీతి విశ్వవ్యాప్తమైంది. అయితే అన్నిరకాల అవినీతులకు మూలం రాజకీయ అవినీతేననే నానుడి లోకవిదితమే. ఈ నేపథ్యంలో నేడు దేశంలో రాజకీయాలన్నీ ధనమే కేంద్ర బిందువుగా కొనసాగుతుండడం, అవి నూటికి నూరుపాళ్ల ఫక్తు వ్యాపార సంస్కృతిని సంతరించుకోవడం, అందులో భాగంగా లాభాల కోసం రాజకీయ క్రీడ కొనసాగుతుండడం సర్వసాధారణంగా మారుతోంది. ఆధునిక సామ్రాజ్యంలో కోట్ల రూపాయల సంపద కలిగిన కోటీశ్వరులే ఎన్నికల్లో గెలిచి రాజ్యాధికారాన్ని చేజిక్కించుకోవడం ఓ ఒరవడిగా మారుతోంది. దీనికి తాజా ఉదాహరణ మనదేశ పెద్దనిమిదవ లోక్‌సభకు ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పార్టీలకతీతంగా గెలిచిన మొత్తం పార్లమెంటు సభ్యుల్లో 93శాతం మంది కోటీశ్వరులే కావడం. ఈనేపథ్యంలో ఎన్నికల్లో గెలిచిన ప్రతి రాజకీయ నాయకుడూ తిరిగి మళ్లీ ఐదేళ్ల తర్వాత జరగబోయే ఎన్నికల్లో గెలవాలంటే ప్రస్తుతం గెలవడానికి ఖర్చు చేసిన డబ్బులకు వందరెట్లు డబ్బులను పోగు చేసుకోవాల్సిందే. ఈ రాజకీయ అవినీతి విషవలయంలో వివిధ రాజకీయ పార్టీల నేతలు ప్రమాద వశాత్తు పడిపోవడం లేదు. అన్నీ తెలిసి ఉద్దేశపూర్వకంగానే రాజకీయాల్లో చేరుతున్న నేతలు ఏ రాజకీయ పార్టీకి చెందిన వారైనా రాబోయే ఎన్నికల్లో గెలుపుకోసం అవసరమయ్యే కోట్ల రూపాయల సంపదను పోగుచేసుకోవడానికి అనేక అడ్డదారులను తొక్కుతూ ఆర్థిక అవినీతికి పాల్పడక తప్పదనేది రాజకీయ విశ్లేషకుల నిశ్చితాభిప్రాయం. మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చి డెబ్బైఎనిమిది సంవత్సరాల కాలంలో ఎప్పుడో ఒకప్పుడు దాదాపు అన్ని రాజకీయ పార్టీల నేతలు వివిధ రకాలైన ఆర్థిక నేరాల్లో, రకరకాల కుంభకోణాల్లో చిక్కుకున్న వారేననే కఠోర సత్యాన్ని జీర్ణించుకోక తప్పదు. ఈ స్కామ్‌ల పరంపరలో దేశాన్ని పాలించిన ప్రధాన మంత్రులతోపాటు అనేక మంది కేంద్ర మంత్రుల, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రుల, రాష్ట్రమంత్రుల పేర్లు సైతం చోటు చేసుకున్న వైనం బహిరంగ రహస్యమే. మెజార్టీ సందర్భాల్లో అధికారంలో ఉన్న రాజకీయ పార్టీల నేతలే కుంభకోణాలకు తెరతీస్తున్నారనే భావన సర్వత్ర వెల్లువెత్తుతోంది. అయితే అన్ని రకాలైన ఆర్థిక నేరాలకు మూలకారణం ప్రభుత్వ పాలనకు, ప్రభుత్వ విధానాల అమలుకు వెన్నెముకగా కొనసాగే అత్యున్నత స్థాయి కార్యనిర్వాహక వ్యవస్థ రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు లొంగిపోతూ పాలక పక్షపార్టీల నేతలను ఆర్థిక నేరస్తులుగా మారి దేశ ప్రజల సంపదను దోచుకోవడానికి సహకరిస్తుందేమోననే భావన కలుగుతుంది. ఆది నుండి ఏ రాజకీయ పార్టీ కేంద్ర ప్రభుత్వంలో కొలువుతీరినా ఆప్రభుత్వం పంజరంలో చిలకలా మారుతుందనే అప్రతిష్టను కొనసాగిస్తున్న సిబిఐతో పాటు, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఇన్‌కమ్‌టాక్స్ డిపార్ట్‌మెంట్‌లు ప్రభుత్వ ప్రోద్బలంతో గంపగుత్తగా ప్రతిపక్ష నేతలపైనే గురిపెడుతూ వారిపై ఆర్థిక నేరారోపణలతో అక్రమ కేసులు పెడుతూ వారిని జైళ్లకు తరలిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతుండడం గమనార్హం. రాజ్యాంగసంస్థలుగా వ్యవహరిస్తూ స్వతంత్ర ప్రతిపత్తితో నేర పరిశోధన చేయాల్సిన అత్యున్నతస్థాయి విచారణ సంస్థలు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ చేతుల్లో కీలుబొమ్మగా మారి వారి రాజకీయ ప్రయోజనాల కోసం నిరాధార ఆరోపణలతో పుంఖానుపుంఖాలుగా కేసులు పెడుతున్న వైనాన్ని గణాంకాలే స్పష్టం చేస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. వీటికి కొనసాగింపుగా మీడియాలో పతాక శీర్షికలతో, ఎలక్ట్రానిక్ మీడియా ఛానెళ్లలో బ్రేకింగ్ న్యూస్‌తో ఊదరగొడుతూ సోషల్ మీడియా సైన్యంతో, వాట్సాప్ యూనివర్సిటీల తోడ్పాటుతో గోబెల్స్ ప్రచారానికి ఒడిగడుతూ ప్రజల దృష్టిని మరలించడం ద్వారా ఎన్నికల సమరంలో తాత్కాలిక రాజకీయ లబ్ధిని పొందగలుగుతుండడం గమనార్హం. నిజానికి కాలగమనంలో సదరు విచారణ సంస్థలు ప్రతిపక్ష పార్టీల నేతలపై పెట్టినకేసుల్లో తొంభై శాతం కేసులు న్యాయస్థానాలలో ఎలాంటి ఆధారాలు లేని కేసులుగా వీగిపోతున్న నేపథ్యంలో అధికార పార్టీలు విపక్షాలపై రాజకీయ కక్షతో పెట్టిన అక్రమ కేసులనే సత్యం న్యాయస్థానాల తీర్పులద్వారా రుజువవుతోంది.




సమీప గతంలోకి తొంగి చూసినప్పుడు 2003లో వెలుగులోకివచ్చిన మాయావతి తాజ్ కారిడార్ కుంభకోణం, 2007లో మూలాయం సింగ్ యాదవ్ డి.ఏ కుంభకోణం, 2010లోఅశోక్ చౌహాన్ ఆదర్శ హౌసింగ్‌కుంభకోణం, 2011లో కనిమొళిపై మోపబడిన 2జి స్పెక్ట్రమ్ స్కామ్, 2013లో సోనియాగాంధీ, ఇతరులపై మోపబడిన ఆగస్టా వెస్ట్ లాండ్ హెలికాప్టర్‌ల కుంభకోణం, 2014లో సోనియా గాంధీ అల్లుడు రాబర్ట్‌వాద్రాపై మోపబడిన భూకుంభకోణం, 2015లో సోనియా, రాహుల్ తదితరులపై మోపబడిన నేషనల్ హెరాల్డ్ స్కామ్‌లన్నీ ఎలాంటి ప్రాథమిక సాక్ష్యాధారాలు లేకుండా సదరు రాజకీయ నేతలపై దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన నేరపరిశోధనా సంస్థలుగా పేరుగాంచిన సిబిఐ,ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తదితరరాజ్యాంగ సంస్థలచే కేసులునమోదు చేయబడి సుదీర్ఘ న్యాయ విచారణ తర్వాత నిరాధార ఆరోపణలతో నమోదు చేయబడిన కేసులేనని కొట్టి వేయబడడం గమనార్హం. ఈ క్రమంలో ఇ.డి కేసుల నమోదు ఒరవడిని పరిశీలించినప్పుడు 2005 నుండి 2014వరకు మధ్య పదేళ్లకాలంలో ఆనాటి యూపిఏ ప్రభుత్వంలో ఇ.డి కేవలం 112 మందిపై అభియోగాలు మోపినప్పటికీ న్యాయవిచారణలో ఒక్కరిని కూడా దోషులుగా రుజువు చేయలేకపోవడం గమనార్హం. తదనంతరం 2014నుండి 2022వరకు తొమ్మిదేళ్ల కాలంలో యన్.డి.ఏ ప్రభుత్వంలో ఇ.డి 3010మందిపై నేర అభియోగాలు మోపగా అందులో కేవలం 23మందికి శిక్ష పడటం జరిగింది. గంపగుత్తగా గత పదిసంవత్సరాల కాలంలో ఇ.డి 5000ల మందిపై ఆర్థికనేరాల అభియోగాలు మోపగా అందులో 40 మందికి మాత్రమే శిక్షలు విధించబడిన వైనాన్ని పరిశీలించినప్పుడు సదరు దర్యాప్తుసంస్థ స్వతంత్ర ప్రతిపత్తితోనే విచారణ కొనసాగిస్తుందా? లేదా రాజకీయ ఒత్తిళ్లతోనే విచారణ జరుపుతుందా? అనే అనుమానాలు తలెత్తక తప్పడంలేదు. నిన్నటికి నిన్న భారత సర్వోన్నత న్యాయస్థానంలో ఇ.డి నమోదు చేసిన ఓ కేసువిచారణ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌ల త్రిసభ్య ధర్మాసనం నిందితులపై ఇ.డి చేస్తున్న నేరారోపణలను, అభియోగాలను, ప్రామాణిక సాక్ష్యాలతో రుజువుచేయడంలో వైఫల్యం చెందుతున్న నేపథ్యంలో సదరు కుంభకోణాలన్నీ నిజంగానే జరిగినవా?లేదా కుట్రపూరితంగా, కృత్రిమంగా సృష్టించబడుతున్నవా? అనే సందేహాలు తలెత్తకమానవు. దేశరాజధాని ఢిల్లీలో పాలనలో కొనసాగుతూ బిజెపికి రాజకీయ ప్రత్యర్థిగా మారిప్రాంతీయ పార్టీ ఆఫ్‌సౌత్ గ్రూప్ సహకారంతో లిక్కర్ కుంభకోణానికి తెరదీసిందని ఇ.డి ఆరోపించింది. అందులో అత్యంతకీలకమైన వ్యక్తిగా ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియాను అరెస్ట్ చేసింది. ఈ లిక్కర్ కుంభ కోణంలో మరో ప్రాంతీయపార్టీ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాస్‌రెడ్డి తోపాటు భా.రా.స ఎమ్మెల్సీని కూడా అరెస్ట్‌చేయడం గమనార్హం. సదరు కుంభకోణంలోఆరోపణలను ఎదుర్కొంటున్న ముద్దాయిలు అప్రూవర్‌లుగా మారుతూ ఇస్తున్న సాక్ష్యాల ఆధారంగా సాక్షాత్తూ ఆప్ అధినేత ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌తో సహా ఇతర మంత్రులను అరెస్ట్ చేసి జైలులో పెట్టిన తర్వాత ఇ.డి తన దర్యాప్తును పూర్తి చేసి అభియోగపత్రాన్ని దాఖలు చేసిన తర్వాత కూడా సాక్ష్యాలను తారుమారు చేస్తారనేనెపంతో ముద్దాయిలకు కనీసం బెయిల్ రాకుండా అడ్డుపడిన వైనం బహిరంగ రహస్యమే. ఈ నేపథ్యంలో ఇడివాదనలను తోసి రాజంటూ సుదీర్ఘ కాలం పాటు నేరారోపణ మోపబడిన వ్యక్తులను జ్యుడిషల్ కస్టడీ రూపంలో జైలులో ఉంచడం వారి వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించడమే కాకుండా అభియోగాలు రుజువు కాకుండానే శిక్షించడంగా భావించాల్సిన వస్తుంది. నిజానికి సదరు కుంభకోణాల్లో నేరారోపణ అభియోగాలు మోపబడి అప్రూవర్‌లు మారిన వారు ఇచ్చిన సాక్ష్యాలు మినహా వారు నేరంలో పాలుపంచుకున్నట్లు మరే ప్రాథమిక సాక్ష్యాధాలు లేవంటూ సుప్రీంకోర్టు వెలిబుచ్చిన అభిప్రాయాన్ని అనుసరించి విచారణ ఖైదీలను నెలలూ, సంవత్సరాలుపాటు జైళ్లలో ఉంచడం సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా భావించక తప్పదనే భావనతో లిక్కర్ కుంభకోణంలో నిందితులుగా కొనసాగుతున్న వారికి బెయిల్ లభ్యమైంది. సదరు నిందితులు నేరం చేసినట్లు ఆధారాలే లేవనే కఠోరమైన సత్యాన్ని గంటకు లక్షల రూపాయల్లో ఫీజులు వసూలు చేసే గొప్పగొప్ప అడ్వకేట్లు వాదించినా రౌస్ ఎవెన్యూ కోర్టు, సిబిఐ ప్రత్యేక కోర్టు, హైకోర్టుల్లో రుజువు చేయలేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. •

తక్కువ తెలుసుకోవడం ఎక్కువ అర్థం చేసుకోవడం మనకు చాలా అవసరం.



మహాత్మాగాంధీ

నీలో ఉన్న శక్తిని నీవు తెలుసుకున్నప్పుడే గమ్యం చేరగలవు. కనుక ముందు నీ గురించి నీవే పరిశోధించుకో.



రామకృష్ణ పరమహంస

# ప్రజావాక్కు



## లడ్డూల కోతలా?

**తిరుపతి** అంటే లడ్డూ ప్రసాదం. లడ్డూ అంటే తిరుపతి. అనంతగా భక్తులకు ప్రియమైనది తిరుపతి లడ్డు. స్వామి వారి ప్రసాదాన్ని, బంధుమిత్రులకు పంచడం ఆనవాయితీ. అటువంటి తరుణంలో భక్తులకు కేటాయించిన లడ్లకు కోతలు పెట్టడం సరైన పద్ధతి కాదు. లడ్డూ బ్లాక్ మార్కెటర్ను నివారించే ప్రయత్నంలో భాగంగా భక్తులకు లడ్డులను తగ్గించడం భావ్యంకాదు. ఇది ముమ్మాటికీ భక్తుల సెంటిమెంట్స్‌నీ భక్తులను నిరాశపరచడమే. కావున ఇకనైనాటిటిడిఅధికారులు లడ్డూలపైఆకాంక్షల్ని తొలగించాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## పెన్షన్లు వెంటనే ఇవ్వాలి

**రాష్ట్ర ప్రభుత్వం** ఇస్తున్న సామాజిక పెన్షన్ల మొత్తాన్ని 'నేటి అధికారపక్షం పెంచి ఇస్తూండటం సంతోషకరం. ఇది ఎంతో మంది వృద్ధులకు చాలా ఉపయుక్తంగా ఉంది. ముఖ్యంగా దిగువ మధ్యతరగతి, పేదవర్గాల ప్రజల్లో మందులు, ఇతర అవసరాలకు పిల్లలపై ఆధారపడి ఉండే ఇబ్బంది తగ్గింది. అలాగే పిల్లలు కూడా తమ తల్లి లేక తండ్రుల విషయంలో పడే ఆర్థిక ఇబ్బందులు, మానసిక వేదన కొంతవరకూ తగ్గించాయి. ఈ పెంచిన పెన్షన్లు అయితే ఒకటో తారీఖు లేదా రెండో తారీఖుకల్లా పెన్షన్లు తీసుకోవాలి. లేదంటే తరువాత ఇవ్వరు. అనే నిబంధనతో ఇబ్బందులు కలుగుతున్నాయి. రెండో తారీఖు కల్లా పెన్షన్ తీసుకోలేకపోతే పెన్షన్లు నిలిపి వేస్తారనే ప్రచారం భయపెడుతోంది.

-వీరుభొట్ల పేరయ్య శాస్త్రి, విజయవాడ

## కడుపు తరుక్కుపోతుంది

**విద్యాసంస్థల్లో** జరుగుతున్న పలు సంఘటనలతో కడుపు తరుక్కుపోతుంది. నూజివీడు ట్రిపుల్ ఐటి కళాశాలలో అపరిశుభ్రత, నాసిరకం ఆహారం కారణంగా వందలాది విద్యార్థులు వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి జ్వరంతో ఆస్పత్రుల బాటపట్టడం, ఇటువంటి కారణాలతోనే ఏలేశ్వరం బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులను కూడా వైద్యశాలలో చేర్పించాల్సి రావడంకలిచివేస్తుంది. ప్రభుత్వపాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న భోజనం కూడా అంతంత మాత్రంగానే ఉంటుంది. విధి లేని పరిస్థితుల్లో బడిలో భోజనం చేస్తున్నారు. అన్నివిద్యాసంస్థల్లో నాణ్యమైన భోజనం అందేలా చూడడం ప్రభుత్వ బాధ్యత.

-చల్లా ఉమాదేవి, కలువాయి, నెల్లూరుజిల్లా

## మట్టి గణపతులను పూజించాలి

**గణేష్** ఉత్సవాలు ప్రారంభం అవుతున్న సందర్భంగా ప్రజలందరు కాలుష్యాన్ని దృష్టిలో పెట్టుకుని సాధ్యమైనంత వరకు మట్టి వినాయకులను పూజించాలని సూచిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రభుత్వ కార్యాలయాల్లో మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం మట్టి గణపతుల ప్రతిమలను పంపిణీ చేయాలి. పర్యావరణ ప్రేమికులు స్వచ్ఛంద సంస్థల వారు అక్కడక్కడ మట్టి గణపతులను పంచుతున్నారు. పర్యావరణ పరిరక్షణ దృష్టిలో పెట్టుకుని ప్రజలందరు మట్టి విగ్రహాలను పూజించాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్‌జిల్లా

## వర్షాలతో అతలాకుతలమవుతున్న నగరాలు

**అత్యధికంగా** కురుస్తున్న వర్షాలకు పొంగిపొర్లుతున్న నదులు, వాగులు, వంకలు వల్ల రెండు తెలుగురాష్ట్రాలు అతలాకుతలం అయిపోతున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ నగరం అధిక వానల వల్ల పల్లపు ప్రాంతాల్లో నివాసాలు ఉన్నవారి ఇండ్లలోకి వరదనీరే కాక నీటిలో కొట్టుకు వచ్చేపాములు ఇతర విషపురుగులు ప్రవేశించి ఎక్కడో మూలకు చేరి కనబడకుండా భయాన్ని కలుగచేస్తున్నాయి. ప్రభుత్వం హైడ్రా మీద పెడుతున్న అమిత శ్రద్ధ డ్రైనేజీ మీదకు కూడా మళ్లిస్తె బాగుంటుంది. వర్షం కురిసిన తరువాత క్షణాలలో డ్రైనేజీ పైపుల ద్వారా నీరు సురక్షిత ప్రాంతాలకుతరలించే విధంగా ఏర్పాటుచేయాలి. మరొక ముఖ్య విషయమేమిటంటే ట్రాఫిక్ సమస్య. పది కిలోమీటర్ల దూరానికి కారులో గంటన్నర టైమ్ పడుతోంది. ఈ రెండు ప్రధాన సమస్యల మీద స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలి.

-ఎస్.రామలక్ష్మి, సికింద్రాబాదు

## నీటిపారుదల వ్యవస్థను మెరుగుపరచాలి

**నిజానికి** తెలంగాణ ఆర్థిక సంస్కరణలు మూలంగా చాలా వరకు నష్టపోయింది వ్యవసాయ రంగం తీరుతెన్నులు చూస్తే నిజాం కాలం నాటికే తెలంగాణలో 65వేల చెరువుల ద్వారా 250 నుండి 300 టిఎంసిల నీరు లభిస్తున్నాయి. ఇక్కడ ఒక విషయం గుర్తుంచుకోవాలి. తెలంగాణ ఆర్థిక వ్యవస్థ ఎంతటి ప్రాముఖ్యతను కలిగి ఉందో అర్థంఅవుతుంది. ఒక్క కరీంనగర్, ఖమ్మం, వరంగల్ బెల్ట్‌లోనే 65 శాతం చెరువులు ఉన్నాయి. దానికి వైవిధ్యంగా కాలువల ద్వారా కావొచ్చు, చెరువుల ద్వారా నీటిపారుదల కలిగిన భూమి మెదక్ రంగారెడ్డి జిల్లాల్లో ఒక శాతం మాత్రమే ఉంది.

-భారత అవినాష్, జనగామ

# మరింత దూరమవుతున్న విదేశీ విద్య

ఐ.ప్రసాదరావు

సహజంగా మనదేశంలో చాలా మందికి విదేశాల్లో చదవాలని, అక్కడే ఉద్యోగ ఉపాధి అవకాశాలు సాధించాలని, స్థిరపడిపోవాలని ఆకాంక్ష గత దశాబ్దాల కాలంగా కొనసాగుతున్నది. గతంలో ధనికులు భూస్వాములు సమాజంలో అగ్రభాగాన ఉన్నవారు మాత్రమే విదేశాలకు వెళ్లి చదివేవారు. అయితే 1990 దశకం నుంచి సరళీకృత ఆర్థిక విధానాలు అమలు చేయడం, ప్రైవేట్ పాఠశాలలు, బ్యాంకులు కాలక్రమేణా దేశంలో అన్ని ప్రాంతాల్లో విస్తరించి ప్రజలకు అందుబాటులోకి రావడంతో సమాజంలో ముఖ్యంగా సామాన్య కుటుంబ సభ్యులు అందివచ్చిన అవకాశాలు సద్వినియోగం చేసుకుంటూ విదేశాలకు వెళ్లి చదవడానికి క్యూ కడుతున్నారు. అదే సమయంలో ప్రభుత్వాలు, బ్యాంకులు ఆర్థిక సహకారం అందించడం, మధ్యతరగతి ప్రజలు వ్యవసాయాన్ని వదిలి ఇతర రంగాల్లో ఉపాధి సాధించి తమ పిల్లల భవిష్యత్తుకోసం ముఖ్యంగా విద్యకోసం శ్రమిస్తూ ఇతర దేశాలకు పంపడానికి ముందుకు రావడంతో ముఖ్యంగా గత 2023లో సుమారు 13లక్షల మంది, ఈ 2024లో 13.25 లక్షల మంది విద్యార్థులు విదేశీ చదువుల కోసం వెళ్లడం జరిగింది. ఈవిదేశీ చదువులకు ముఖ్యంగా కెనడా, ఆస్ట్రేలియా, అమెరికా, బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్స్ వంటి దేశాలకు అత్యధికంగా వెళ్లుట జరుగుతుంది. దీంతో ఇటీవల కాలంలో ఆయా దేశాల్లో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఆయా దేశాలు ఇతర దేశాల నుంచి తమ తమ దేశాలకు వస్తున్న విద్యార్థుల రాకను కట్టడి చేయడానికి నూతన కఠిన నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది. దీంతో భారతీయ విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతున్నది. ముఖ్యంగా కెనడా, ఆస్ట్రేలియా అమెరికావంటి దేశాలు వీసా నిబంధనలు కఠినతరం చేస్తున్నారు. మినిమం బ్యాంకు బ్యాలెన్సు 16లక్షల రూపాయలపైబడి ఉండాలని నిర్దేశిస్తున్నాయి. ఇక బ్రిటన్ వంటి దేశాల్లో ఇండ్లకొరత వెంటాడుతున్నది. పి.జి కోర్సులు ప్రవేశానికి మెకాళ్లు అడ్డుపెడుతున్నాయి. ఇంటర్న్‌షిప్, ఖాళీ సమయాల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకుండా చేస్తుండటంతో చాలా ఇక్కట్లుపడుతున్నారు. చాలా శ్రమించి, బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకుని విదేశీ చదువుకు వెళ్లిన విద్యార్థులు తమ లోన్‌తిరిగి కట్టలేని పరిస్థితిలో ఉన్నారు. అక్కడ ఉండలేక, ఇక్కడికి రాలేక త్రిశంకు స్వర్గంలో వేలాడుతున్నారు. ఎన్నో ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో మనం ప్రభుత్వాలు కూడా ఆయా దేశాల ప్రభుత్వాలతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కారం చేయాలి. అదే సందర్భంలో మన దేశంలో విద్యావ్యవస్థను బలోపేతం చేయాలి. విద్యారంగంలో మౌలిక సదుపాయాలు కల్పించాలి. ఖాళీ పోస్టుల భర్తీ చేయాలి. రిసెర్చ్‌అండ్ డెవలప్‌మెంట్‌కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. పరిశ్రమలు ఏర్పాటుచేయాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. ముఖ్యంగా తల్లిదండ్రులు కూడా విదేశీమోజు తగ్గించుకోవాలి. ప్రాంతీయ అసమానతల కారణంగానే ఇటీవల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలుగా విడిపోయిన విషయం మరువరాదు. ఇదేపరిస్థితి దేశంలోనూ, ఇతర దేశాల్లోనూ ప్రాంతీయ అసమానతలు, వివక్షతలు ఏర్పడి వివిధ సమస్యలకు కారణం అవుతుందని ఇకనైనా గ్రహించాలి. అందుచేతనే అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలి. ముఖ్యంగా మనదేశంలో ప్రభుత్వాలు అందరికీ నాణ్యమైన విద్య, వైద్యం సమానంగా అందించాలి. సేవా, ఫార్మా, మౌలిక సదుపాయాలు మరింతవిస్తరించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయాప్రాంతాల ప్రజల అవసరతలకు అనుగుణంగా విద్య, వైద్యం ఉద్యోగఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారానే ఇటు కుటుంబీకులు, అటు దేశంసుస్థిర అభివృద్ధి సాధిస్తుందని గ్రహించాలి. కేవలం ఉచిత పథకాలు, రాయితీలు, సంక్షేమ పథకాలు దేశ ప్రజలకు ఏమాత్రం శాశ్వత భద్రత చేకూర్చలేవు అని ఇకనైనా గ్రహించాలి. •

# ప్రపంచాన్ని మార్చేది డిజిటల్ సాంకేతికతే!

డి.జె మోహన రావు

డిజిటలైజేషన్ మన ప్రపంచాన్ని మారుస్తోంది. స్థిరమైన అభివృద్ధిని వేగవంతం చేయడానికి అపూర్వమైన అవకాశాలను అందిస్తోంది. మొబైల్ పరికరాలు, సేవలు, కృత్రిమ మేధస్సు వంటి డిజిటల్ సాంకేతికతలు ఐక్యరాజ్య సమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను ముందుకు తీసుకువెళ్లడంలో కీలకపాత్ర పోషిస్తాయి. వీటి సాధన కోసం 2030 గడువు సమీపిస్తున్నందున ప్రపంచ సమస్యలను పరిష్కరించడానికి డిజిటల్ ఆవిష్కరణలో యువకుల పాత్ర చాలా అవసరం. మొబైల్ పరికరాలు, సేవలు, కృత్రిమ మేధస్సు వంటి డిజిటల్ సాంకేతికతలు సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ ముందుకు తీసుకెళ్లడంలో కీలకపాత్ర పోషిస్తాయి. యువత కొత్త సాంకేతికతలను స్వీకరించడంలో, ఆవిష్కరింపచేయడంలో ముందంజలో ఉంటారు. ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ ట్రెండ్‌లను రూపొందించే వినియోగదారులు, డెవలపర్‌లుగా అతిపెద్ద జనాభాను ఏర్పరుస్తారు. మొబైల్ పరికరాలు, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు వంటి సాంకేతికతలు, కృత్రిమేధస్సు వంటి అభివృద్ధి చెందుతున్న ఆవిష్కరణలు పురోగతిలో కీలకపాత్ర పోషిస్తాయి. కృత్రిమ మేధస్సు వంటి అభివృద్ధి చెందుతున్న ఆవిష్కరణలు పురోగతిలో కీలకపాత్ర పోషిస్తాయి. 2030గడువు సమీపిస్తున్నందున ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి సాంకేతిక పరివర్తన శక్తినిపెంచడంలో యువత ముఖ్యమైన జనాభా సమూహం. ప్రపంచవ్యాప్తంగా 2022లో 15 నుండి 24 యేళ్ల మధ్య వయస్సున్న వారిలో 75శాతం మంది ఇంటర్నెట్‌ని ఉపయోగిస్తున్నారు. తరాల అంతరం తగ్గుతుందనే పాయింట్లుగా ఉంది. ప్రపంచంలోని అన్ని ప్రాంతాలలో ఈ వయస్సు ఉన్న వ్యక్తులు పెద్దవారు లేదా అంతకంటే తక్కువ వయస్సుగల వ్యక్తుల కంటే ఎక్కువగా కనెక్ట్ అయ్యారు. సాపేక్షపరంగా అతిపెద్ద అంతరం తక్కువ ఆదాయం ఆర్థిక వ్యవస్థలలో గమనించబడింది. ఇక్కడ 39 శాతం మంది యువకులు ఇంటర్నెట్ ఉపయోగిస్తున్నారు. మిగిలిన జనాభాలో 23శాతం మాత్రమే ఉన్నారు. ఇతర వయోవర్గాల కంటే ఎక్కువ రేటుతో, డిజిటల్ స్వీకరణ ఆవిష్కరణలో యువత అగ్రగామిగా ఉన్నారు. ఐక్యరాజ్యసమితి వరల్డ్ పాపులేషన్ ప్రాస్పెక్ట్స్ డేటా ప్రకారం భూమిపై 808 కోట్ల మంది నివసిస్తున్నారు. గత సంవత్సరం నుండి ప్రపంచ జనాభా 7.4 కోట్లు పెరిగింది.




ఇది సంవత్సరానికి 0.9 శాతం వృద్ధికి సమానం. 2024 ప్రారంభంలో మొబైల్ ఫోన్ వినియోగదారుల సంఖ్య 561 కోట్లకు చేరుకుంది. జిఎస్ఎంఎ ఇంటెలిజెన్స్ నుండి వచ్చిన తాజా డేటా ఇప్పుడు ప్రపంచ మొత్తం జనాభాలో 69.4 శాతం మంది మొబైల్ పరికరాన్ని ఉపయోగిస్తున్నారని వెల్లడిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా మొత్తం 13.8కోట్లు గతయేడాది కంటే పెరిగారు. ఇప్పుడు భూమిపై ఉన్న మొత్తం వ్యక్తులలో 66శాతం కంటే ఎక్కువమంది ఇంటర్నెట్‌ని ఉపయోగిస్తున్నారు. తాజా డేటాతో ప్రపంచవ్యాప్తంగా మొత్తం వినియోగదారుల సంఖ్య 535కోట్లుగా ఉంది. ఇంటర్నెట్ వినియోగదారులు గత 12నెలల్లో 1.8శాతం పెరిగారు. 2023 ప్రారంభం నుండి 9.7కోట్ల కొత్త వినియోగదారులు చేరారు. కెపియోస్ విశ్లేషణ ప్రకారం క్రియాశీల సోషల్ మీడియా వినియోగదారు గుర్తింపులు 500 కోట్ల మార్కును అధిగమించాయి. తాజా వినియోగదారుల సంఖ్య ప్రపంచ జనాభాలో62.3 శాతానికి సమానం. అయినప్పటికీ అసమానతలు కొనసాగుతున్నాయి. ప్రత్యేకించి తక్కువ ఆదాయ దేశాలలో యువతుల మధ్య మగవారితో పోలిస్తే తరచుగా ఇంటర్నెట్, డిజిటల్ నైపుణ్యాలకు తక్కువ అందుబాటులో ఉంది. రాజకీయ సంక్షోభం, ఆర్థిక మందగమనం, పెరుగుతున్న అసమానతలు, అధ్వాన్నంగా పర్యావరణ సంక్షోభం ఎందుర్కొంటున్న ప్రపంచంలో 2030నాటికి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడం ప్రపంచవ్యాప్తంగా ప్రమాదంలోఉంది. పెరుగుతున్న సంఘర్షణలతో కూడిన వాతావరణ మార్పుల పెరుగుతున్న ప్రభావాలు, స్థిరమైన అభివృద్ధిని సాధించడంలో పురోగతిని తిప్పికొట్టగల భయంకరమైన పోకడలకు దోహదం చేస్తున్నాయి. ఆశ్చర్యకరంగా 72 దేశాలలో 30.9కోట్ల మంది ప్రజలు దీర్ఘకాలిక ఆకలిని ఎదుర్కొంటున్నారు. అయితే 220 కోట్ల మందికి సురక్షితమైన నీరు అందుబాటులో లేదు. మే 2024లో బలవంతపు స్థానభ్రంశం 120 మిలియన్లకు పెరిగిందని ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. పేదరికాన్ని నిర్మూలించడానికి, ఆకలిని అంతం చేయడానికి, వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి, శాంతియుత, సమ్మిళిత సమాజాలను ప్రోత్సహించడానికి ప్రపంచ భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి ఇప్పుడు చర్య తీసుకోవాలి. సంఘర్షణలు, వాతావరణ మార్పుల నుండి పేదరికం, ఆకలికి అత్యంత తీవ్రమైన అంతరాయాలను నివారించడానికి గతంలో కంటే ఇప్పుడు వేగవంతమైన చర్య అవసరం. పరస్పర సంఘీభావం అంతర్జాతీయ సహకారానికి మన నిబద్ధతను పునరుద్ధరించు కోవాలి. ఈ సవాళ్లను పరిష్కరించడానికి వినూత్న పరిష్కారాలను కొనుగొనడానికి ప్రభుత్వాలు ,ప్రైవేట్ రంగం, పౌర సమాజం కలిసి పనిచేయాలి. •

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

## గిరిజన సంక్షేమ హాస్టల్స్ పురోగతికి
# చర్యలు చేపడతాం : మంత్రి సంధ్యారాణి

**తెనాలి, సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త :** అల్పపీడనం కారణంగా పట్టణంలోని గిరిజన సంక్షేమశాఖ గురుకుల బాలికల పాఠశాల వర్షపు నీటి ముంపుకు గురి కావడంతో హాస్టల్‌లోని విద్యార్థినులందిరినీ తక్షణమే మున్సిపల్ స్కూల్‌కు వారి ఇబ్బందులను మంత్రి సంధ్యా రాణి దృష్టికి తీసుకువెళ్ళారు. వాస్తవ పరిస్థితులను తెలుసుకున్న మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ గతంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఔటింగ్ సోర్సింగ్ టీచర్ల వేతనాలు



తరలించిన నేపథ్యంలో సోమవారం సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి గురుకుల పాఠశాల విద్యార్థినులను పరామర్శించారు. గురుకుల పాఠశాల నిర్వహణ వాస్తవ పరిస్థితులను తెలుసుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో గురకుల పాఠశాలలో ఆ శాఖకు సంబంధించిన నిధులు పక్కదారి పట్టడంతో పాఠశాల అభివృద్ధికి ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం తద్వారా వర్షాలకు విద్యార్థులకు ఇబ్బందులు ఎదురయ్యాంని గుర్తించారు. గురుకుల పాఠశాల పురోభివృద్ధికి ప్రభుత్వ పరంగా తగు చర్యలు చేపడతామని మంత్రి సంధ్యారాణి పేర్కొన్నారు. ఇదే సందర్భంలో ఔట్‌సోర్సింగ్ టీచర్లు తమ వేతనాలు పెంచాలని పెంచడం జరిగింద న్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1700మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారని, ఔటింగ్ సోర్సింగ్ టీచర్లకు వారికి ఉన్న క్వాలిఫికేషన్ ఆధారంగా రూ.10,500నుండి రూ.18000వేల వరకు వేతనం వస్తుందని, అయితే పిఆర్‌సి ప్రకారంరూ.27,000వేలనుండి రూ.30, 000 వేతనాలు పెంచాలని వారి సమస్యలను మంత్రి దృష్టికి తీసుకు వెళ్ళారు. సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ తామని తగు విధంగా న్యాయం జరిగేలా చూస్తామ న్నారు. మంత్రి వెంట మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, మున్సిపల్ కమీషనర్ బి.శేషన్న, వివిధ విభాగాల అధికారులు, పార్టీ శ్రేణులు ఉన్నారు.

## లంక గ్రామాల్లోకి భారీగా వరదనీరు

**తుళ్లూరు, సెప్టెంబర్2, ప్రభాతవార్తః** కృష్ణా నదికి వరద నీరు పోటెత్తడంతో తుళ్లూరు మండల పరిధిలోని లంక గ్రామాలు పూర్తిగా నీటమునిగాయి. సోమవారం తెల్లవారుజామునుంచి అధికారులు, మంత్రులు ప్రమాదకరంగా ఉన్న ప్రాంతాలను పరిశీలించి ముంపు ప్రాంతంలో ఉన్న వారిని పునరావాస కేంద్రాలకు తరలించారు. వెంకటపాలెం శివారులో మంతెన సత్యనారాయణ వృద్ధాశ్రమం వద్ద కరకట్ట లీకు అవుతుండడంతో అధికారులు మరమ్మత్తులు చేసేందుకు తీవ్రంగా శ్రమించినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. హరిశ్చంద్రపురం గ్రామంలోకి వరదనీరు చేరుకోవడంతో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. రాయపూడి, లింగాయపాలెం గ్రాముల పరిధిలో కరకట్టకు అడుగు దూరంలో నది నీరు ప్రవహిస్తూ ప్రమాదకరంగా ఉంది. వరద నీరు మరింత పెరిగే అవకాశం ఉందని ప్రభుత్వ యంత్రాంగం హెచ్చరిస్తుండడంతో కరకట్ట సమీప గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనలో ఉన్నారు. మంత్రి నిమ్మల రామానాయుడు, సీఆర్‌డీఏ కమిషన్ కాటమనేని భాస్కర్, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, తుళ్లూరు మండల అధికారులు ముంపు గ్రామాల్లో పర్యటించారు.

గుంటూరు వార్త





## ఉధృతంగా ప్రవహిస్తున్న చంద్రవంక

మాచర్ల, సెప్టెంబరు 2 ప్రభాతవార్తః నాలుగు రోజులుగా కురిసిన వర్షాలకు పట్టణంలోని చంద్రవంక ఉధృతంగా ప్రవహించింది. గత 17 యేళ్లుగా ఇంతటి ఉధృతి చూడలేదని ప్రజలు అంటున్నారు. బ్రిడ్జి కింద నుంచి ప్రవహిస్తున్న చంద్రవంకను చూసేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు.



పెదపర్తిపాలెం వద్ద నీట మునిగిన అరటితోట



కొల్లిపర సమీపంలో నీటిలో తేలియాడుతున్న కందతోట

# డెల్టాలో పంటలు కృష్ణార్పణం

**కొల్లిపర, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** కృష్ణానది ఉగ్రరూపం దాల్చింది. దీంతో లంక గ్రామాల్లో వాణిజ్య పంటలు మునక..రోడ్లకు గండ్లు..నది అంచున ఉన్న గృహాల్లోకి నీరు..ఇళ్ళు వదిలి పునరావాస కేంద్రాల్లో లంకవాసులు తలదాచుకోవటం. ఇదంతా గత సోమవారం ఉదయం నుండి సాయంత్రం వరకు కృష్ణానది పరివాహక ప్రాంతాల్లోని లంక గ్రామాల్లో చోటు చేసుచేసుకున్న సంఘటనలు.ఎగువన కురిసిన భారీ వర్షాలకు జలాశయాలన్నీ నిండటంతో ఆ నీటిని దిగువకు వదలటంతో లంక గ్రామాలు చుట్టూ నీరు చుట్టు ముట్టింది..దీంతో దుగ్గిరాల, కొల్లిపర, కొల్లూరు పరిధిలోని లంక భూముల్లోకి అధికంగా నీరు చేరింది. పసుపు, కంద,కూరగాయ పంటలు పూర్తిగా నీట మునిగాయి..అరటితోట తలలు మాత్రమే కనిపిస్తున్నాయి.రైతులు తండోప తండాలుగా వచ్చి సాగు చేసిన పంటలు నీట మునగటం చూసి కన్నీరుమున్నీరు అవుతున్నారు. పసుపు తోటలు అయితే వేరు కుళ్ళిపోయి పనికిరా కుండా పోతాయని తీవ్ర నష్టం వాటిల్లు తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేసారు. కంద,అరటి తోటలు కూడా పండెత్తి పోతాయంటున్నారు.కూరగాయలు పరిస్థితి చూస్తే పూర్తి నష్టం వాటిల్లుతుందని రైతులు తెలిపారు.గత రెండు రోజులుగా ఏ రోజు కారోజు,వరద నీరు తగ్గుతుందేమోనని ఆశించిన రైతులకు నిరాశే ఎదురౌతుంది. సోమవారం సాయంత్రం వరకు కూడా వరద ఉధృతి పెరగటంతో అన్నదాతలకు కంటి మీద కునుకులేకుండా చేస్తుంది. అత్తలూరివారి పాలెం,వల్లభాపురం, మున్నంగి, కొల్లిపర, హనుమాన్‌పాలెం, అన్నవరం గ్రామాల కరకట్ట దిగువ భూముల్లో వాణిజ్య పంటలు నష్ట పోయారు..అదే బొమ్మువానిపాలెం, కొత్తూరు లంక,అన్నవరం లంక గ్రామాల చుట్టూ పంట పొలాల్లో వాణిజ్య పంటలు గత 2 రోజులుగా నీట నానుతున్నాయి. తహశీల్దార్ గుమ్మడి సిద్ధార్ధ,ఎంపిడిఓ విజయలక్ష్మి, ఈవోపిఆర్‌డి పూర్ణశంకం రావులు వరద తీవ్రతను ఎప్పటి కప్పుడు పరిశీలిస్తున్నారు. ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు నిరంతరం పనిచేస్తు న్నారు.ఆ మూడు గ్రామాల ప్రజలను హనుమాన్‌పాలెం ప్రాధమిక పాఠశాలలో ఏర్పటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించారు. నదిలోకి ఎవరూ వెళ్ళకుండా తగిన జాగ్రత్తలు తీసుకు న్నారు.పునరావాస కేంద్రాలలో ప్రజలకు త్రాగునీరు,ఆహారం అందిస్తున్నారు. బొమ్ముువానిపాలెంలో నిల్వ పెట్టిన మొక్కజొన్నలను పడవ ద్వారా మెరక ప్రదేశానికి తరలించారు.








## ఎలాంటి ప్రాణహాని జరగకుండా చర్యలు తీసుకుంటాం : మంత్రి గొట్టిపాటి

**కొల్లూరు, సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త) :** ఎలాంటి ప్రాణహాని జరగడానికి వీలు లేదని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవివకుమార్ తెలిపారు. కొల్లూరు మండలంలోని కొల్లూరు లాక్ వద్దకు మంత్రి సోమవారం చేరుకున్నారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవివకుమార్, జిల్లా కలెక్టర్ జి.వెంకట మురళీ, ఎస్పీ తుషార్ దూడి, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్, మాజీ మంత్రి, వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనందబాబు, బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, కొల్లూరు లాక్‌ల వద్దకు చేరుకుని వరద పరిస్థితిని పరిశీలించారు. కృష్ణానది వరద ఉధృతి పెరుగుతుండడంతో ఎన్ని గ్రామాలు జలదిగ్బంధంలోకి వెళ్ళాయనే అంశాలపై అధికారులతో చర్చించారు. జల వనరుల శాఖ డ్రైనేజి, ఇంజనీర్ల నుండి వివరాలు అడిగి



తెలుసుకున్నారు. కృష్ణానది పరివాహక ప్రాంతాలకు సంబంధించిన మ్యాప్‌లను పరిశీలించారు. వరద నీరు పెరుగుతుండంతో ముందుగా జిల్లా కలెక్టర్, ఎస్పీలు డ్రోన్ ఎగురవేసి వరద పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. తదుపరి లాక్‌ల వద్ద నుంచి నిత్యావసర వస్తువులు తరలిస్తున్న బోట్లను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ వరద ముంపు గ్రామాల వద్దనే జిల్లా యంత్రాంగం ఉండి సహాయక చర్యలు చేపట్టిందని మంత్రి రవికుమార్ చెప్పారు. ఎలాంటి ప్రాణహాని జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఉదయం 11గంటల సమయానికి 11.50క్యూసెక్కుల నీరు వస్తున్నందున 20ఆవాస ప్రాంతాలు జలదిగ్బందంలో చిక్కుకున్నాయన్నారు. ఎలాంటి ప్రమాదం జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించామన్నారు. రెండు విద్యుత్ సబ్ స్టేషన్లు పూర్తిగా నీట మునగడంతో విద్యుత్ నిలిచిపోయిందన్నారు. జలదిగ్బందంలో ఉన్న గ్రామాల ప్రజల కొరకు జనరేటర్లు ఏర్పాటు చేశామన్నారు. 2009వ సంవత్సరంలో 10లక్షల క్యూసెక్కుల వరద నీరు విడుదలతో అపార నష్టం వాటిల్లిందన్నారు. ప్రస్తుతం అంతకంటే అధికంగా వరద నీరు వస్తుందన్నారు. కరకట్టలు బలోపేతం లేక ఇలాంటి పరిస్థితి ఏర్పడిందన్నారు. గత ఐదేళ్ళుగా నిర్లక్ష్యానికి వాగులు, పూడికతీత లేక పొలాల్లోకి వరద నీరు చేరుతుందన్నారు. వేలాది ఎకరాలలోకి వరద నీరు ప్రతి ఏటా రైతులు నష్టపోతున్నారని చెప్పారు. వరద తగ్గిన తదుపరి పంటల నష్టం అంచనాలపై సర్వే నిర్వహిస్తామని చెప్పారు. రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ముంపు గ్రామాలలోని బాధితులకు కంటికి రెప్పలా చూసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళీ తెలిపారు. 15గ్రామాలలోని 20 ఆవాస ప్రాంతాలలో 7,134కుటుంబాలు జీవితం సాగిస్తున్నామన్నారు. వృద్ధులు, గర్భిణీలు, చిన్నారులు, బాలింతలు, ఐదు వేల మందిని పునరావాస కేంద్రాలకు తరలించామన్నారు. గ్రామాలు జలదిగ్బంధంలో ఉండడంతో 12,943మంది లంక గ్రామాలలోనే సురక్షితంగా ఉన్నారన్నారు. అరవింద వారధి వద్ద కృష్ణానది కట్ట తెగిపోవడంతో వరద నీరు గ్రామాలను చుట్టుముట్టాయన్నారు. జనరేటర్ల ద్వారా ఫ్లెడ్ లైట్లు ఏర్పాటు చేశామన్నారు. 40బోట్లు సహాయక చర్యల కోసం నడుపుతున్నామన్నారు. వెజ్ బిర్యానీ, శుద్ధి జలాన్ని ప్రజలకు అందిస్తున్నామన్నారు. జలదిగ్బంధంలో ఉన్న గ్రామాల నుంచి ప్రజలెవరూ బయటకు రాకూడాదని ఆదేశించామన్నారు. ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయన్నారు. 10 లంక గ్రామాలలోని గృహాలలోకి నీరు వచ్చేశాయన్నారు. దోనేపూడి వద్ద కరకట్ట బలహీనంగా ఉండటంతో బలోపేతం చేస్తున్నామన్నారు. ఎలాంటి రెస్క్యూచేసైనా ప్రజలకు నష్టం జరగకుండా చూస్తామన్నారు. ప్రతి నివాస ప్రాంతంలో 25మంది అధికారులు, పోలీసులు అక్కడే ఉండి గ్రామం వెలుపలకి రాకుండా చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. జలదిగ్బంధంలో ఉన్న గ్రామస్తులకు భోజనం, అల్పాహారం, శుద్ధి జలం అదే మధ్యాహ్నం రాత్రి అందిస్తున్నామని బాపట్ల పార్లమెంటు సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ తెలిపారు. అన్ని సహాయక చర్యలు యంత్రాంగం తీసుకుంటుందన్నారు. ఎలాంటి సమస్యలు రాకుండా కలెక్టర్ పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. వరద నీటిలో చిక్కుకున్న గ్రామాలలోని వారికి అన్ని సౌకర్యాలు అందుతున్నాయని వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనందబాబు తెలిపారు. నిత్యావసర సరుకులు అందిస్తున్నామని, సంరక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు



వివరించారు. గ్రామాలలో ఉన్న వారికి అన్ని సహాయక చర్యలు చేపట్టామన్నారు. లంక గ్రామాలలోకి ఎవరు వెళ్ళకుండా పోలీస్‌లు పహారా కాస్తున్నారని జిల్లా ఎస్పీ తుషార్ దూడి చెప్పారు. ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు ఆర్డీవోలు, కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూధన ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నూతన టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి

- -పద్మభూషణ్ సేనాపతి క్రిస్ గోపాలక్రిష్ణన్
- -ఘనంగా ఏపి ఎస్ఆర్ఎం 4వ స్నాతకోత్సవం
- -1018మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రధానం
- -18మంది విద్యార్థులకు బంగారు పతకాలు

**మంగళగిరి,సెప్టెంబర్ 2,ప్రభాతవార్త :** ఇంజినీరింగ్ విద్యార్థులు ఎప్పటికప్పుడు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అంది పుచ్చుకొని దేశాభివృద్ధి కి తోడ్పాటును అందించాలని పద్మభూషణ్ సేనాపతి క్రిస్ గోపాలక్రిష్ణన్ పిలుపునిచ్చారు. రాబోయే 30ఏళ్ళలో భారత్ ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలుస్తుందనీ,నేటి తరం విద్యార్థుల



భాగస్వామ్యం కోసం ప్రపంచం ఎదురు చూస్తుందని ఆయన అన్నారు.సోమవారం మధ్యాహ్నం ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ 4వ స్నాతకోత్సవం వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ అరోరా అధ్యక్షతన ఘనంగా జరిగింది.కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన గోపాలక్రిష్ణన్ డిగ్రీలు అందుకున్న విద్యార్థులకు పలు ఆచరణాత్మక సూచనలు చేశారు.గౌరవాతిధిగా హాజరైన స్విగ్గీ కంపెనీ సీఈవో రోహిత్‌కుమార్ మాట్లాడుతూ,సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు తమకున్న ప్రతిభకు పదును పెట్టాలని సూచించారు.వర్సిటీ వ్యవస్థాపక చాన్సలర్ డాక్టర్ టిఆర్ పారివేందర్ మాట్లాడుతూ,మానవ జీవితం సవాళ్ళతో ముడిపడి ఉంటుందనీ,ఒకో క్క సమస్యను పరిష్కరించుకుంటూ విజయ శిఖరాలను చేరుకోవాల్సి ఉంటుందన్నారు.వర్సిటీ కులపతి డాక్టర్ పి.సత్యనారాయణన్ మాట్లాడుతూ పట్టభద్రులుగా పట్టాలు పొందడం విద్యార్థులకు మరిచిపోలేని మైలురాయి వంటిదన్నారు.వర్సిటీ అభివృద్ధికి సహకారం అందిస్తున్న ప్రతి ఒక్కరికి డాక్టర్ సత్యనారాయణన్ ధన్యవాదాలు తెలిపారు.

**-1018మందికి డిగ్రీలు ప్రధానం**

4వ స్నాతకోత్సవం సందర్భంగా యూనివర్సిటీ మొత్తం 1018 మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రధానం చేసింది.ముఖ్యఅతిధి సేవాపతి క్రిస్ గోపాలక్రిష్ణన్,స్విగ్గి సీఈవో రోహిత్‌కుమార్,వర్సిటీ చాన్సలర్ సత్యనారాయణన్ లు ఈ పతకాలను విద్యార్థులకు అందించి ప్రశంసించారు.ప్రతిభ కనబరిచిన 28మంది విద్యార్థులు బంగారు, వెంట, కాంస్య పతకాలు అందుకున్నారు.అకడమిక్ డీన్ డాక్టర్ కల్లూరి వినాయక్ ఆధ్వర్యంలో 18మంది విద్యార్థులకు బంగారు పతకాలు,5గురికి వెండి,5గురికి కాంస్య పతకాలు ప్రధానం చేశారు.అదేవిధంగా 24మంది పిహెచ్ విద్యార్థులు,మరో



26మంది ఎంటెక్ విద్యార్థులు,835మంది ఇంజినీరింగ్,11మంది సైన్సెస్,60మంది ఎంబిఏ,29మంది బిబిఏ,3బికాం చదువులు పూర్తి చేసుకొని డిగ్రీలు అందుకున్నారు.వీరితోపాటు ఈశ్వరీ స్కూల్ ఆఫ్ లిబరల్ ఆర్ట్స్ నుంచి 30మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేశారు.

అనంతరం అతిధులను డాక్టర్ టిఆర్ పారివేందర్,డాక్టర్ సత్యనారాయణన్,మనోజ్ అరోరా లు ఘనంగా సత్కరించారు. ఇద్దరికీ జ్ఞాపికలను ప్రధానం చేశారు.కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్‌కుమార్,డీన్లు డాక్టర్ వినాయక్,ప్రొఫెసర్లు విష్ణుపథ్,ప్రొఫెసర్ సివి టామి,డాక్టర్ భరద్వాజ్,డైరెక్టర్లు అనూప్‌సింగ్,రేవతీ బాలకృష్ణన్,పంకజ్ రాయ్ ఫెర్నాండేజ్,సీఎఫ్ఎవో సుమ,అరుంధతీ పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో దారుణం

**సత్తెనపల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** కాన్పు కోసం వచ్చిన మహిళకు డాక్టర్ లేకుండానే నర్సు, స్వీపర్ కాన్పు చేసిన వైనం సోమవారం పట్టణంలో వెలుగు చూసింది. పట్టణంలోని సంజన సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌లో ఈ సంఘటన జరిగినట్లు బాధితులు షేక్.యాస్మీన్ సుల్తానా తెలిపారు. పుట్టిన మగబిడ్డ పరిస్థితి విషమంగా ఉండటంతో గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించడం జరిగిందన్నారు. అయితే పుట్టిన బిడ్డ అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందినట్లు బాధితులు తెలిపారు. అర్హత లేని వారు వైద్యం చేయడం వలనే తమ బిడ్డ మృతి చెందిందని



బాధితురాలి బంధువులు హాస్పటల్ ఎదుట ఆందోళన చేపట్టారు. అంతేగాక ఆరోగ్యశ్రీ పేమెంట్ కోసం బ్రతికి ఉన్న వేరొక శిశువుతో కలిపి బాలింత ఫోటోను హాస్పటల్ యాజమాన్యం తీయించిందని బాధితులు తెలిపారు. ఆసుపత్రి యాజమాన్యం నిర్లక్ష్యం వలన బిడ్డ చనిపోతే డబ్బు కోసం ఇటువంటి డ్రామాలను యాజమాన్యం ఆడుతుందని వారు విమర్శించారు. శిశువు మృతదేహంతో పోలీస్‌స్టేషన్ ఎదుట బాధితురాలితో పాటు వారి బంధువులు ఆందోళన చేశారు.

# పొన్నూరులో తగ్గని వరద ఉధృతి

- -రోజు రోజుకు పెరుగుతున్న వరద ఉధృతి
- -50 ఇళ్ళకుపైగా నీటి మునిగాయి
- -200మందిని పునరావాస కేంద్రానికి తరలింపు
- -కాలనీలో పర్యటించి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే
- -ప్రతి ఒక్కరిని ప్రభుత్వం ఆదుకొంటుందని భరోసా
- -దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న మునిసిపల్ కమిషనర్

**పొన్నూరు, సెప్టెంబరు 2,ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీఢనం కారణంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు డీవీసి కాలనీ నీట మునిగింది. వర్షాలు తగ్గుముఖం పట్టినప్పటికీ వరద ఉధృతి మాత్రం రోజు రోజుకు పెరుగుతుంది. కాలనీకి ఆనుకొని మురుగు తుంగభద్ర డ్రెయిన్ ఉండడంతో పాటు డ్రెయిన్ కూడా తమ పరిధి దాటి ప్రవహిస్తోంది. డీవిసి కాలనీ సమీపంలో తుంగభద్ర డ్రెయిన్ నుంచి డీవిసి కాలనీలో వరద ఉధృతి ఎక్కువైంది. డ్రెయిన్‌కు ఒకచోట కట్ట బలహీన పడడంతో అధికారులు ఇసుక గోతాలతో కట్టను బలోపేతం చేశారు. ఆదివారం రెండు బజార్లకు మాత్రమే పరిమితమైన వరద మరో రెండు బజార్లను ముంచెత్తింది. సుమారు 50ఇళ్ళకు పైగా నీటిలో ఉన్నాయి. ఆ ఇండ్లలో ఉన్న సుమారు 200మందికిపైగా అక్కడే ఉన్న పునరావాస కేంద్రానికి తరలించి అధికారులు ఏర్పాట్లు చేశారు. మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు



దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. వరద ఉధృతి ఎక్కువ కావడంతో ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ హుటాహుటిన కాలనీకి వచ్చి ఏర్పాట్లను పరిశీలించారు. నీట మునిగిన ఇండ్లలోని వారిని పునరావాసకేంద్రంలో ఉండాలని, అధికారులు



పెరిగిన వరద ఉధృతితో జలమయం అయిన రోడు

మీకు అవసరమైన ఏర్పాట్లు చేస్తారని చెప్పారు. మోకాలు లోతు నీళ్ళ ఎమ్మెల్యే పర్యటించి నీట మునిగిన ప్రతి కుటుంబానికి ధైర్యం చెప్పారు. కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే నరేంద్ర అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే ధూళిపాళ్ళ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ 15ఏళ్ల తర్వాత అత్యధిక వర్షపాతం నమోదు కావడంతో ఇలాంటి పరిస్థితి ఏర్పడిందన్నారు. గత ఐదు సంవత్సరాల కాలంలో గత పాలకులు కాలనీని పట్టించుకోకపోవడంతో ఇక్కడి ప్రజలు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో వరద ప్రభావంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ప్రతిపక్ష సలహాలు, సూచనలు ఇవాల్సింది పోయి అసత్యారోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. విపత్కర పరిస్థితుల్లో పార్టీలకు అతీతంగా పనిచేయాల్సి ఉండగా ప్రతిపక్షం మొఖం చాటేసిందన్నారు. వరద ప్రభావంతో నష్టపోయిన బాధితులకు ప్రభుత్వ సాయం తప్పకుండా అందజేస్తావన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్వయంగా వరద ప్రభావిత ప్రాంతాలలో తిరుగుతూ వారికా అవసరమైన సహాయక చర్యలు చేస్తున్నారన్నారన్నారు. జగన్మోహన రెడ్డి లాగా ప్యాలెస్‌లో కూర్చోలేదన్నారు. ముంపుకు గురైన ప్రాంతాలలో తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే నరేంద్రకుమార్ వెంట నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులున్నారు.





పునరావాస కేంద్రంలో భోజనం చేస్తున్న బాధితులు

# చేబ్రోలులో 10వేల ఎకరాల్లో నీట మునిగిన వరిపైరు

-నీటి పాలైన ఉద్యానవన పంటలు
-గుంటూరు ఛానల్‌కు పలు చోట్ల గండ్లు
-ఆక్రమణకు గురైన కాలువలను యుద్ధప్రాదిపదికన తొలగింపు
-పాతరెడ్డిపాలెం ఎస్సీ కాలనీలో నీట మునిగిన గృహాలు
-మండలంలో పలు ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే నరేంద్రకుమార్

**చేబ్రోలు(పొన్నూరు), సెప్టెంబరు 2,ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల కురిసిన భారీ వర్షాలకు చేబ్రోలు మండలంలో భారీ నష్టం వాటిల్లింది. మండల పరిధిలోని విఎన్‌పాలెం, శేకూరు, సుద్దపల్లి, శలపాడు, వేజండ్ల, నారాకోడూరు, మంచాల గ్రామాల్లో పది వేల ఎకరాల్లో వరిపంట మునిగిపోయింది. 40రోజుల క్రితం వరి వెదసాగు చేపట్టారు. మూడడుగుల మేర



ఏపుగా వరి పెరిగింది. వేంజడ్ల, సుద్దపల్లి గ్రామాల మధ్య నల్లా డ్రెయిన్‌కు, గుంటూరు ఛానల్‌కు పలుచోట్ల గండ్లు పండడంతో ఆ నీళ్ళన్నీ పొలాల్లోకి వచ్చాయంటున్నారు. రెండు రోజుల్లో పొలాల్లోని నీరు బయటకు వెళ్ళపోతే పెద్ద ఎత్తున నష్టం వాటిల్లుతుందని రైతులు చెప్తున్నారు. నారాకోడూరులోని పొలాల్లో కూరగాయల పంటలన్నీ పూర్తిగా నీటిలో మునిగాయి. ఆరు ఎకరాల మేర దొండ పందిరులు కిందపడి నీటిలో ముంపుకు గురయ్యాయి. చేబ్రోలు–నారాకోడూరు గ్రామాల మధ్య వున్న మురుగు కాలువ ఆక్రమణలకు గురైంది. దీంతో కాలువల్లో ఉన్న ఆక్రమణలను ప్రొక్లెయిన్ సహాయంతో యుద్ధప్రాతిపదికన తొలగిస్తున్నారు. చేబ్రోలు పాతరెడ్డి పాలెంలో పరిధిలో అప్పాపురం కాలువ కట్టలు బలహీనంగా ఉండడంతో కాలువ పొంగి పాతరెడ్డిపాలెం ఎస్సీ కాలనీపై వరద పడింది. దీంతో 16ఇళ్ళు నీటిలో మునిగాయి. ఉద్యాన పంటలను జిల్లా ఉద్యానశాఖాధికారి రవీంద్రబాబు, మండల ఉద్యానశాఖాధికారి పీట ఉష పరిశీలించారు. రైతులకు పలు సూచనలు చేశారు. ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ నీట మునిగిన ప్రాంతాలను, పొలాలను సందర్శించి ప్రజలకు ధైర్యం చెప్పారు. ప్రెసిడెన్సీ పాఠశాల నిర్వాహకుడు వాసిరెడ్డి బన్‌బాబు నీట మునిగిన 16కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 25కిలోల





బియ్యాన్ని, అదేవిధంగా పాక్షికంగా దెబ్బతిన్న మూడు గృహాలకు ఒక్కక్కరికి రూ.5వేలు చొప్పున ఎమ్మెల్యే నరేంద్రకుమార్ చేతుల మీదుగా ఇప్పించారు. నరేంద్రకుమార్ మాట్లాడుతూ ఇలాంటి ఉపద్రవాన్ని ఇటీవల చూడలేదని, రైతులకు, ప్రజలకు భారీ ఎత్తున నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తుందని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట తహశీల్దార్ శ్రీనివాసశర్మ, ఎండిఓ బాబూరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# నిప్పులాంటి వ్యక్తి పవన : మాజీ ఎమ్మెల్యే మక్కెన

వినుకొండ, సెప్టెంబర్2, ప్రభాతవార్త: జనసేన అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు పట్టణంలో ఘనంగా జరిగాయి. జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి నిశ్శంకరావు శ్రీనివాసరావు మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎనార్టీ రోడ్డులోని సాయిబాబా దేవస్థానం నందు మొక్కలు నాటే కార్యక్రమం



చేపట్టారు. మున్సిపల్ కాంప్లెక్స్ నందు కేక్ కంటింగ్ చేసి పవన్‌కళ్యాణ్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెదేపా నాయకులు, మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు పాల్గొని మాట్లాడారు. పవన్‌కళ్యాణ్ నిప్పులాంటి వ్యక్తి అని ఉక్కు సంకల్పంతో అనుకున్నది సాధించగల ధీశాలి అని నేడు రాష్ట్రంలో ప్రజాకూటమి కొలువుదీరడం లో ముఖ్యభూమిక జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ పోషించారని ప్రశంసించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సుభాష్ చంద్రబోస్, తెదేపా పట్టణ అధ్యక్షులు ఆయూబ్ ఖాన్, పత్తి పూర్ణ, జనసేన నాయకులు నరసయ్య, ఎన్. అంకారావు, వి.అంకారావు, కె.సుబ్బారావు, వి. శ్రీను, బ్రహ్మం, వీర మహిళలు పాల్గొన్నారు.

నూజెండ్ల......మండలంలోని రవ్వారం గ్రామంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం జనసేనాని పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. నియోజకవర్గ జనసేన సమన్వయకర్త నాగశ్రీనురాయల్ నేతృత్వం లో పవన్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. వేలాది మంది అభిమానులు, జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. భారీ కేక్ కటింగ్ నిర్వహించి అభిమానులకు పంపిణీ చేశారు. మొక్కలు నాటే కార్యక్రమంతో పాటు పేదలకు అన్నదానం వంటి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నిబద్దత గల నేత పవన్‌కళ్యాణ్ నాయకత్వంలో జనసైనికులు మరింత ఉత్సాహంగా కార్యక్రమాల్లో పాల్గొని రాష్ట్రాభివృద్ధి లో భాగస్తులు కావాలని కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు పలువురు పేర్కొన్నారు.

# పట్టణంలో చురుగ్గా శానిటేషన్ పనులు

నరసరావుపేట, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : నరసరావుపేట పట్టణ, పరిసర ప్రాంతాల్లో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆధ్వర్యంలో గత నెల రోజులకు పైగా జరుగుతున్న ప్రత్యేక పారిశుధ్య పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. సోమవారం ఆయా వార్డుల్లో దోమల నివారణకు ఫాగింగ్ చేశారు. ప్రతి రోజూ క్రమం తప్పకుండా వార్డుల్లో జరుగుతున్న శానిటేషన్ పనులను స్వయంగా ఎమ్మెల్యే అరవింద్‌బాబు పర్యవేక్షిస్తుండటంతో మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఆ కార్యక్రమాలను పూర్తి స్థాయిలో నిబద్ధతతో పని చేసే విధంగా ముందుకు వెళ్తున్నారు. 11, 12 వార్డుల్లో నిర్వహిస్తున్న పనులను ఆయన ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో వర్షాలు అత్యధికంగా కురుస్తున్నప్పటికీ పారిశుధ్య పనులు ఆపలేదన్నారు. వర్షాలు రాక ముందే శానిటేషన్ పనులను ప్రారంభించడం వలన మురుగునీరు రోడ్లపైకి రాలేదన్నారు. ప్రజల కోసం ఏ సమయం లోనైనా పని చేసేందుకు తాను సిద్దంగా ఉన్నానని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తమ లక్ష్యమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు. కార్యక్రమంలో అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# వినాయకచవితి పందిళ్ళకు అనుమతులు తప్పనిసరి : డిఎస్పీ

**నరసరావుపేట, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** వినాయకచవితి పందిళ్ళకు అనుమతులు తప్పనిసరి అని డిఎస్పీ కె.నాగేశ్వరరావు అన్నారు. వినాయకుని మండపాల ఏర్పాటుకు తప్పక పోలీస్, విద్యుత్, ఇతరశాఖల అనుమతులను కమిటీ సభ్యులు పొందాలన్నారు. ఆయా పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్లకు ముందస్తుగా దరఖాస్తులను అందజేస్తే వారు అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. నరసరావుపేట పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో వినాయకచవితి మండపాలను ఏర్పాటు చేసేందుకు ఐదుగురు అంతకంటే ఎక్కువ మందితో కమిటీగా ఏర్పడాలన్నారు. వారి వివరాలను సంబంధిత పోలీస్‌స్టేషన్‌లలో తెలియజేయాలని, కమిటీ సభ్యుల గుర్తింపు కార్డుల జిరాక్స్‌లను అందజేయాలన్నారు. విగ్రహం ఎత్తు, నిమజ్జనం తేదీ, సాంస్కృతిక కార్యక్రమాలు అనుమతి వంటి వాటిని తప్పనిసరిగా తమ దరఖాస్తులలో పోలీస్‌శాఖకు సమాచారం ఇవ్వవలసి ఉంటుందని డిఎస్పీ కె.నాగేశ్వరరావు తెలియజేశారు.




# ఘనంగా డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**నరసరావుపేట, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎల్.బి.మార్కెట్ సెంటర్‌లో మంగళవారం డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు హాజరయ్యారు. జనసేన పార్టీ ఇన్‌చార్జి సయ్యద్ జిలానీతో పాటు కాపు సంఘం నాయకులు పోతుల శంకర్, రాయల శ్రీనివాసరావు, అల్లంశెట్టి మోహన్‌రావు, అద్దేపల్లి ఆనంద్, గుప్తా శ్రీకాంత్, ఆర్కే యాదవ్, మల్లి, సాంబ, గోవిందు, అన్నం మధు, వాసు, మహేష్, మిరియాల వెంకటసుబ్బమ్మ, జడ శ్రావణి, రేణుకా, మల్లేశ్వరి, కాసా శ్రావణి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేక్ కట్‌చేసి మిఠాయిలను పంచిపెట్టారు. అదే విధంగా గులాబి మొక్కలను మహిళలకు అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలు, రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ సేవా తన లక్ష్యమని కోట్లాది రూపాయల సంపాదన వదులుకొని రాజకీయాలలో డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ కొనసాగుతున్నారని తెలిపారు. ఆయన మార్గంలోనే తాము ముందుకు వెళ్తామని జనసేన పార్టీ శ్రేణులు అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అభినందించారు.



# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి

**చిలకలూరిపేట, సెప్టెంబర్2, ప్రభాతవార్త:** మాజీముఖ్యమంత్రి, దివంగతనేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. సోమవారం స్థానిక భాస్కర్ థియేటర్ వద్దనున్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి గోవిందు శంకర్ శ్రీనివాస్ మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి పాదయాత్ర ద్వారా ప్రజల సమస్యలు క్షుణ్ణంగా అధ్యయనం చేసి ప్రజలు కష్టాలు తీర్చడం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు రాష్ట్రంలో ప్రవేశపెట్టిన ఘనత దివంగత నేత రాజశేఖర్‌రెడ్డిదే అని అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి యం రాధాకృష్ణ మాట్లాడుతూ కృతజ్ఞత అనే పదానికి అర్ధం చెప్పిన నేత రాజన్న అని అన్నారు. తన రాజకీయ ఉన్నతికి కారణమైన, త్యాగధనులైన గాంధి, నెహ్రూ, ఇందిరమ్మ, రాజీవ్‌గాంధిల పేర్లతో అనేక సంక్షేమ పథకాలు ప్రారంభించి విజయవంతంగా అమలు చేసారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాదెండ్ల మండల అధ్యక్షుడు షేక్ బాజీ, ఇంటూరి భవాని వెంకటేష్, బేతంచర్ల రామకోటేశ్వరరావు, చేరెడ్డి శ్రీరామ్‌రెడ్డి, షేక్ నసిరుద్దిన్, జాస్తి నాగాంజనేయులు, ఈదర అమర్‌నాథ్, మిరియాల వెంకటరత్నం, దాసరి శ్యాంబాబు, జంజనం శ్రీనివాసరావు, , షేక్ నాగూర్‌వలి, ఎడ్లూరి హనుమయ్య, తాళ్లూరి నాగేశ్వరరావు, షేక్ మస్తాన్‌వలి, షేక్ మహ్మద్ రఫీ, తాళ్లూరి రామారావు, షేక్ దాదా సాహెబ్, అద్దంకి అనిల్‌కుమార్, కె స్వప్నకుమార్, షేక్ భాషా, అల్లడి హరిబాబు, కుమార్, భాస్కర్ తదితరులు పాల్గొని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించారు.



# భారీ వర్షాలతో మట్టి మిద్దెలు నేలమట్టం

గురజాల, సెప్టెంబరు 2 ప్రభాతవార్తః నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని పలు గ్రామాల్లో నాలుగు మట్టి మిద్దెలు నేలమట్టమైనట్లు సోమవారం తహసీల్దార్ నగేషన తెలిపారు. మండలంలోని చర్లగుడిపాడులో నాసరమ్మ, తేలుకుట్లలో బత్తుల శ్రీను, బత్తుల రామకృష్ణ, గోగులపాడులో రామకృష్ణారెడ్డిలకు చెందిన గృహాలు కూలిపోయాయన్నారు. సుమారు రూ. 3 లక్షల ఆస్థినష్టం జరిగిందని నివేదిక తయారు చేసినట్లు తహసీల్దార్ నగేష్ తెలిపారు.



# పవన్ వ్యక్తిత్వమే ఆయన్ను ఎప్పుడూ ప్రత్యేకంగా నిలబెడుతుంది : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట, సెప్టెంబర్2, ప్రభాతవార్త: సుదీర్ఘ సినీ, రాజకీయ ప్రస్థానంలో తన వ్యక్తిత్వంతోనే ప్రత్యేకతను, కోట్లాదిమంది అభిమానులు, కార్యకర్తల్లో సుస్థిర స్థానం ఏర్పాటు చేసుకున్న వ్యక్తి ఉపముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్ అని మాజీమంత్రి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కొనియాడారు. పవన్‌కళ్యాణ్ లాంటి వ్యక్తులు అరుదుగా జన్మిస్తుంటారని, అందుకే అభిమానులు పదిలంగా గుండెల్లో పెట్టుకుంటు న్నారన్నారు. జనసేన అధినేత, ఉప ముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్ జన్మదినం పురస్కరించుకొని గణపవరం గ్రామంలో నిర్వహించిన మహ రక్తదాన శిబిరాన్ని ప్రత్తిపాటి జనసేన నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్‌తో కలసి ప్రారంభించారు. అనంతరం మండలనేని ఫంక్షన్‌హాల్‌లో మండలనేని చరణ్‌తేజ ఆధ్వర్యంలో జరిగిన రక్తదాన శిబిరానికి ప్రత్తిపాటి ముఖ్యఅతిధిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని రక్తదానం చేశారు. అదేవిధంగా చిలకలూరిపేటలో 3అన్నక్యాంటిన్లలో ఉచితంగా పవన్‌కళ్యాణ్ పేరుమీద అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటితో పాటు నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్ పాల్గొని పేదలకు అన్నం వడ్డించారు. అదేవిధంగా గణపవరం గ్రామంలో శ్రీ కెల్లంపల్లి భద్రాచలం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ అనుభవజ్ఞులైన చంద్రబాబు నాయకత్వంలో సందర్భోచితంగా ప్రజల గురించి ఆలోచించే నాయకుడు పవన్‌కళ్యాణ్ అని అన్నారు. ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలు, చాలా ఉన్నతంగా ఉంటాయని, ఒకమాట మీద నిలబడే నాయకుడు పవన్ కళ్యాణ్ అని తెలిపారు. గ్రామీణాభివృద్ధి, పంచాయితీరాజ్ శాఖలు తీసుకొని బాపూజి కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేసేందుకు అహర్నిశలు పాటుబడుతున్నారని పేర్కొన్నారు. గ్రామసీమలే దేశానికి పట్టుకొమ్మలు అనే నమ్మకంతో ముందు కెళుతున్నారని ప్రసంశించారు. పవన్‌కళ్యాణ్ నిండునూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించి రాష్ట్రానికి మంచి నాయకత్వం అందించే నాయకుడిగా ఎదగాలని ఆశిస్తున్నట్లు ప్రత్తిపాటి తెలిపారు. పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలను ఏర్పాటు చేసిన జనసేన పార్టీ సమన్వయకర్త తోట రాజారమేష్, నాయకుడు మండలనేని చరణ్‌తేజలను ప్రత్తిపాటి ప్రత్యేకంగా అభినందించారు.



# పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత వైఎస్సార్

**చిలకలూరిపేట, సెప్టెంబర్2, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి పురస్కరించుకొని స్థానిక భాస్కర్ థియేటర్ వద్దనున్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తన హయంలో ప్రతి పేదవాడికి, మద్యతరగతివాడికి కార్పోరేట్ వైద్యం అందుబాటులో ఉండాలనే సంకల్పంతో ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. అంతే కాకుండా 108 అంబులెన్స్ సేవలు, విద్యార్ధులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, రూ 2కే కిలో బియ్యం అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు పాల్గొని డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించారు.



# ఘనంగా వైయస్ఆర్ వర్ధంతి

**దుర్గి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతి వేడుకలు సోమవారం దుర్గిలో ఘనంగా నిర్వహించారు. వైసిపి నేతలు, వైయస్ఆర్ అభిమానులు బస్టాండ్ సెంటర్‌లోని వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వైయస్ రాజశేఖరరెడ్డి రాష్ట్రానికి అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ వెలిదండి గోపాల్, వైసిపి నాయకులు కటకం చిన్నవెంకటయ్య, ఉన్నం వెంకటేశ్వర్లు, జంగా కొండలు, మద్దికర ఆదిరెడ్డి, కటకం గోపాల్, గంగవరపు వెంకటరెడ్డి, కోరె కొండలు, మాణిక్యం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# వరద బాధితులకు అండగా తెదేపా ప్రభుత్వం

**నకరికల్లు, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** వరద బాధితులకు అండగా సిఎం చంద్రబాబునాయుడు ప్రభుత్వం నిలిచిందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య అన్నారు. విజయవాడతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో ఎక్కడా చూడని విధంగా విపత్తు జరిగిందన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బాధితుల వద్దకు నేరుగా వెళ్ళడం జరిగిందన్నారు. బాధితులకు ఆహారం, నీరు, వారి అవసరాలను తీర్చేందుకు పగలు, రాత్రి తేడా లేకుండా ఆయన చేస్తున్న శ్రమ దేశంలో ఏ ముఖ్యమంత్రి కూడా చేసి ఉండరన్నారు. వరద ప్రాంతాలలో ఒక వైపు బోట్ల సహాయంతో, మరో వైపు హెలికాప్టర్లు, డ్రోన్లు ఆహారాన్ని అందించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేస్తుందన్నారు. ఏ విధానంలో అవకాశం ఉంటే ఆ విధానంలో మంచినీరు, ఆహార ప్యాకెట్లను నేరుగా వారు ఉన్న చోటకు పంపడం అభినందనీయమన్నారు. అదే విధంగా వారికి అవసరమైన ఆరోగ్యపరమైనటువంటి చికిత్సను అందించేందుకు వైద్యసేవలను సిద్ధం చేసేందుకు ప్రత్యేక ఆదేశాలను సిఎం చంద్రబాబు ఇచ్చారన్నారు. ప్రభుత్వం ఇన్ని విధాలుగా కష్టపడుతుంటే అమరావతి మునిగిపోయిందని, హైకోర్టు జలమయం అయ్యిందని, రాజధాని టవర్స్ వరద నీటిలో ఉన్నట్లు ఫేక్ ప్రచారం చేయడం దారుణమన్నారు. ఇటువంటి అసత్య ప్రచారాలను చేస్తున్నవారు ఇప్పటికైనా ఆ వార్తలను ఆపి ప్రభుత్వం చేస్తున్న చేయూత కార్యక్రమాలకు సహకారం అందించాలన్నారు. బాధితులను భయాందోళనకు గురి చేసే వార్తలను, ప్రచారాలను చేయవద్దన్నారు. సిఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం పెద్ద ఎత్తున సహాయ కార్యక్రమాలను చేస్తుందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య అన్నారు.

# ఘనంగా వైఎస్సార్ 15వ వర్ధంతి

**వినుకొండ, సెప్టెంబర్2, ప్రభాతవార్త:** ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేద ప్రజల సంక్షేమానికి అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను అమలు చేసి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత దివంగత మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి అని యోగి వేమారెడ్డి సేవాసమితి అధ్యక్షులు ఆరె. శివారెడ్డి కొనియాడారు. సోమవారం వైఎస్సార్ 15వ వర్ధంతి పురస్కరించుకొని ఆ సంఘ కార్యాలయంలో వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘ సెక్రటరీ సుభాకర్‌రెడ్డి, కొత్త కృష్ణారెడ్డి, పి. వెంకట్రామిరెడ్డి, మేడం జయరామిరెడ్డి, రామతులసిరెడ్డి, గంధం బాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పంట పొలాలు పరిశీలించిన వ్యవసాయాధికారులు

**నూజెండ్ల, సెప్టెంబర్2, ప్రభాతవార్త:** మండలంలోని రవ్వారం, ముప్పరాజువారిపాలెం గ్రామాల్లోని వరి, కంది, మినుము, సజ్జ పంటలను మండల వ్యవసాయాధికారి సుగుణాబేగం సోమవారం పరిశీలించారు. అల్పపీడనం కారణంగా కురుస్తున్న అధిక వర్షాలు వల్ల పంట నష్టం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఏఈవో ఎలీషా, గ్రామ సహాయకురాలు కె. జాహ్నవి, సునీతకుమారి తదితరులు పాల్గొన్నారు.



# సమాజంలో ఆర్యవైశ్యుల పాత్ర కీలకమైంది


## -ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు

**నరసరావుపేట, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** సమాజంలో ఆర్యవైశ్యుల పాత్ర కీలకమైందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలోనైనా రాజకీయ పార్టీల తలరాతలు మార్చే సత్తా వారికి ఉందని ఆయన అన్నారు. సోమవారం స్థానిక పట్టాభిరామస్వామి దేవస్థానంలో ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ పట్టణ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారాన్ని ఘనంగా నిర్వహించారు. అధ్యక్షులుగా ఐనవోలు సాంబశివరావు వ్యవహరించారు. ముఖ్యఅతిథులు గా రాష్ట్ర బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కపలవాయి విజయ్‌కుమార్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తాలు హాజరయ్యారు. జిల్లా అధ్యక్షులు అత్తులూరి సుబ్బారావు నూతన కార్యవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ వ్యక్తిగతంగానూ, వృత్తిపరంగా నూ, రాజకీయాల సంబంధాలలో నూ ఆర్యవైశ్యులు ఎంతో మంది తనతో కలిసి నడిచారని గుర్తు చేశారు. తన విజయానికి వారు చేసిన కృషి మరువలేనిదన్నారు. ఆర్యవైశ్యులకు అవసరమైన కార్యక్రమాలలో చేయూతను ఇస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్, మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.



# వైఎస్సార్ ఆశయసాధనకై కృషి చేస్తాం : మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి

**నరసరావుపేట టౌన్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** వైఎస్సార్ ఆశయసాధనకై మాజీ సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ముందుకు వెళ్తుందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా సోమవారం 5వ వార్డు క్రిష్టియన్‌పాలెం, రెడ్డినగర్, రామిరెడ్డిపేట, ప్రకాష్‌నగర్, పాతసమితి కార్యాలయం, బరంపేట, బిసి కాలనీ, చంద్రబాబు నాయుడు కాలనీ, 60 అడుగుల రోడ్డు, షాలేంనగర్ తదితర ప్రాంతాల్లో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా ఆయా ప్రాంతాల్లో చిన్నారులకు సహాయక సేవా కార్యక్రమాలను నిర్వహించారు. దీంతో పాటు అన్నదాన కార్యక్రమాలను డాక్టర్ గోపిరెడ్డి ప్రారంభించి మాట్లాడారు. రాజకీయాలలో గెలుపు ఓటములు సహజమన్నారు. అధికారంలో ఉన్న సమయంలో ప్రజలకు ఏం చేశామన్నది ముఖ్యమన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు వంటి వాటితో వైఎస్సార్ ప్రజల గుండెల్లో ఎప్పుడు సజీవంగానే ఉంటారన్నారు. ఇదే స్పూర్తితో పార్టీ క్షేత్రస్థాయి నుండి మరింత బలంగా ముందుకు వెళ్తుందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల ఇన్‌చార్జిలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.



# పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**గురజాల, సెప్టెంబరు 2 ప్రభాతవార్తః** పట్టణంలోని రంగా సెంటర్‌లో కాపు యువసేన ఆధ్వర్యాన సోమవారం డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో భాగంగా కేక్‌ను కట్ చేసి మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. అనంతరం క్లీన్ ఆంధ్ర, గ్రీన్ ఆంధ్ర అని పవన్‌కళ్యాణ్ పిలుపు మేరకు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, పట్టణ కన్వీనర్ అడపా శ్రీనివాసరావు, టౌన్ క్లస్టర్ ఇన్‌చార్జి శరమాళ్ల హనుమంతురావు, కౌన్సిలర్ నేలవల్లి బొల్లయ్య, మహంకాళి నీలంరాజు, చింతకాయల కళ్యాణ్, సొలస కిషోర్, గొబ్బూరి నాగేంద్రబాబు, జక్కా కళ్యాణ్, వెంకటేష్, నాగతిరుపతిరావు, నవీన్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి

**గురజాల, సెప్టెంబరు 2 ప్రభాతవార్తః** పట్టణంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతిని సోమవారం వైసీపీ నేతలు ఘనంగా నిర్వహించారు. జేపీసీ కాలనీలో వైసీపీ పట్టణ కార్యదర్శి కర్రా గిరిబాబు ఆధ్వర్యాన రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర పౌరసరఫరాల సంఘం మాజీ డైరెక్టర్ ప్రగతి కోటేశ్వరరావు పాల్గొని వైఎస్ఆర్‌కు నివాళులర్పించారు. అనంతరం పట్టణంలోని బ్రహ్మనాయుడు సెంటర్లోని రాజశేఖరరెడ్డి విగ్రహానికి వైసీపీ మండల నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నేత కొమ్మినేని వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ గాంధీ, వైస్ చైర్మన్ బడేజాని, మన్యం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# వరద ఉధృతి పెరిగే అవకాశం ఉంది అప్రమత్తంగా ఉండాలి : మంత్రి నాదెండ్ల

**కొల్లిపర,సెప్టెంబరు 2 (ప్రభాతవార్త):** కృష్ణానదికి వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉందని..అధికారులందరూ 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని..ఎవరికీ కూడా ప్రాణ నష్టం కాని..పశునష్టం కాని జరిగితే సహించేదిలేదని రాష్ట్ర పౌరసరఫరాలశాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను హెచ్చరించారు.సోమవారం మండల పరిధిలోని బొమ్మువానిపాలెం,అన్నవరం లంక,పిడపర్తిపాలెం,మున్నంగి,వల్లభాపురం గ్రామాలలో మనోహర్ అధికారులు,స్థానిక నేతలతో కలిసి పర్యటించారు.లంకవాసులను వెంటనే పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు.మండలంలోని అత్తలూరివారిపాలెం, వల్లభాపురం, పిడపర్తిపాలెం సమీపంలో వరద ఉధృతికి పలుచోట్ల కోతకు గురికావటంతో ఇరిగేషన్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసారు.కృష్ణానదికి వరద ఉధృతి పెరుగుతుందని తెలిసి కూడా ఎందుకు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టలేదని వారిపై మండిపడ్డారు.కోతకు గురిఅయిన చోట తక్షణ చర్యలు చేపట్టాలన్నారు.వెంటనే స్పందించిన ఇరిగేషన్..స్థానిక నేతలు,గ్రామస్తులు వెంటనే ఇసుక తోలించటంతో మనోహర్ దగ్గరుండి ఇసుకను గోతాలలో పోయించి కోతకు గురైన చోట ఇసుక బస్తాలను వేయించారు.ఉదయం నుండి సాయంత్రం వరకు మనోహర్ వరద ప్రాంతాలలోనే పర్యటించి అధికారులను అప్రమత్తం చేసారు.ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ కృష్ణానదికి 11 లక్షల 60 వేలు క్యూసెక్కుల వరకు నీటిని విడుదల చేసే అవకాశం ఉందని అధికార య ంత్రాంగం జాలా జాగ్రత్తగా ఉండాలన్నారు.వరద ఉధృతి ఉన్నంత వరకు అధికారి కష్టపడి పనిచేయాలన్నారు.ముంపు ప్రాంతాలలో ఉన్న ప్రజలకు నిత్యవసర సరుకులు ప్రభుత్వం నుంచి అందజేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారన్నారు.పునరావాస కేంద్రాలలో ఉన్నవారందరికీ తగిన సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు.ఇదే విధంగా మండలంలోని వల్లభాపురం వద్ద కరకట్ట కోతకు గురవటంతో విద్యుత్‌శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ పరిశీలించారు.ప్రజలు కూడా అధికారులకు సహకరించాలన్నారు. మంత్రి వెంట సబ్‌కలెక్టర్ సంధ్యా సింహ,జాయింట్ కలెక్టర్ భార్గవ్,డిఎస్పీ బి.జనార్ధనరావు,తహాశీల్ధార్ గుమ్మడి సిద్ధార్థ,ఎంపీడీఓ విజయలక్ష్మీ,ఈవోపిఆర్‌డి పూర్ణశంకరరావు తదితరులు ఉన్నారు.





## జగన్‌మోహన్‌రెడ్డి శవ రాజకీయాలు చేస్తున్నారు : ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

**దుర్గి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి శవ రాజకీయాలు చేస్తున్నారని మాచర్ల శాసనసభ్యులు జూలకటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. సోమవారం దుర్గి బస్టాండ్ సెంటర్‌లో జరిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. జనసేన, టిడిపి, బిజెపి, నాయకుల ఆధ్వర్యంలో జరిగిన పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో ఎమె మ్మెల్యే బ్రహ్మానందరెడ్డి కేక్‌ను కట్‌చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర అభివృద్ధిని పట్టించుకోని జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పుడు శవాలతో రాజకీయం చేస్తున్నారన్నారు. గతంలో జగన్‌మోహన్‌రెడ్డి చేసిన తప్పులను సరిదిద్ది రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపించేందుకు రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, ఉప ముఖ ్యమంత్రి పవన్‌కళా ్యణ్ కృషి చేస్తున్నారన్నారు. ఏదో అది చేయలేదు, ఇది చేయలేదో శవ రాజకీయాలు చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి చేసిన తప్పులను సరి చేయటానికే సరిపోతుందన్నారు. గతంలో మాచర్ల నియోజకవర్గంలో బిక్కు బిక్కుగా గడిపిన ప్రజలు ప్రస్తుతం ప్రశాంతంగా ఉంటున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పాటుపడుతున్నారన్నారు. పవన్‌కళ్యాణ్ సినీ రంగంలోనే కాకుండా రాజకీయ రంగంలో కూడా పవర్‌స్టార్‌గా రాణిస్తున్నారన్నారు. అనంతరం మండలపరిషత్ కార్యాలయం వద్ద చెట్లను నాటారు. కార్యక్రమంలో ఎంపిపి ఏచూరి సునీతాసాయిశంకర్, జనసేన నాయకులు పులిహరి, రుద్రాలరవి, తోటకూర శ్రీనివాసరావు, బీమా అమరయ్య, టిడిపి నాయకులు దుగ్గెంపూడి జానకిరామయ్య, కటకం రామారావు, సూరె వెంకటేశ్వర్లు, సింగు నాగేశ్వరరావు, పంగులూరి అంజయ్య, చెన్నకేశవులు, బిజెపి నాయకులు వెలిదండి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

మాచర్ల, సెప్టెంబరు 2 ప్రభాతవార్తః మాచర్ల పట్టణంలో సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అంబేద్కర్ సెంటర్లో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్‌లోని సేవా బావాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయన్నారు. రాష్ట్రాభివృద్ధిలో పవన్ కళ్యాణ్ తనవంతు భాగస్వాముడయ్యార న్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం కూటమి నేతలు కష్టపడుతుంటే మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి శవ రాజకీయాలకే పరిమితమయ్యారన్నారు. శవ రాజకీయాల కు చేయడానికే మాత్రమే ఆయన బయటకు వస్తారని విమర్శించారు. భారీ వర్షాలతో రాష్ట్రం అల్లాడిపోతుంటే వైసీపీ నేతలంతా ఏమయ్యారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ వయసులో కూడా వర్షాన్ని సైతం లెక్క చేయక ప్రజలను సురక్షితంగా ఉంచేందుకు శ్రమిస్తున్నారన్నారు. వైసీపీ నేతలు శవ రాజకీయాలను పక్కనబెట్టి రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని హితవు చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త బూసా రామాంజినేయులు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య, పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, షేక్ జానీబాబు, జనసేన నేతలు మదీన్, లాల వినోద్, రాజు, అనిల్, చైతన్య, రవి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి

మాచర్ల, సెప్టెంబరు 2 ప్రభాతవార్తః పట్టణంలో సోమవారం వైసీపీ నేతలు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పులిహోర పంపిణీ చేశారు. రాష్ట్రానికి వైఎస్ఆర్ చేసిన సేవలను కొనియాడారు. జనం మెచ్చిన నాయకుడు, ఎన్నో ప్రాజెక్టలను నిర్మించిన అపర భగీరథుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాసరావు, వైసీపీ నేతలు పాల్గొన్నారు.



## రాజకీయాలలో విప్లవం సృష్టించిన వ్యక్తి పవన్‌కళ్యాణ్ : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** రాజకీయాలలోకి వచ్చింది పదవుల కోసం కాదు, మార్పుకోసం అని గట్టిగా చాటిచెప్పిన నాయకుడు పవన్‌కళ్యాణ్ అని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. సోమవారం ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు పురస్కరించుకొని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ ఆధ్వర్యలో ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాలలో ప్రత్తిపాటి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. నరసరావుపేట సెంటర్‌లో బాలాజీ ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రత్తిపాటి పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సినిమా నటుడిగా,రాజకీయ నాయకుడిగా, ఒక సాధారణ పౌరుడిగా, ఫిలాసఫర్‌గా తనకుంటూ ఒక ప్రత్యేకతతో చరిత్రలో కొన్ని పేజీలు ఉండేలా చేసుకున్న వ్యక్తి పవన్‌కళ్యాణ్ అని కొనియాడారు. కొన్నిసార్లు రావడం లేటు కావొచ్చేమే గానీ, రావడం మాత్రం పక్కా అంటూ తన గెలుపును మందుగానే ప్రకటించిన పవన్‌కళ్యాణ్ విలువలతో కూడిన రాజకీయాలే చేస్తానని చెప్పి ఆ తరహాలోనే రాజకీయాలలో కొత్త ఉరవడిని ప్రవేశపెట్టారని వెల్లడించారు. జనసేన పార్టీ అధికార ప్రతినిధి కన్న రజని మాట్లాడుతూ ఏ విపత్తు తెలెత్తినా ముందుగా స్పందించే నాయకుడు పవన్‌కళ్యాణ్ అని అన్నారు. జనసేన రాష్ట్ర నాయకుడు పెంటేల బాలాజీ మాట్లాడుతూ ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు కామన్‌మెన్ ప్రొటెక్షన్ ఫోరం ద్వారా పేదల అభ్యున్నతికి తనవంతు సాయంగా విరాళాలు పవన్‌కళ్యాణ్ అందచేసిన విషయాన్ని గుర్తుచేశారు. రాష్ట్ర ఉపముఖ్య మంత్రిగా ఉన్న పవన్‌కళ్యాణ్ ప్రస్తుతం రాష్ట్రాన్ని భారీ వర్షాలు, వరదలు ముంచెత్తడంతో బాధితులకు అండగా నిలవాలని పవన్‌కళ్యాణ్ తన అభిమానులకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపు నిచ్చారని పేర్కొన్నారు. అనంతరం బాలాజీ ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ ప్రాంతాలలో 2వేల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బండికట్ల రాజగోపాల్, టిడిపి నాయకులు సింగ్ అజిత్‌కుమార్, చినబాబు తదితరులు పాల్గొన్నారు.



## జీవిత బీమా పథకాలపై అవగాహన సదస్సు

కారంపూడి, సెప్టెంబరు 2 ప్రభాతవార్త: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిధిలోని క్లాప్ మిత్రాలకు గుంటూరు ఐటీసీ, స్వచ్ఛభారత్ గ్రామీణ ఆధ్వర్యలో జీవిత బీమా పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీసీ జిల్లా రిసోర్సు పర్సన్ బాలయ్య మాట్లాడుతూ క్లాప్ మిత్రాలు ఆరోగ్యంగా ఉంటే ఊరంతా ఆరోగ్యంగా ఉంటుందని, పరిసరాలు, ఊరు పరిశుభ్రత మీ చేతుల్లోనే ఉంటుందన్నారు. మీరు క్షేమంగా ఉంటే ఊరు క్షేమంగా ఉంటుందన్నారు. కాబట్టి జీవిత బీమా చేయించుకోవాలన్నారు. బీమా వయసు 18 - 70 సంవత్సరాల లోపు వారు సంవత్సరానికి 20 రూపాయలు చెల్లిస్తే రెండు లక్షల జీవిత బీమా వస్తుందన్నారు. ప్రమాదం సంభవిస్తే 20 వేల నుంచి లక్షల వరకు బీమా వస్తుందన్నారు. సంవత్సరానికి 436 రూపాయలు 18-60 సంవత్సరాలలోపు వారు బీమా కట్టుకోవచ్చాన్నారు. ఈ రెండు బీమా పథకాలకు ఒకే ప్రయోజనం ఉంటుందన్నారు. ప్రతి క్లాప్ మిత్రాలు బీమీ చేయించుకొని ఊరిని, కుటుంబాలను కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటీజీ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, కమ్యూనిటీ కోఆర్డినేటర్ గురుప్రసాద్, ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, పంచాయతీ విస్తరణాధికారి పి.సత్యప్రసాద్, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ సుబ్బారావు, వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న క్లాప్ మిత్రలు పాల్గొన్నారు.




## ప్రజా పక్షం నిలిచిన ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్

### -జనసేన పార్టీ నాయకుడు యన్నం నాయుడు

**పొన్నూరు, సెప్టెంబరు 2,ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజల పక్షం నిలిచిన ఏకైక నాయకుడు కొణిదెల పవన్ కళ్యాణ్ మాత్రమేనని జనసేన పార్టీ నాయకుడు యన్నం నాయుడు అన్నారు. స్థానిక శ్రీలక్ష్మి పిక్చర్ ప్యాలెస్‌లో గబ్బర్‌సింగ్ సినిమాషో సందర్భంగా పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి జన్మదినోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా నాయుడు మాట్లాడు తూ సినిమా, రాజకీయ రంగాలలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాందించిన ఘనత పవన్ కళ్యాణ్‌కే దక్కుతుందన్నారు. ఉప ముఖ్యమంత్రి రాష్ట్రంలోని సమస్యల పరిష్కారానికి ఆయన చేస్తున్న కృషి మరవలేనిదన్నారు. జనసేన తమ అభ్యర్థులను నిలెబట్టి నూరుశాతం ఉత్తీర్ణత సాధించిందన్నారు. పవన్ కళ్యాణ్ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మిరియాల చంద్రకాంత్, తోట నాగరాజు, మెగా ఫ్యామిలీ ప్రెసిడెంట్ కొత్త శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం న్యాయం చేయాలి

పొన్నూరు, సెప్టెంబరు 2,ప్రభాతవార్త: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా కురిసిన భారీ వర్షాలకు నియోజకవర్గంలోని రైతాంగం పూర్తిగా నష్టపోయారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేవిధంగా ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతులకు మళ్ళీపంట వేసుకొనే అవకాశం కల్పించాలని, అందుకు సంబంధించిన విత్తనాలు, ఎరువులు తదిత రాలను ఉచితంగా సరఫరా చేయాలన్నారు. నష్టపోయిన పంటకు నష్టపరిహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు పాల్గొన్నారు.



## మహిళలకు సముచిత స్థానం పవన్ నేతృత్వంలోనే

### -రాష్ట్రమహిళా నాయకురాలు బోని పార్వతీనాయుడు

**పొన్నూరు, సెప్టెంబరు 2,ప్రభాతవార్త:** మహిళలకు సముచిత స్థానం ఇచ్చి గౌరవించిన ఘనత జనసేనాని, పవర్ స్టార్ కొణిదెల పవన్ కళ్యాణ్‌కే దక్కుతుందని జనసేన పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు బోని పార్వతీనాయుడు అన్నారు. పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా మండల పరిధిలోని కట్టెంపూడి గ్రామంలో వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న పార్వతీనాయుడు మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ తమ పాత్రను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారన్నారు. ఆయనకు కేటాయించిన శాఖలపై పూర్తిస్థాయి పట్టు సాధించారని, సుపరిపాలన అందించే దిశగా అడుగులు వేస్తున్నారన్నారు. నియోజకవర్గ నాయకుడు వడ్రాణం మార్కండేయ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీని కూకటి వేళ్ళతో పెకలించాలని శపథం చేసి, అనుకున్నది సాధించేవరకు విశ్రమించని పట్టుదల కలిగిన నాయకుడు పవన్ కళ్యాణ్ అని చెప్పారు. కూటిమి ప్రభుత్వం పాలన లో ప్రజలకు అన్ని విధాలుగా మంచి జరుగు తుందని ప్రజలు నమ్మారన్నారు. అందుకే పట్టం కట్టారన్నారు. జనసేనాని ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షును కలిగి ప్రజలకు సేవ చేసే శక్తిని భగవంతుడు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేశింశెట్టి సూర్య, తాళ్ళూరి అప్పారావు, సొంగా సత్యనారాయణ, వీరమహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానం: ఎమ్మెల్యే

**చిలకలూరిపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానమని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. సోమవారం స్థానిక చౌదరయ్య పబ్లిక్ స్కూల్‌నందు వాసవిక్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపును ప్రత్తిపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన అత్యవసర సమయాలలో ఎంతోమంది ప్రాణం కాపాడటానికి ఉపయోగపడుతుందని, బ్లడ్ డొనేషన్ క్యాంప్‌ను ఎవరు పెట్టినా అందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకరిచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటితో పాటు జనసేన పార్టీ సమన్వకర్త తోట రాజరమేష్, కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి, వాసవిక్లబ్ గవర్నర్ కొలిశెట్టి శివ సుబ్రహ్మణ్యం, జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ ఐతా ప్రసాద్, ఆర్వపల్లి సత్యనారాయణ,మద్ది అప్పారావు, శిఖాకొల్లి సుబ్బారావు, వూటుకూరి వెంకట కోటేశ్వరరావు, మణికుమార్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలు

**కారంపూడి, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత కొణిదల పవన్ కల్యాణ్ జన్మదినోత్సవం సందర్భంగా కారంపూడి పట్టణంలో, మండలంలోని పలు గ్రామాల్లో వేడుకలు కూటమి నేతలు ఘనంగా నిర్వహించారు. కారంపూడి పట్టణంలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొని కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, మాజీ ఉప ఎంపీపీ కర్ణ అమర సైదారావు, కూటమి నాయకులు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.



## కారంపూడిలో వైఎస్సార్ వర్ధంతి

కారంపూడి, సెప్టెంబరు 2 ప్రభాతవార్త: దివంగత జననేత వైఎస్ రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా కారంపూడిలోని వైఎస్సార్ విగ్రహానికి భారీ గజమాల వేసి, కొబ్బరికాయలు కొట్టి వైకాపా నేతలు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు ఎంపీపీ బొమ్మిన సావిత్రి అల్లయ్య, కిల్లా కాశీరత్నకుమారి, ఎంపీటీసీ షేక్ అబ్దుల్ ఆరిఫ్, ప్రసాద్, మొహమ్మద్ తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.



## మాడ తప్పని-మడమ తిప్పని నేత వైఎస్సార్

### -వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అంబటి

**పొన్నూరు, సెప్టెంబరు 2,ప్రభాతవార్త:** అభివృద్ధి-సంక్షేమాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సమపాళ్ళలో అందించిన ఏకైక దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్ కాం గ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ 15వ వర్ధంతి వేడుకలు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున జరిగాయి. ఈ సందర్భంగా సమన్వయకర్త అంబటి తొలుత ఆయన స్వగ్రామం అయిన మామిళ్ళపల్లి నుంచి ప్రారంభించారు. మాజీ వ్యవసాయ సలహామండలి మండలాధ్యక్షుడు లంకపోతు పిచ్చిరెడ్డి, తదితరుల నేతృత్వంలో గ్రామంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆ తర్వాత పట్టణంలోని ఐలాండ్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి, 12వ వార్డులోని వైఎస్సార్ విగ్రహానికి, పాతపొన్నూరు చర్చి సమీపంలోని వైఎస్సార్ విగ్రహానికి, కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి, చింతలపూడి గ్రామంలోని వైఎస్సార్ విగ్రహానికి ఇంక మండలంలో పలు గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు నాయకులు, కార్యకర్తల సమక్షంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ వైఎస్సార్ మూడక్షరాల పేరు మాత్రమే కాదని, కోట్లాది తెలుగు ప్రజల నమ్మకమన్నారు. తెలుగు నేలపై వైఎస్సార్ చెరగని జ్ఞాపకమన్నారు. ప్రజాహిత పథకాలతో ప్రజల గుండెల్లో చిరస్మరణీయ స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. మాట తప్పని-మడమ తిప్పని నాయకుడిగా ఉమ్మడి ఏపిలో వెలుగొందారన్నారు. వైఎస్సార్ ఆశయాలను మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి హయాంలో కొనసాగించారన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నేతృత్వంలో ఐదేళ్ళలో అనేక ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో సుస్థిరస్థానాన్ని పొందిందన్నారు. అయితే గత ఎన్నికల్లో ఓటమి చెందడం ఇప్పటికీ ప్రజలను బాధిస్తుందన్నారు. రానున్న రోజుల్లో పార్టీని బలోపేతం చేసి మళ్ళీ అధికారంలోకి రావడం ఖాయమని, అందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త శక్తివంచన లేకుండా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి భవనం పద్మలీల, మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ నల్లమోతు రూత్‌రాణి, వ్యవసాయ మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మను బొనిగల వేణుప్రసాద్, ఆకుల వెంకటేశ్వరరావు, వ్యవసాయ సలహామండలి జిల్లా మాజీ డైరెక్టర్ వడ్రాణం ప్రసాదరావు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి యందేటి వెంకటసుబ్బయ్య, నాయకులు బోయిన శివనాగరాజు, అంబటి వెంకటేశ్వరరావు, వట్టిప్రోలు రంగారావు,గేరా సంజీవ్, పల్లికల శ్యామ్‌ప్రసాద్, ముక్కాల విజయబాబు, షేక్ నాజర్, చింతలపూడి మురళీకృష్ణ, సర్పంచులు చుండూరు వీరయ్య, తిరుపతయ్య తదితరులున్నారు.



## పేదల డాక్టర్ రవీంద్రనాథ్

### -వైకాపా సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ

**పొన్నూరు, సెప్టెంబరు 2,ప్రభాతవార్త:** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అడుగుజాడల్లో నడిచి పేదల డాక్టర్‌గా పేరుపొందిన డాక్టర్ నల్లమోతు రవీంద్రనాథ్ ఠాగూర్ మృతి ఈ ప్రాంత ప్రజలకు తీరని లోటని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అన్నారు. డాక్టర్ రవీంద్రనాథ్ ఠాగూర్ ఆరవ వర్ధంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ అంటే రవీంద్రనాథ్ ఠాగూర్‌కు ఎనలేని అభిమానమని తెలుసుకున్నానన్నారు. వైఎస్సార్, రవీంద్రనాథ్ ఠాగూర్ సెప్టెంబర్ రెండో తేదీనే మృతి చెందడం వారిరువురికి ఉన్న సంబంధాన్ని తెలియజేస్తుందన్నారు. మహనీయులు మరణాలు ఈ విధంగానే ఉంటాయన్నారు. ఏది ఏమైనప్పటికీ రవీంద్రనాథ్ ఠాగూర్‌కు వైఎస్సార్ అన్నా, ఆయన తనయకుడు జగన్మోహనరెడ్డి అన్నా అమితమైన ప్రేమ అని తెలుసుకున్నట్లు చెప్పారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ఠాగూర్ విశ్రమించకుండా పనిచేసి జగన్‌ను ముఖ్యమంత్రిగా చూశారన్నారు. రవీంద్రనాథ్ ఆశయ సాధనకు శక్తివంచన లేకుండా కృషి చేద్దామని చెప్పారు. తొలుత రవీంద్రనాథ్ ఠాగూర్ సమాదిపై పుష్పగుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ నల్లమోతు రూత్‌రాణి, నాయకులు బొనిగల వేణుప్రసాద్, వడ్రాణం ప్రసాదరావు, ఆకుల వెంకటేశ్వరరావు, అంబటి వెంకటేశ్వరరావు, బోయిన శివనాగరాజు, యందేటి వెంకటసుబ్బయ్య, షేక్ నాజర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

**పొన్నూరు, సెప్టెంబరు 2,ప్రభాతవార్త:** విద్యుత్ షాక్‌కు గురై ఓ వ్యక్తి దుర్మరణం పాలైన సంఘటన. పొన్నూరు రూరల్ ఎస్సై గండు కిరణ్‌బాబు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. జీబిసి రోడ్డులోని కట్టెంపూడి అడ్డరోడ్డు పరిధిలో శ్రీ సత్యనారాయణ రైస్ మిల్ ప్రొప్రైయిటర్ కొత్తూరి గోపాలకృష్ణ(42) విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందారు. రైస్ మిల్ నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్న గోపాలకృష్ణ ప్రతి రోజు లాగానే మిల్‌కు వెళ్ళాడు. మిల్లు పక్కనే గోదాము ఉంది. అయితే ఇటీవల వర్షాల కారణంగా ఫస్ట్‌ఫ్లోర్‌లో కిందకు నీరు కారుతుండడంతో పైన వర్షపునీరు ఆగి ఉన్నాయని, వాటిని బయటకు పంపేందుకు ఫ్లోర్‌కు వెళ్ళి నీటిని కిందకు పంపేందుకు అక్కడు ఉన్న ఇనుపరాడ్‌తో బెజ్జాలను పొడిచి నీటిని కిందకు వెళ్ళేవిధంగా చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఇనుపరాడ్ పొడవుగా ఉండడంతో మిల్ పక్కనే 11కెవి విద్యుత్ లైన్ ఉండడాన్ని గమనించని గోపాలకృష్ణ ఇనుపరాడ్‌తో పొడిచే సందర్భంలో రాడ్ వెళ్ళి విద్యుత్ వైర్లకు తగలడంతో కిందపడి అక్కడిక్కడే మృతి చెందాడు. అక్కడ ఉన్న ముఠా కార్మికులు గోపాలకృష్ణను వైద్యశాలకు తరలించారు. వైద్యులు పరిశీలించి విద్యుత్ షాక్ తగడంతోనే కిందపడ్డప్పుడే మృతి చెందినట్లు చెప్పారు. మృతుడికి భార్య, ఇరువురు కుమార్తెలున్నారు. ఈ సంఘటనపై ఎస్సై కిరణ్‌బాబు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.


కొత్తూరి గోపాలకృష్ణ (ఫైల్‌ఫోటో)

## ఆర్థిక అక్షరాస్యత ఆరోగ్యభీమాపై అవగాహన

**దుర్గి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** ఆర్థిక అక్షరాస్యత ఆరోగ్యభీమాపై సోమవారం మండలపరిషత్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఐటిసి సెర్ప్ ఆధ్వర ్యంలో హరిత రాయబారులకు జరిగిన అవగాహన కార్యక్రమం లో ఎంపిపి ఏచూరి సునీతా సాయిశంకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యభీమా సభ్యులుగా నమోదు చేసుకోవాలన్నారు. ఒక సంవత్సరానికి హరిత రాయబారులకు భీమా సొమ్మును తాను అందిస్తానన్నారు. హరిత రాయబారులు చేసే పనిలో మెలకువలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్రధానమంత్రి ముద్రాయోజన, ప్రధానమంత్రి సురక్షాభీమాయోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి, భీమాయోజన పథకాల ప్రయోజనాలను వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, ఎంపిడిఒ లక్ష్మీనారాయణ గుప్తా, ట్రైనర్ వల్లయ ్య, సివో మాడెబోయిన గురు ప్రసాద్, స్వచ్ఛభారత్ మిషన్ మండల కోఆర్డినేటర్ బెంజిమెన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాటి ఆదేశాలను త్వరితగతిన పూర్తి చేసిన అధికారులు

**నాదెండ్ల, సెప్టెంబర్2, ప్రభాతవార్త:** మండలంలోని గణపవరం ఎస్టీ కాలనీ వద్ద కుప్పగంజి వాగు పొంగి పలువురు నివాస గృహలలోకి నీరు చేరింది. దీనితో ఇళ్లలోకి నీటితో పాటు మురుగుకూడా వచ్చి చేరింది. అక్కడ ప్రజల పరిస్థితులను చూసిన మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి చలించిపోయారు. వెంటనే అక్కడ శానిటేషన్ పనులను పూర్తి చేయాలని అధికారులను ప్రత్తిపాటి ఆదేశించారు. వెంటనే స్పందించిన అధికారులు యుద్ధప్రాతిపదికన అక్కడకు చేరుకొని గంటల వ్యవధి లోని షిల్ట్‌ను తొలగించి సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా స్థానిక కాలనీ వాసులు ప్రత్తిపాటికి కృతజ్ఞతలు తెలిపారు.

# తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - పంటనష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది మంత్రి గొట్టిపాటి రవికుమార్

బాపట్ల,సెప్టెంబర్02,ప్రభాతవార్త: సముద్ర తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు.సోమవారం జిల్లాలో గొట్టిపాటి రవికుమార్‌తో పాటు కలెక్టర్ జె వెంకట మురళి,ఎస్పీ తుషార్ డూడి, పార్లమెంట్ సభ్యులు తెన్నెటి కృష్ణ ప్రసాద్‌తో కలసి సముద్ర తీర ప్రాంతాలలో వరద భాదితులను పరామర్శిస్తు చెపడుతున్న సహాయక చర్యలను అధికారులకు వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిష్ణా నది పరివాహక ప్రాంతంలో వరద వుదృతి మరింత పెరుగుడుంటంతో సంబంధిత డ్రైనేజి ఇంజనీర్‌లతో కలసి మాట్లాడి సత్వరం చెప్పట్టవలసిన చర్యలను వివరించారు.వరద బాధితులకు నిత్యవసర వస్తువులను లోటు లేకుండా అందజేయాలన్నారు. ప్రజలకు ఎటువంటి ప్రాణ హాని లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ వరద బాధితులకు



తెలియజేశారు.గత వైసిపి ప్రభుత్వంలో కాలువలు పూడిక తీత లేకపోవడంతో గ్రామాలలోకి వదర నీరు చేరుకొని వందలాది ఏకరాలు నీటమునిగాయన్నారు.వరద వుదృతి తగ్గిన వెంటనే పంట నష్టాలను అంచనా వేసి రైతులను ఆదుకుంటుందన్నారు.జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి మాట్లాడుతూ సముద్రతీర పరివాహక ప్రాంతాలలో సుమారుగా 15గ్రామాలు ముంపుకు గురైయ్యాయని 7,134కుటుంబాలు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చామని అన్నారు.నీట మునిగిన గ్రామాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చడానికి 40కోట్లను సిద్దంగా ఉంచామని అన్నారు.రేపల్లెలో దొనేపూడి గ్రామం వద్ద కరకట్ట బలహీనంగా ఉండటంతో ఇసుక బస్తాలతో వరద నీరు గ్రామాల్లోకి రాకుండ అడ్డుకట్ట వేయడం జరిగిం దనా ్నరు..అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ప్రజలు గృహాలలోనుండి బయటకు రావాలన్నారు.లంక గ్రామాల్లో ప్రజలకు సేవా కార్యక్రమాలు అందించడానికి పోలీసులు, ప్రభుత్వ సిబ్బంది, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సిద్దంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో వేమూరు నియోజకవర్గ శాసన సభ్యులు నక్కా అనందబాబు,బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ,ఎంపి తెన్నెటి కృష్ణా ప్రసాద్,ఎస్పీ తుషార్ డూడి లు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**బాపట్ల,సెప్టెంబర్02,ప్రభాతవార్త:** బాపట్ల నియోజకవర్గంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను టిడిపి,జనసేన,బిజెపి కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు .సోమవారం పట్టణంలోని చీలు రోడ్ సెంటర్‌లో భారీ కేక్ కట్టింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి అధికారంలోకి రావటానికి పవన్ కళ్యాణ్ చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు.ప్రజాసేవలో పవన్ కళ్యాణ్ ఎపుడు ముందుంటారన్నారు.సినీరంగంలోనే కాకుండ రాజకీయాల్లో కూడ ప్రజాభిమానాన్ని ఆకట్టుకున్నారన్నారు. అందువలననే 21అసెంబ్లీసీట్‌లు,రెండు పార్లమెంట్ సీట్లు రాష్ట్రంలో పోటిచేసి నూటికి నూరుశాతం గెలుపొందిన ఘనత జనసేన పార్టీకే సాధ్యమయిందన్నారు.నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా కులమతాల బేధాలు లేకుండా ప్రజలందరికీ సేవ చేసేందుకే ఈ కూటమి ప్రభుత్వం ముందు ఉంటుందని ఆయన తెలిపారు. ప్రజల ఆశీర్వచనాలే శ్రీరామరక్షన్నారు.పవన్ కళ్యాన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని చీల్‌రోడ్డునుంచి బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల వరకు అభిమానులతో ద్విచక్రవాహనాలపై భారీ ర్యాలీ నిర్వహించి భారీ కేక్ కట్‌చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధన్ రెడ్డి,నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జ్ నామన వెంకట శివన్నారాయణ,టిడిపి,జనసేన,బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## పేద, బడుగు బలహీన వర్గాల అశాజ్యోతి వైఎస్ఆర్

యడ్లపాడు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త : దివంగత నేత మాజీ ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి వేడుకలు మండల పరిధిలోని పలు గ్రామాల లో సోమవారం ఘనంగా నివాళు లు అర్పించారు. యడ్లపాడు గ్రామ సొలస రోడ్డులో ఉన్న వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులు అర్పించారు. అదేవిధంగా లింగారావుపాలెం గ్రామంలో వైఎస్ విగ్రహానికి పూల



మాలలు వేసి నివాళులు అర్పించారు గ్రామ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాలకు అయన చేసిన సేవలు ఎనలేనివని, అటువంటి మహానేతను మరవలేమని, లబ్ధిపొందిన ప్రతి వ్యక్తి అయనను తమ గుండెలలోపెట్టి పూజించుకుంటున్నారని అన్నారు. తదుపరి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదేవిధంగా గ్రామాలలో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. అయా గ్రామాలలో నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని దివంగతనేతకు నివాళులు అర్పించారు.

## ఘాట్ రోడ్డును పునరుద్దరణ చేస్తాం : అధికారులు

**యడ్లపాడు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొండవీడు కొండలపైకి వెళ్ళే ఘాట్ రోడ్డును జిల్లా అటవీశాఖ అధికారి ఎన్ రామచంద్రరావు, అర్ అండ్ బి అధికారులు కలసి సోమవారం పరిశీలించారు. బండరాళ్ళు ఘాట్ రోడ్డుకు అడ్డంగా పడటాన్ని పరిశీలించారు. పైకి వెళ్ళటానికి వాహనాలు అవకాశం లేకపో వటంతో అధికారులు ద్విచక్రవాహనాలపై వెళ్ళి పరిశీలించారు. త్వరితగతిన బండరాళ్ళ తొలగింపు నిర్వహించటం జరుగుతుంద న్నారు. తదుపరి కొండవీడు నగరవనం ప్రాంతాన్ని సందర్శించిన డీఎఫ్‌వో అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను



పరిశీలించారు. కురిసిన భారీ వర్షాలకు కొండవీడు నగరవనంలోని మూడు చెరువులు అయిన పుట్టలమ్మ, ముత్యాలమ్మ, వెదుళ్ల చెరువులు నీటితో కళకళలాడుతున్నాయన్నారు. అయనతోపాటు అసిస్టెంట్ బీట్ అధికారి వెంకటేశ్వరరావు, అర్ అండ్ బీ అధికారులు పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు

యడ్లపాడు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త : మండల పరిధిలోని తిమ్మాపురం, దింతెనపాడు గ్రామాలల్లో రైతు శిక్షణా కేంద్రం డిడిఎ డిఅర్‌సి ఎమ్ శివకుమారి, నర్సరావుపేట వ్యవసాయ సహాయ సంచాలకులు మస్తానమ్మ, మండల ఏవో సిహెచ్ సరిత సోమవారం పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రత్తి పంట 45రోజుల దశలో ఉందని, రసం పీల్చు పురుగులు నివారణకు వేప సంబంధిత మందులు 1500ఎమ్ఎల్ పిపిఎమ్ లీటరునీటిలో 5ఎమ్ఎల్ కలిపి పిచికారి చేసుకోవాలని, అలాగే రైతులు అర్టీన్,నువక్రాన్ కలిపి వాడుతున్నారని, అలా



వాడరాదని 60రోజుల పైరుకు అసలు వాడరాదన్నారు. అలాగే 45రోజులు దాటిని ప్రత్తి పైరులో ఎకరాకి నాలుగు లింగాకర్షక బుట్టలు వాడి గులాబిరంగు ఉనికిని గుర్తించి సస్యరక్షణ చర్యులు చేపట్టాలన్నారు.

## ప్రకృతి వ్యవసాయం చేద్దాం నిరంతరం అదాయం పొందుదాం

**యడ్లపాడు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఉన్నవ గ్రామంలో జిల్లా ప్రకృతి వ్యవసాయ విభాగం ప్రాజెక్టు మేనేజర్ అమల కుమారి ప్రత్తి పొలాలను మరియు ఏటిఎం మోడల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ప్రత్తిలో అంతర పంటల విధానం పాటించడం వలన రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గి నికర అదాయం పెరుగుతుందన్నారు. సాలుకి సాలుకి మధ్య బెండ, గోరు చిక్కుడు, అనుమలు, పెసర, సజ్జ, కంది వంటి అంతర పంటలు వేయాలన్నారు. పత్తి వేసిన జి పద్మావతి పొలంలో వేసిన అంతర పంటలను పరిశీలించారు. అదేవిధంగా గత రెండు రోజులుగా కురిసిన అధిక వర్షాల కారణంతో పొలంలో ఉన్న నీటిని కాలువల ద్వారా బయటకు పంపించాలని, వెంటనే పొలంలో ఘనజీవామృతమును పట్టించాలని, జీవామృతమును పిచికారి చేయాలని, వారం రోజులలో కోడిగుడ్డు, నిమ్మర సం ద్రావణం పిచికారి చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## జనసేన, తెదేపా ఆధ్వర్యంలో ఘనంగా పవన్ జన్మదిన వేడుకలు

విజయపురిసౌత్, సెప్టెంబరు 2 ప్రభాతవార్త: జనసేన, తెదేపా ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కూటమి నాయకులు మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఒక లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా రాజకీయంగా ముందుకు వెళ్తున్నారని ఆయన యువతకు ఆదర్శంగా



నిలిచారని అన్నారు. ఉప ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టాక రాష్ట్రంలో పవన్ కళ్యాణ్ ఎంతో సమర్థవంతంగా పాలన అందిస్తున్నారని, రాబోయే రోజుల్లో ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు పవన్ కళ్యాణ్ కు అప్పగించిన శాఖల్లో గుర్తింపు తీసుకువచ్చి మంచి పాలన అందిస్తారన్నారు. పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పర్యావరణ పరిరక్షణ కోసం సచివాలయంలో, క్యాంపు పాఠశాలలో మొక్కలు నాటారు. అనంతరం కూటమి నాయకుల చేతుల మీదుగా స్థానిక అంబేద్కర్ సెంటర్లో కేకు కటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు సత్తిబాబు, ఎరిపల్లి నరసింహులు, రామాంజనేయులు, జనసేన అధ్యక్షుడు రాహుల్, ఎరిపల్లి వెంకటేశ్వర్లు, బాలస్వామి, పవన్, నూకా రాజు, కొర్లయ్య, రమేష్ నాయుడు, జనసేన పార్టీ నాయకులు చరణ్, బన్ను, పండు, శ్రీకాంత్, అశోక్ కార్యకర్తలు, పవన్‌కళ్యాణ్ అభిమానులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నా

**నత్తెనపల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలను పట్టణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ హాజరయ్యారు. స్థానిక లక్ష్మిటాకీస్ వద్ద జనసేన నాయకులు ఏర్పాటు చేసిన కేక్‌ను ఆయన కట్‌చేసి మిఠాయిలను పంచిపెట్టారు. అదే విధంగా మహిళలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారా యణ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయసాధన కొరకు ప్రతి ఒక్కరూ కృషి



చేయాలన్నారు. ప్రజాసేవే తన పరమావధిగా ఆయన సినిమాలలో కోట్ల రూపాయల సంపాదన విడిచి రాజకీయాలలో కొనసాగుతున్నారని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన, టిడిపి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ముంపు ప్రాంతాలను పరిశీలించిన జేసి

అమరావతి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : నది పరివాహక ప్రాంతమైన అమరావతి ముంపు పరిసర ప్రాంతాలను పల్నాడు జిల్లా జేసి డ్రోన్ సాయంతో పరిశీలించారు. మహాలక్ష్మమ్మ సెంటర్ ఎదురు సందులో ముత్యాలమ్మనగర్, ముస్లిం ప్రాంతాలు ముంపుకు గురయ్యాయి. ముంపును అంచనా వేసేందుకు జేసి కంకణం కట్టుకున్నారు. వారి వెంట పెదకూరపాడు



తహశీల్దార్ డానియేల్, అమరావతి రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా డిప్యూటీ సిఎం జన్మదిన వేడుకలు


**రాజుపాలెం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** రాజుపాలెం మండలంలో డిప్యూటీ సిఎం కొణిదల పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు తోట నరసయ్య ఆధ్వర్యంలో ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో ఆకు పూజ నిర్వహించారు. కొండమోడు సమీపంలో దీనమ్మ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో వృద్ధులకు అల్పాహారం అందజేశారు. బ్రాహ్మణపల్లి శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.



జనసేన పార్టీ కార్యాలయంలో కేక్‌ను కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. టిడిపి అధ్యక్షులు పల్లపాటి పెద్దిరాజు, నరసయ్య, కూటమి నాయకులు బత్తుల హనుమంతరావు, సకినాల వలరాజు, చొక్కా గాలయ్య, చొక్కా రాంబాబు, పులిబండ్ల సాంబశివరావు, పగడాల శ్రీనివాసరావు, వాసా వెంకటేశ్వర్లు, సకినాల ధర్మారావు, లంకా వీరయ్య, జంగం రాజా, కేదారి రమేష్, పుసుపులేటి వెంకటేశ్వర్లు, టమట వీరయ్య, గ్రంథి సదాశివరావు తదితరులు పాల్గొన్నారు. నాయకులు తోట నరసయ్య మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్ సేవా కార్యక్రమాలే స్ఫూర్తిగా ముందుకు వెళ్తామన్నారు. ఆయన ఆశయసాధన కొరకు జనసేన పార్టీ కృషి చేస్తుందని తెలియజేశారు.

## అమరావతిలో ఉప ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

**అమరావతి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** అమరావతిలో ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలను అభిమానులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ముఖ్యఅతిథిగా హాజరై కేక్‌ను కట్ చేశారు. అనంతరం వరద బాధితుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని




ప్రారంభించారు. అభిమానులు వరద బాధితుల కోసం అన్నదాన కార్యక్రమం చేయడం అభినందనీయమని వారిని కొనియాడారు.

## వికసిత్ ఆంధ్రకు పనులు గుర్తించండి : ఏఎస్ఓ

**వెల్దుర్తి, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** మండల రెవెన్యూ కార్యాలయంలో వికసిత ఆంధ్రలో భాగంగా విజన్ 2020-47కు మండలంలోని అన్ని విభాగాల నుంచి చేయాల్సిన పనులను గుర్తించాలని ఏఎస్ఓ వేమూరి ప్రభాకర్ అధికారులను కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వికసిత్ ఆంధ్ర ద్వారా కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన 15 శాతం జీడీపీ అభివృద్ధిని సాధించడానికి ప్రతి మండలానికి ఓ లక్ష్యాన్ని నిర్దేశించారన్నారు. అన్ని శాఖల ప్రతినిధులు ఇక్కడ లభించే వనరుల నుండి అభివృద్ధి సాధించే విధంగా నివేదికలను సమర్పించాలని కోరారు. అధికారులు అందించిన సమాచారాన్ని క్రోడీకరించిన వెబ్‌సైట్ ద్వారా అధికారులకు చేరవేయడం జరుగుతుందన్నారు. ఈ సమాచారాన్ని కలెక్టర్, సీపీఓలు పరిశీలించి తదుపరి చర్యలకు సిఫారసు చేస్తారన్నారు. మండలం నుంచి వచ్చిన సమాచారాన్ని స్థానిక శాసనసభ్యుల ముందుమాటతో బ్రోచర్లను, కావలసిన పనులను పొందుపరచి ఆయన ద్వారా విడుదల చేయడం జరుగుతుందన్నారు. కాబట్టి అధికారులు తమ తమ గ్రామాల్లో కావలసిన పనులను, వివిధ శాఖల అధికారులు మండలంలో ఎటువంటి అభివృద్ధి పనులు చేయాలో త్వరితగతిన సేకరించి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమానికి తహశీల్దారు, ఏఎస్ఓలు ఛైర్మన్, కన్వీనరుగా వ్యవహరిస్తారన్నారు. ఈ సమావేశానికి ఏఓ డి.ప్రసాదరావు, ఈఓపీఆర్డీ మకట్‌లాల్ వెటర్నరీ డాక్టర్ మల్లికార్జునరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ గోపాల్‌నాయక్, ఏపీఎం రవికుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దుర్గాభవాని, పీఎస్‌లు మాచర్లయ్య, చంద్రయ్య, ప్రసాదరావులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

వెల్దుర్తి, సెప్టెంబరు 2 ప్రభాతవార్త: మండల కేంద్రంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి కేకులు కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పవన్ కళ్యాణ్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ పనిలో నిబద్ధత, ప్రజలు మేలు



చేయాలనే తపన పవన్ కళ్యాణ్‌కు ఎ క్కువగా ఉన్నాయని, యువత పవన్‌కళ్యాణ్‌ని ఆదర్శంగా తీసుకొని ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. కూటమి బలోపేతం కావడానికి పవన్‌కళ్యాణ్ చేసిన కృషి గొప్పదని ఆయన కొనియాడారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఆ భగవంతుడు పవన్ కళ్యాణ్‌కు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రటర్ కుర్రి శివారెడ్డి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్‌కు ఘన నివాళులు

**తెనాలి, సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త :** ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సంక్షేమ కార్యక్రమాలకు పెద్ద పీఠ వేసిన నాయకుల్లో కిలో రూ.2ల బియ్యం ద్వారా నందమూరి తారక రమారావు, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయంబర్స్‌మెంట్ వంటి పథకాల ద్వారా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేద ప్రజల హృదయాల్లో వారి స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారని పలువురు నాయకులు వైఎస్ఆర్‌కు ఘనంగా నివాళులర్పించారు. కొండవీటి సేవా సమితి ఆధ్వర్యంలో రణరంగచౌక్‌లోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద వైఎస్ఆర్ 15వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. 34వ వార్డు కౌన్సిలర్ పేరం సంజీవరెడ్డి, 15వ వార్డు కౌన్సిలర్ గుంటూరు కోటేశ్వరరావు, తదితర



కొండవీటి సేవా సమితి కార్యవర్గ సభ్యులు వైఎస్ఆర్ విగ్రహానికి పూలదండలు వేసి ఆయన అందించిన సేవలను స్మరించుకుంటూ నివాళులర్పించారు. అదే విధంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, పార్టీలోని వివిధ స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వైఎస్ఆర్‌కు ఘనంగా నివాళులర్పించారు. తండ్రి బాటలో తనయుడు జగన్మోహనరెడ్డ సేవా కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసిన తీరును వివరించారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చందు సాంబశివుడు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేస కాంగ్రెస్ పార్టీకి ప్రజలకు రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా అందించిన సేవలను స్మరించుకుంటూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కొలకలూరులో పవన్ అభిమానుల రక్తదాన శిబిరం

**తెనాలి, సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త :** రాష్ట్ర డిప్యూటీ సిఎం కొణిదల పవన్‌కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని కొలకలూరు గ్రామంలో జనసేన నాయకులు తోట నరేంద్ర ఆధ్వర్యం లో స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని నిర్వహిం చారు. గ్రామంలోని పుర వేదిక వద్ద ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 30మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా తోట నరేంద్ర మాట్లాడు తూ పవన్‌కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని సేవా కార్యక్రమాలతో నిర్వహించుకునే కార్యచరణను వివరించారు. రక్తదాన శిబిరం ద్వారా ఎంతో మందికి తోడ్పడే అవకాశం



ఉంటుందన్నారు. కార్యక్రమంలో కాళిశెట్టి రమేష్, సుద్దపల్లి మోజెస్, సోపాటి కోటేశ్వరి, కొలకలూరు నాగేశ్వరరావు, గద్దే ప్రశాంత్, కొల్లిపర సత్యనారాయణ, పద్మావతి, రజనీ, నాగలక్ష్మి, తదితర జనసేన నాయకులు, వీర మహిళలు పాల్గొన్నారు. అదే విదంగా పట్టణంలో జనసేన శ్రేణులు వనమహోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా మంత్రి నాదెండ్ల మనోహర్ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. తెనాలి, విజయవాడ రహదారిలో డివైడర్ పై వైకుంఠపురం నుండి బస్టాండ్ వరకు వరుసగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో పలువురు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

### పవన్ కల్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని

## కాజాలో వన మహోత్సవం

**మంగళగిరి,సెప్టెంబర్ 2,ప్రభాతవార్త :** జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని,సోమవారం జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ సీనియర్ నాయకులు కంకణాల శంకర్ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్ర మాన్ని నిర్వహించి మొక్కలు నాటారు. అనంతరం కేక్ కట్‌చేశారు.ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో పవన్ కళ్యాణ్ విలాసవంతమైన జీవితాన్ని సైతం త్యాగం చేసి రాజకీయాల్లోకి ప్రవేశించి ప్రజల విశ్వాసాన్ని పొందారన్నారు. పోటీచేసిన అసెంబ్లీ స్థానాల్లో నూటికి



నూరుశాతం గెలుపొంది జనసేన చరిత్ర సృష్టించిందన్నారు.కార్యక్రమంలో చెన్నం వీరాంజనేయులు బోనం రామారావు,హనుమంతరావు, నరేంద్ర,ఆదిత్య,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : మాజీమంత్రి ఆలపాట

కొల్లిపర,సెప్టెంబరు 2 ప్రభాతవార్త: కృష్ణానదికి 12 లక్షల క్యూసెక్కుల వరకు నీరు వచ్చే అవకాశం ఉందని..లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సోమవారం మండల పరిధిలోని బొమ్మువానిపాలెం, కొల్లిపర, పిడపర్తిపాలెం, మున్నంగి,వల్లభాపురం గ్రామాలలో పర్యటించి వరద ఉధృతిని పరిశీలించారు.వరద ఉధృతిని పరిశీలించిన వారిలో రాజేంద్రప్రసాద్



వెంట మండల టీడీపీ అద్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డిటీడీపీ తెలుగురైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి,జిల్లా టీడీపీ కార్యదర్శి కంచర్ల అమృతరాజు,నాయకులు గుదిబండి గోదవర్ధనరెడ్డి,బొల్లు యోగానంద చటర్జీ తదితరులు పాల్గొన్నారు.

## ముంపుకు గురైన పంటలు పరిశీలన

పెదకూరపాడు, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : మండలంలోని కంభంపాడు, 75 తాళ్ళూరు, పెదకూరపాడు గ్రామాలలో వరద ముంపునకు గురైన పంట పొలాలను సోమవారం ఎస్.రాజమణి, ప్రధాన శాస్త్రవేత్త పి.కిషోర్‌వర్మ, ప్రధాన శాస్త్రవేత్త సి.హెచ్.నాగజ్యోతి, లాంఫాం శాస్త్రవేత్తలు పరిశీలించారు. ప్రత్తి పొలంలో నిల్వ ఉన్న నీటిని బయటకు పంపించి 13-0-45 :10 గ్రాములు లేదా 19-19-19-10 గ్రాములు లేదా యూరయా 20 గ్రాములు, 10 గ్రాముల మెగ్నీషియం సల్ఫేట్ ను లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని తెలియజేశారు. 90 రోజుల వయసు ఉన్న పొలంలో బూస్టర్ డోస్ గా 30 కిలోల యూరియా, 10 కిలోల పొటాష్ ఒక ఎకరాకు వేసుకోవాలని తెలియజేశారు. బోరాక్స్ 1.5 గ్రాముల లీటర్ నీటి కలిపి పిచికారి చేయాలని, ఆకుపచ్చ, బ్యాక్టీరియా తెగుళ్ళు ఆశించే అవకాశం ఉందన్నారు. కనుక కాపర్ ఆక్సీక్లోరైడ్ 30 గ్రాముల ప్లాంటోమైసిన్ ఒక గ్రాము పది లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలని శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఐ.శాంతి, గ్రామ వ్యవసాయ సహాయకులు పి.చిన్నబాబు, బి.జ్యోతి, షేక్.హసన్ బాజీ, టి.పవన్, ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

### వరద బాధితులను ఆదుకోవాలి : సిపిఎం

పెదకూరపాడు, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : కృష్ణానది వరద బాధితులను ఆదుకోవాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అమరావతిలో కృష్ణానది వరద ప్రభావిత ప్రాంతాలలో సిపిఎం ప్రతినిధి బృందం పర్యటించి పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ కురిసినటువంటి అతి భారీ వర్షం వలన వాగులు, వంకలు పోటెత్తడం వలన పల్నాడు జిల్లాలోని వివిధ వాగుల పరివాహ ప్రదేశాలు, కృష్ణానది పరివాహక ప్రాంతంలో వరదల వలన లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు, రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. అమరావతి గ్రామంలోని లోతట్టు ప్రాంతాలలో నివసించే వందల కుటుంబాల ఇల్లు వరద నీటిలో మునిగి నిర్వాసితులయ్యారని తెలిపారు. వరద నీరు ప్రవహించిన నివాసిత ప్రాంతాల్లో పంచాయితీ అధికారుల వెంటనే సంపూర్ణ పారిశుధ్య చర్యలు చేపట్టాలని లేకుంటే అంటువ్యాధులు ప్రభలే ప్రమాదం ఉందని కోరారు.ఈ కార్యక్రమంలో అమరావతి మండల కార్యదర్శి బి.సూరిబాబు, బిలిజేపల్లి పౌలు, రైతులు చింకా నాగేశ్వరరావు, గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.

## దివంగత జన నేతకు ఘనంగా నివాళులు

**విజయపురిసౌత్, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** పేద ప్రజల సంక్షేమం కోసం దివంగత నేత డా॥ వైఎస్ రాజశేఖరరెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారని విజయపురిసౌత్ వైకాపా అధ్యక్షుడు తంగిరాల రామిరెడ్డి అన్నారు. సోమవారం స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా లాంచీ స్టేషన్ వద్ద ఉన్న రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వైకాపా అధ్యక్షుడు తంగిరాల రామిరెడ్డి మాట్లాడుతూ రైతు రుణమాఫీ, పంటల బీమా, ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ పథకాలకు రూపకల్పన చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి వైఎస్సార్ కృషి చేశారన్నారు. ఆయన ఎప్పుడూ ప్రజల గుండెల్లో సజీవంగా ఉంటారన్నారు. అనంతరం పులిహోర, బజ్జి పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, మత్స్యకారుల ప్రెసిడెంట్ ముసలయ్య, వైకాపా మహిళా అధ్యక్షురాలు లాకా వెంకటమరణ, పూరి, సుమన్, మల్లె శ్రీను, మస్తాన్, లక్ష్మీనారాయణ, సునీల్, బీర్నీడి రమేష్, మట్టపల్లి బ్రహ్మం, అప్పలస్వామి, రామదాసు, ఇస్మాయిల్, భూలోక, నారి, ఫణి, అభిమానులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# షేక్ హసీనాను భారత్ అప్పగిస్తుందా, లేదా?

## బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం సూటిప్రశ్న



**ఢాకా, సెప్టెంబరు 2:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను భారత్ తమ దేశానికి అప్పగిస్తుందా, లేదా అని అక్కడి తాత్కాలిక ప్రభుత్వం ప్రశ్నించింది. అంతర్జాతీయ మీడియా వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం విదేశీ వ్యవహారాల సలహాదారు ఎండి తౌహిద్ హుస్సేన్ మీడియాతో మాట్లాడుతూ హసీనాను బంగ్లాకు రప్పించడానికి యూనస్ ప్రభుత్వం ఏమైనా చేస్తుందని పేర్కొన్నారు. ఆమెను బంగ్లాకు అప్పగించాలని భారత్‌ను ఎన్నిసార్లు అడిగినా జవాబు లేదని అసహనం వ్యక్తం చేశారు. హసీనాను అప్పగించాలా, వద్దా అనే విషయమై నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత భారత్‌పైనే ఉందని వ్యాఖ్యానించారు. 'మా న్యాయవ్యవస్థ తలుచుకుంటే ఆమెను ఎలాగైనా తిరిగి తీసుకురావడానికి ప్రయత్నిస్తాము. మనకు భారత్‌తో వివిధ ఒప్పందాలు, చట్టపరమైన ప్రక్రియలు ఉన్నాయి' అని ఆయన పేర్కొన్నారు. హసీనా భారత్‌లో ఎక్కడ తలదాచుకున్నారనే విషయం బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వానికి తెలుసా అని మీడియా ప్రశ్నించడంతో 'ఆ విషయం భారత్‌ను అడగండి' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

హసీనా ప్రభుత్వం చేపట్టిన రిజర్వేషన్లకు వ్యతిరేకంగా విద్యార్థులు పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టడంతో ఆమె దేశం వదిలి పారిపోయి, భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. అయితే బంగ్లాదేశ్ హసీనా, ఆమె బంధువుల దౌత్య పాస్‌పోర్టులను రద్దు చేసింది.

భారత్‌తో బంగ్లాదేశ్ ద్వైపాక్షిక సంబంధాల విషయంలో హసీనా అప్పగింత అంశం కీలక పాత్ర పోషిస్తుందని బిఎన్‌పి (బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ) ఇప్పటికే తేల్చి చెప్పింది. ఈ విషయాన్ని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి మిర్జా ఫఖ్రుల్ ఇస్లాం ఆలంగీర్ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఆమెకు భారత్‌లోనే ఆశ్రయం కొనసాగితే భవిష్యత్తులో ఇరుదేశాల మధ్య సంబంధాలు దెబ్బతింటాయని పేర్కొన్నారు. న్యూఢిల్లీతో బలమైన సంబంధాలను బిఎన్‌పి కోరుకుంటోందనా ఆయన తెలిపారు.

హసీనా హయాంలో రిజర్వేషన్లపై విద్యార్థులు చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో వందల మంది ప్రాణాలు కోల్పోయారు. వారి కుటుంబసభ్యుల మరణాలకు హసీనానే కారణమని ఆరోపిస్తూ పలువురు ఫిర్యాదులు చేశారు. దీంతో బంగ్లాదేశ్ మాజీ ప్రధాన షేక్ హసీనాపై కేసులు నమోదవుతూనే ఉన్నాయి. ఆమెతోపాటు మాజీ మంత్రులు, అనుచరులపై పోలీసులు 31 కేసులో నమోదు చేశారు. మొత్తంగా హసీనా ప్రస్తుతం 53 కేసులు ఎదుర్కొంటున్నారు. వీటిలో 44 హత్య కేసులు, మారణహోమానికి సంబంధించి ఏడు కేసులతో పాటు బిఎన్‌పి పార్టీ ఊరేగింపు సమయంలో చోటుచేసుకున్న ఘర్షణల్లో ఆమెపై దాడి కేసు నమోదయ్యింది.

# ఒక్కడే 41 మంది పోలీసులను గాయపర్చాడా?



## బెంగాల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు అసహనం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** పశ్చిమబంగా ఛాత్ర సమాజ్ నాయకుడి బెయిలును వ్యతిరేకిస్తూ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తీరుపై అత్యున్నత న్యాయస్థానం పదవి విరిచింది. ఆందోళనలకు సంబంధించి కేవలం ఒకే వ్యక్తిని ఎందుకు అరెస్టు చేశారని ప్రశ్నించింది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటనపై ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై ఛాత్రసమాజ్ ఆగస్టు 27న చేపట్టిన ఆందోళన హింసాత్మకంగా మారిన సంగతి తెలిసిందే. 'నబన్నా అభియాన్' పేరుతో ర్యాలీ చేపట్టిన ఆందోళనకారులను పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. బాష్పవాయువు ప్రయోగించడం, లాఠీఛార్జ్ చేయడంతో ఘర్షణలు చోటుచేసుకున్నాయి. దీంతో నిరసనకారులు, పలువురు పోలీసులు గాయపడ్డారు. ఈ క్రమంలోనే ఛాత్ర సమాజ్ నిర్వాహకుల్లో ఒకరైన సయన్ లాహిరిని ఆరోజు రాత్రి పోలీసులు అరెస్టు చేశారు. దీంతో ఆయన తల్లి కలకత్తా హైకోర్టును ఆశ్రయించగా.. గత వారం ఉన్నత న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. దీనిపై బెంగాల్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం సోమవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా బెంగాల్ ప్రభుత్వానికి ధర్మాసనం పలు ప్రశ్నలు సంధించింది. 'ఎంత మంది ఆందోళనలు చేస్తే.. కేవలం ఈ వ్యక్తినే ఎందుకు అరెస్టు చేశారు?' అని ప్రశ్నించింది. దీనికి ప్రభుత్వం బదులిస్తూ.. ర్యాలీకి పిలుపునిచ్చిన వారిలో లాహిరి ఒకరని, నాడు జరిగిన ఘర్షణల కారణంగా 41 మంది పోలీసులు గాయపడ్డారని తెలిపింది. దీంతో ధర్మాసనం స్పందిస్తూ.. 'అంటే ఈ ఒక్క వ్యక్తే 41మందిని గాయపర్చారని మీరు చెబుతున్నారా?' అని ఆగ్రహించింది.

ఈ పిటిషన్‌ను విచారణ అర్హతలేదంటూ కొట్టేసింది. కోల్‌కతా లో ఆర్జికర్ మెడికల్ కాలేజీలో చోటుచేసుకున్న ఈ హత్యాచార ఘటనపై బెంగాల్‌లో గత కొన్ని రోజులుగా తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఆందోళనలను రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోవడం పట్ల ఇటీవల సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. శాంతియుతంగా ఆందోళనలు చేస్తున్న వారిపై అధికారం ప్రదర్శించాలనుకోవద్దని మమతా బెనర్జీ సర్కారును హెచ్చరించింది.

# మాజీ కార్పొరేటర్ హత్యలో బావలు, సోదరీమణులదే పాత్ర

## పుణే అండేకర్ హత్య కేసును తేల్చిన పోలీసులు

**పుణే, సెప్టెంబరు 2:** పుణె మాజీ కార్పొరేటర్ వన్‌రాజ్ అండేకర్ హత్య కేసులో ఆతని సోదరీమణులు, వారి భర్తలతో ఉన్న వివాదమే కారణమని పోలీసులు నిగ్గుతేల్చారు. అండేకర్ సోదరీమణులు సంజీవని, కళ్యాణిలు వారి బావలు జయంత్, గణేష్‌లను అరెస్టుచేసిన పోలీసులు విచారణచేశారు. అండేకర్ తండ్రి బండు అండేకర్ ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. కార్పొరేటర్‌గా ఉన్న కాలంలో వారి సొంతషాపులపైనే ఆనధికమాలు నిరోధక చర్యలకు ఆదేశించారు. దీనితో వారి కుటుంబసభ్యులమధ్యనే వివాదం నడిచింది. అంతకు కొన్ని గంటల తర్వాతే చేసామని, వీరంతాకూడా బాధితుడి సోదరీమణులు, బావలేనని ఎఫ్‌ఐఆర్‌లో మొత్తం పది మంది నిందితులున్నారని పోలీసులు తెలిపారు. మరో ఐదుగురు గుర్తుతెలియని వ్యక్తులని కూడా తేల్చారు. మిగిలినవారిని పట్టుకునేందుకు తమ ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయన్నారు. ప్రాథమిక సమాచారం మేరకు ఈ సంఘటన కేవలం స్థిరాస్తి వివాదానికి సంబంధించినదని గుర్తించినట్లు పోలీస్ జాయింట్ కమిషనర్ రంజన్‌కుమార్‌శర్మ తెలిపారు. రెండువైపులా తీవ్రస్థాయిలో వాగ్వా దాలు నడిచాయని ఇది కుటుంబసంబంధమైన అంశం కావడంతో వారికి కౌన్సిలింగ్ ఇచ్చి పం పించినట్లు తెలిపారు. ఈ సంఘటన రాత్రిపూట జరిగిందని, ఆస్తితగాదాయేనని తేలితే అందుకు సంబంధించిన పత్రాలు కూడా ఉంటాయన్నారు. ఎఫ్ఐఆర్‌లో కుటుంబసభ్యులు వారి సోదరి మణులు వాళ్లి చంపేయండి అని గట్టిగా అరుస్తు న్నట్లు కూడా ఫిరానయదులున్నాయని ఆ సంఘటనపైనా దర్యాప్తు చేస్తామని అన్నారు. పూణెలోని నానాపేట్ ప్రాంతంలో గతరాత్రి జరిగింది. ఈసంఘటన మొత్తం సిసిటివి కేమేరాలో బంధించారు. కనీసం 12 మంది ఆరు టూవీలర్లపై ఆక్కడకు వచ్చి మారణాయుధాలతో ఉన్నారని, అండేకర్ ఆసమయంలో ఒక్కరే ఉన్నారన్నారు. అందే కరిపై ఐదు రౌండ్లు కాల్పులుజరిపారు. పదునైన పొడవాటి కత్తులతో దాడిచేసారని కెఇఎం ఆసుపత్రికి వచ్చేసరికే ఆతడు చనిపోయినట్లు నిర్ధారించారని జాయింట్ కమిషనర్ చెప్పారు. ఈ హత్యకేసును పూణే క్రైమ్‌బ్రాంచ్ దర్యాప్తు చేస్తోంది. ఎన్సీపీలో అజిత్‌పవార్ వర్గంలో కొనసాగుతున్నట్లు తెలిసింది.



బైక్‌లపై వచ్చిన మనుషులు కత్తులు కొడవళ్లు, ఇతర మారణాయుధాలతోఆ ండేకర్‌పై దాడిచేసి హత్యకు పాల్పడినట్లు పోలీసులు ఆధారాలు తేల్చారు. నలుగురు నిందితులను అరెస్టు

# మమతా సర్కార్ అత్యాచార వ్యతిరేక బిల్లు పేరు 'అపరాజిత'



## నేడు అసెంబ్లీ ముందుకు

**కోల్‌కతా, సెప్టెంబరు 2:** అత్యాచారం, హత్య కేసుల్లో దోషులకు మరణదండన విధించేందుకు ఉద్దేశించిన బిల్లును పశ్చిమబెంగాల్ ప్రభుత్వం ఆమోదించనుంది. ఇందుకోసం సోమవారం ప్రత్యేక అసెంబ్లీ సమావేశానికి పిలుపునిచ్చింది. ప్రతిపాదిత బిల్లుకు 'అపరాజిత ఉమన్ అండ్ చైల్డ్ బిల్లు 2024'గా పేరు పెట్టినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఆగస్టు 9న కోల్‌కతాలోని ఆర్జీకర్ మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్‌లో ట్రెయినీ వైద్యురాలిపై అత్యాచారం, హత్య కేసు తీవ్ర సంచలనమైన నేపథ్యంలో కఠినమైన అత్యాచార వ్యతిరేక బిల్లును సదరోబోల్లో అసెంబ్లీలో ప్రవేశపెట్టి, ఆమోదించనున్నట్లు మమతా బెనర్జీ ఇటీవల ప్రకటించారు. కాగా, అత్యాచారం, హత్యకేసుల్లో దోషులకు మరణశిక్ష పడేలా ఈ బిల్లు ప్రతిపాదించనుంది. బిల్లుపై ఎన్ని గంటలపాటు చర్చ జరపాలనే దానిపై బిజినెస్ అడ్వయిజర్ కమిటీ సోమవారం సమావేశమై ఒక నిర్ణయం తీసుకుంటుంది. ఈ బిల్లుకు బీజేపీ మద్దతు తెలిపే అవకాశాలున్నట్లు తెలిసింది. ఈ నెల 3వ తేదీన అసెంబ్లీలో ప్రతిపాదిత బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శోభన్‌దేవ్ ఛటోపాధ్యాయ తెలిపారు. కోల్‌కతా వైద్యురాలిపై అత్యాచారం, హత్య కేసుపై సిబిఐ రెండు సమాంతర దర్యాప్తులు జరుపుతోంది. మొదటిది అత్యాచారం, హత్యకేసుకు సంబంధించినది కాగా, రెండవది ఆర్జీకర్ మెడికల్ కాలేజీ అండ్ హాస్పటల్‌లో ఆర్థిక అవకతవకలకు సంబంధించినది. ఈ గొడవకు సంబంధించి కోల్‌కతా పోలీస్ సివిక్ వాలంటీర్‌ను అరెస్టు చేశారు.

**బెంగాల్‌పై వ్యతిరేక ప్రచారం: మూడు టీవీ ఛానెళ్లపై దీదీ ప్రభుత్వం నిషేధం!:** కోల్‌కతాలోని ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న ఆర్‌జికార్ మెడికల్ వైద్య కళాశాలలో వైద్యురాలిపై అత్యాచారం, హత్య ఘటన కుదిపేస్తోంది. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి సమయంలో బెంగాల్‌లోని తృణమూల్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మూడు టీవీ ఛానెళ్లపై బహిష్కరణ వేటు వేసింది. వైద్య విద్యార్థిని హత్యాచారంపై తప్పుడు వార్తలు ప్రచారం చేయడం సహా బెంగాల్‌పై వ్యతిరేక ప్రచారం చేస్తున్నారంటూ తృణమూల్ కాంగ్రెస్ ఆరోపించింది. ఈమేరకు ఎబిపి ఆనంద, రిపబ్లిక్, టివి9మూడు ఛానెళ్లను బహిష్కరించింది. రాష్ట్ర ప్రభుత్వ డెబ్బతీసేలా ఆయా టీవీ ఛానెళ్లు అసత్య ప్రచారాలు చేస్తున్నాయని వ్యాఖ్యానించింది. టీఎంసీ ప్రతినిధులు ఇకపై ఆ ఛానెళ్ల ద్వారా మాట్లాడరని ఆ పార్టీ తెలిపింది. ఢిల్లీలోని జమీందారులను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. వారి ఒత్తిడికి మేము ఆర్థం చేసుకున్నామంటూ ఎద్దేవా చేసింది.


# జెజెపి మాజీ మంత్రి సహా ముగ్గురు ఎమ్మెల్యేలు బిజెపిలో చేరిక

**చండీగఢ్, సెప్టెంబరు 2:** జన్‌నాయక్ జనతాపార్టీ నాయకుడు దేవేందర్‌సింగ్ బబ్లీతోసహా ముగ్గురు హర్యానా ఎమ్మెల్యేలు బిజెపిలో చేరారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలకోసం సిద్ధం అవుతున్న రాజకీయ పార్టీల్లో నాయకుల చేరికలు, నిష్క్రమణలు పెరిగిపోతున్నాయి. ఈసారి ఎన్నికల్లో కూడా అధికారంలోని బిజెపి మరోసారి తన పట్టును నిరూపించుకోవాలనిచూస్తోంది. ఇపుడు కొత్తగాచేరిన ముగ్గురు నాయకులు కూడా జాట్‌కులస్తులు కావడం గమనార్హం. దుష్యంత్ చౌతాలా జెజెపితో బ్రేకప్ అయిన తర్వాత బిజెపి సింగిల్‌గానే ఈ సామాజికవర్గ ఓట్లకును కూడా చేర్చుకునేందుకు సిద్ధం అవుతోంది. అందుకోసమే ఇపుడు జాట్‌లకు పట్టున్న ప్రాంతాల్లోనే తన సత్తాను నిరూపించుకోవాలనిచూస్తోంది. తోహానా నియోజకవర్గంనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న దేవేందర్‌సింగ్ బబ్లీ మనోహార్‌లాల్ ఖట్టర్ ప్రభుత్వంలో మంత్రిగా కూడా పనిచేసారు. ఖట్టర్ ప్రభుత్వంలో జెజెపి నుంచి రెండో మంత్రిగా కొనసాగారు. మరోకారు జెజెపి చీఫ్ దుష్యంత్ సింగ్ చౌతాలా ఇద్దరే ఉన్నారు. అయితే బబ్లీకి టికెట్ ఇచ్చి ఆ సామాజికవర్గం ఓట్లను మరింత గా రాబట్టేందుకు యోచిస్తోంది. అందుకోసమే మరిన్ని ఫిరాయింపులను కూడా బబ్లీద్వారానే ప్రోత్సహిస్తోంది. అయితే ముందు బబ్లీ కాంగ్రెస్‌లో చేరాలని భావించారు. అయితే రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఆయనకు తోహానా టికెట్‌పై ధీమా ఇవ్వలేకపోయింది. అనేక మంది నాయకులు కూడా ఈ సీటుపై కన్నేయడంతో బబ్లీ తన ప్రతిపాదనను మానుకున్నారు. మరో ఇద్దరు నాయకులు సునీల్ సాంగ్వాన్ హర్యానా మాజీ మంత్రి సత్పాల్ సాంగ్వాన్ కుమారుడే. మరొక నాయకుడు సంజయ్ కబ్లానాకూడా బిజెపిలో చేరారు. బిజెపి ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్ సమక్షంలోనే వీరు ముగ్గురూ బిజెపి తీర్థం తీసుకున్నారు. త్రిపుర మాజీ సీఎం బిప్లబ్ కుమార్‌దేబ్, హర్యానా బిజెపి అధ్యక్షుడు మనోహార్‌లాల్ బడోలి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అభివృద్ధికోసమే తాను బిజెపిలో చేరుతున్నాన,ఇ మూడోసారిగాయం కూడా బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని హర్యానాలో బిజెపికి ఆదరణ పెరిగిందని ఆయన అన్నారు. ఈ ఫిరాయింపులతో ఇపుడు జెజెపిలో కేవలం ముగ్గురే ముగ్గురు మిగిలారు. ఒకరు దుష్యంత్ కాగా ఆయన తల్లి నైనా చౌతాలా, మూడో వ్యక్తి అమర్‌జీత్‌సింగ్ ధండా మాత్రమే మిగిలారు.



# '10 వేలు చెల్లిస్తే రక్షిస్తాం..'

## ఈ లోగా కొట్టుకుపోయిన ఆరోగ్యశాఖ డిప్యూటీ డైరెక్టర్



**లక్నో,సెప్టెంబర్ 2 :** నదిలో కొట్టుకుపోతున్న ఓ వ్యక్తిని కాపాడాలంటే డబ్బులు చెల్లించాల్సిందే అని డైవర్లు మొండికేసిన ఘటన యూపీలో చోటు చేసుకొంది. వారికి సొమ్ములు ఇచ్చేసరికి బాధితుడు గంగానదిలో గల్లంతయ్యాడు. కాపాడగలిగి కూడా ఓ వ్యక్తి ప్రాణాలను ప్రమాదంలో పడేసిన ఘటన యూపీలో చోటు చేసుకుంది. అది కూడా ఓ ఉన్నతాధికారికి ఈ పరిస్థితి రావడం గమనార్హం. యూపీలోని ఆరోగ్యశాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా పని చేస్తున్న ఆదిత్యవర్ధన్ సింగ్ బిథూర్లోని నానామౌ వద్ద గంగానది ఘాట్‌లో స్నానానికి దిగాడు. తన స్నేహితులు ఫొటోలు తీస్తుండంతో కొంత దూరం నదిలోకి వెళ్లాడు. ఈ క్రమంలో అక్కడ ఏర్పాటు చేసిన వార్నింగ్ మార్క్‌ను కూడా దాటేశాడు. అతడికి ఈత బాగానే వచ్చినా ప్రవాహం తీవ్రంగా ఉండటంతో తట్టుకోలేక నదిలో కొట్టుకుపోయాడు. ఈ ఘటనను ప్రత్యక్షంగా చూస్తున్న ఆదిత్య మిత్రులు అక్కడే ఉన్న ప్రవేటు గజ ఈతగాళ్ల వద్దకు వెళ్లి.. ఆదిత్యను రక్షించాలని కోరారు. వారు రూ.10,000 చెల్లిస్తే గానీ నదిలోకి దిగమని మొండికేశారు. తమ వద్ద అంత మొత్తం నగదు రూపంలోలేదని చెప్పినా వినలేదు. యూపీఐలో చెల్లించాలన్నారు. దీంతో ఆతడి మిత్రులు చెల్లింపులు చేసేసరికి.. ఆదిత్య ప్రవాహంలో గల్లంతైపోయాడు. గాలింపు కొనసాగించినా కానీ ఇప్పటి వరకు ఆచూకీ లభించలేదని బిల్హార్ ఏసీపీ అజయ్ కుమార్ వెల్లడించారు. ఎస్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది, ఫ్లడ్ యూనిట్, పోలీసులు, ప్రవేటు డైవర్లు కూడా రంగంలోకి దిగారు. మరోవైపు డైవర్లు డబ్బు డిమాండ్ ఆరోపణలపై డీసీపీ సింగ్ స్పందిస్తూ.. ఈ విషయంలో ఈతగాళ్ల వాదన భిన్నంగా వుందని పేర్కొన్నారు. తాము కేవలం స్టీమర్ ఇంధనం కోసం డబ్బులు అడిగామని చెబుతున్నట్లు తెలిపారు.దీనిపై విచారణ జరిపి చట్టపరమైనచర్యలు తీసుకుంటామని చెప్పారు.



## గవర్నర్ పదవిని రద్దు చేయాలి: అభిషేక్ సింఘ్వీ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2:** గవర్నర్ పదవిని రద్దు చేయాలని లేదా చిల్లర రాజకీయాలకు పాల్పడిన వ్యక్తిని ఏకాభిప్రాయంతో నియమించాలని కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ సింఘ్వీ అన్నారు. గవర్నర్‌లు, ప్రతిపక్షాల పాలిత రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వివాదాలు తలెత్తున్న నేపథ్యంలో ఆయన ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రికి సవాల్‌గా లేదా బెదిరింపుగా మారితే గవర్నర్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు. ఎందుకంటే ఎన్నికలు జరిగేది సిఎంను ఎన్నుకునేందుకు కానీ, గవర్నర్‌ను ఎన్నుకునేందుకు కాదని అన్నారు. కాగా, గవర్నర్లు బిల్లులను ఆమోదించకుండా పెండింగ్‌లో ఉంచడంపై అభిషేక్ సింఘ్వీ స్పందించారు. గవర్నర్లు బిల్లులను ఆమోదించకపోవడంతో ప్రతిపక్ష పార్టీల అధికారంలో ఉన్న రాష్ట్రప్రభుత్వాలు కోర్టులకు వెళ్లాల్సి వస్తోందన్నారు. దీని వల్ల పరిపాలన బాధాకరంగా మారుతోందని, ప్రభుత్వాలు ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేకపోతున్నాయని తెలిపారు.మరోవైపు గవర్నర్ మరో చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా..ఒక రకంగా కొత్తగా వ్యవహారిస్తున్నారని అభిషేక్ సింఘ్వీ విమర్శించారు. గవర్నర్‌లు, సిఎం కోసం అంబేద్కర్ రూపొందించిన సూత్రాన్ని కేంద్రప్రభుత్వం సిగ్గులే కుండా ఉల్లంఘిస్తోందని ఆయన ఆరోపించారు. తమిళనాడు, పశ్చిమబెంగాల్, కర్ణాటక వంటి విపక్షాల పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు, గవర్నర్ల మధ్య పదేపదే ప్రతిష్ఠంభనలు నెలకొంటున్న నేపథ్యంలో సింఘ్వీ తీకేక వ్యాఖ్యలు చేశారు.



## వైష్ణోదేవి ఆలయమార్గంలో విరిగిపడ్డ కొండచరియలు..

# ముగ్గురు మృతి, పలువురికి గాయాలు

**జమ్మూకశ్మీర్, సెప్టెంబరు 2:** జమ్మూకశ్మీర్‌లో విషాదం చోటు చేసుకుంది. శ్రీమాతా వైష్ణోదేవి ఆలయ సమీపంలోని పంచి హెలిప్యాడ్ వద్ద మార్గంలో ఈ రోజు కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ప్రమాదంలో ముగ్గురు భక్తులు మరణించారు. మరికొంత మంది భక్తులు గాయపడ్డారు. ఈ ఘటనపై సమాచారం తెలుసుకున్న వెంటనే మాతా వైష్ణోదేవి మందిరం బోర్డు రెస్క్యూ సిబ్బంది రిలీఫ్ పనులను ప్రారంభించింది. గత రెండు రోజులుగా వైష్ణోదేవి ఆలయ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో కొండచరియలు విరిగిపడ్డాయి. వాతావరణం అనుకూలించకపోవడం వల్లే కొండచరియలు విరిగిపడగా, సహాయ చర్యలు కొనసాగుతున్నాయి. వైష్ణోదేవి హిమకోటి వర్తులంపై నుంచి హెలిప్యాడ్ సమీపంలో ఈ కొండచరియలు విరిగిపడ్డాయి. హెలిక్యాప్టర్ ల్యాండ్ అయిన కొద్ది సెకన్లకే కొండచరియలు విరిగిపడటంతో హెలికాప్టర్ సేవలు నిలిపివేశాయి. కొండచరియలు విరిగిపడటంతో ఫుట్‌పాత్‌పై నిర్మించిన టిన్‌షెడ్ విరిగిపోయింది. హిమకోటి రహదారిపై పెద్ద ఎత్తున శిథిలాలు వచ్చి పడ్డాయి. భద్రతా బలగాలు వెంటనే సహాయక చర్యలు ప్రారంభించారు. ప్రతికూల వాతావరణం కారణంగా రెస్క్యూ పనిలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వైష్ణోదేవి బోర్డు వర్గాల సమాచారం ప్రకారం ఇప్పటివరకు రెండు మృతదేహాలను వెలికితీశారు. అంబులెన్స్ ఘటనాస్థలానికి చేరుకుంది. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలిస్తున్నారు. వారి పరిస్థితి ప్రమాదకరంగా ఉందని సమాచారం. ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. హిమకోటి పర్వతంలో క్షతగాత్రులను కనుగొనే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. గాయపడిన వారిలో ఓ బాలిక కూడా ఉన్నట్లు సమాచారం. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ముగ్గురి వరకు చనిపోయినట్లు గుర్తించారు. హిమకోటి మార్గంలో ప్రయాణాన్ని ప్రస్తుతానికి నిలిపివేశారు. బ్యాటరీ కార్ సర్వీస్ కూడా నిలిపివేయబడింది. పాత సంప్రదాయ మార్గంలోనే యాత్రను ప్రారంభించారు.

# ఆప్ నేత అమానుతుల్లా ఖాన్‌ను అరెస్టు చేసిన ఇడి

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2 :** వక్ఫ్ ఆస్తుల లీజు కేసులో ఆప్ నేత అమానతుల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్టు చేసింది. ఈడీ తీరును ఆప్ నేత సంజయ్ సింగ్ తీవ్రంగా తప్పు పట్టారు. ఆప్‌నేత, ఎమ్మెల్యే అమానతుల్లా ఖాన్ మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్టు చేసింది. నేటి ఉదయం నుంచి ఆయన ఇంట్లో సోదాలు చేపట్టింది. ఢిల్లీ వక్ఫ్‌బోర్డ్‌లో నియామకాలు, ఆ సంస్థకు చెందిన రూ.100 కోట్లు విలువ చేసే ఆస్తుల లీజుకు సంబంధించిన అవకతవకల్లో అమానతుల్లా హస్తం ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తన ఇంట్లో తనిఖీలు ప్రారంభమైన సమయంలో అమానతుల్లా ఖాన్ ఒక వీడియో స్టేట్‌మెంట్‌ను ఎక్స్‌లో విడుదల చేశారు. తనిఖీలు ప్రారంభమైన సమయంలో అమానతుల్లా ఖాన్ ఒక వీడియో స్టేట్‌మెంట్‌ను ఎక్స్‌లో విడుదల చేశారు. తనిఖీల పేరిట వచ్చి తనను అరెస్టు చేయడానికి ఈడీ ప్లాన్ చేస్తోందని దీనిలో ఆరోపించారు. క్యాన్సర్‌తో బాధపడుతున్న తన అత్తగారు ఇంట్లోనే ఉన్నారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఈడీకి వెల్లడించినట్లు తెలిపారు. దాదాపు రెండేళ్లుగా తప్పుడు కేసుకు బనాయించి ఆ దర్యాప్తు సంస్థ తనను వేధిస్తున్నట్లు చెప్పారు. కేవలం తానే కాదని, తన పార్టీ మొత్తాన్ని ఈడీ వెంటాడుతోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమానతుల్లా పోస్టు చేసిన వీడియోలో ఈడీ అధికారులతో మాట్లాడుతున్న దృశ్యాలు ఉన్నాయి. అమానతుల్లా ఖాన్ ఇంట్లో తనిఖీలపై ఆప్ కీలక నేత సంజయ్ సింగ్ స్పందించారు. దురు ద్దేశాలతోనే ఈడీ ఆయనపై దర్యాప్తు చేపట్టిందని ఆరోపించారు. సుప్రీంకోర్టు పలుమార్లు మందలించినా ఈడీ ఆ చర్యలను ఆపడంలేదని పేర్కొన్నారు. కేవలం ప్రతిపక్షాల నేతల్ని జైల్లో పెట్టడమే వారి లక్ష్యంగా కనిపిస్తోందన్నారు. ఈ కుంభకోణంలో దాదాపు ఒకేళ్లుగా దర్యాప్తు చేసినా.. ఈడీ, సీబీఐలు ఏమీ తేల్చలేక పోయాయని సంజయ్‌సింగ్ పేర్కొన్నారు. అసలు ఇప్పటికే అమానతుల్లా న్యాయవాది ఈడీకి లేఖ రాసి సమయం కోరినా ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. ఈ విషయంలో కోర్టు ఎదుట తమకు న్యాయం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



# కులగణన సున్నితమైన అంశం: ఆరెస్సెస్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** దేశంలోని కులగణనకు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ మద్దతు తెలిపింది. అదే సమయంలో దీనిని ఎన్నికల అంశంగా వాడుకూడదని హితవు పలికింది. ఆ సంస్థ మూడ్రోజులపాటు కేరళలోని పాలక్కాడ్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి సమన్వయ సమావేశాలు సోమవారం ముగిశాయి. సంస్థ జాతీయ స్థాయి ప్రతినిధి సునీల్ అంబేకర్ మాట్లాడుతూ ప్రభుత్వాలు డేటా అవసరాల కోసం దీనిని చేపట్టవచ్చు. మన సమాజంలో కులాల ప్రతిస్పందనలు చాలా సున్నితమైన అంశాలు, జాతీయ సమగ్రతకు అవి చాలా ముఖ్యం. ఇటీవల కాలంలో కులగణన అంశం మరోసారి వార్తల్లోకి వచ్చింది. దీనిని పూర్తిగా సమాజహితానికే వాడతారని భావిస్తున్నాం. వీటిని నిర్వహించే క్రమంలో అన్ని పక్షాలు సామాజిక సమగ్రత దెబ్బతినకుండా చూసుకోవాలి అని పేర్కొన్నారు. ఇటీవల ఆరెస్సెస్ నేత శ్రీధర్ గడ్గే మాట్లాడుతూ కులగణన పనికిరాని కసరత్తు అని.. ఇది కేవలం సమాజహితానికి ఏ మాత్రం పనికిరాదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సంస్థ వివరణ రావడం గమనార్హం. గతేడాది డిసెంబర్‌లో కూడా కులగణనపై సంస్థ తన వైఖరి వెల్లడించింది. ఇక కోల్‌కతాలోని ఆర్జికర్ వైద్య కళాశాలలో రెసిడెంట్ డాక్టర్‌పై జరిగిన హత్యాచారం ఘటనపై కూడా ఆరెస్సెస్ స్పందించింది. అది పూర్తిగా దురదృష్టకర ఘటన. ఈ పరిణామాలను మాస్టే చట్టాలను పునఃసమీక్షించి వాటిల్లో మార్పులు చేసి దర్యాప్తు, విచారణ వేగవంతం చేయాలి. అప్పుడే బాధితురాలికి న్యాయం జరుగుతుందని అని వ్యాఖ్యానించారు. తాజాగా జరిగిన సమావేశంలో ప్రభుత్వాలు, చట్టాలు, ప్యానెల్ యాక్షన్‌పై చర్చించినట్లు పేర్కొన్నారు.



# కేంద్ర మంత్రి కారుకు చలానా!

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 2 :** కేంద్రమంత్రి చిరాగ్ పాసవాన్ వాహనానికి ఈ చలానా జారీ అయింది. అతివేగమే అందుకు కారణంగా తెలుస్తోంది. కేంద్ర మంత్రి, లోక్‌జనశక్తి పార్టీ (రామ్‌విలాస్) అధ్యక్షుడు చిరాగ్ పాసవాన్ వాహనానికి ఈ చలానా జారీ అయ్యింది. అతివేగం కారణంగా అపరాధం విధించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ సంఘటన చర్చనీయాంశంగా మారింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం చిరాగ్ పాసవాన్ ప్రయాణిస్తున్న వాహనం బీహార్‌లోని హాజీపూర్ నుంచి వంపారన్ వెళుతుండగా ఈ చలానీ జారీఅయినట్లు నివేదికలు పేర్కొన్నాయి. జాతీయ రహదారిపై పరిమితికి మించిన వేగం వెళుతుండగా.. దాన్ని గుర్తించిన ఈ డిజిటల్ సిస్టమ్ ఆయన వాహనానికి ఆటోమేటిక్ చలానాను జారీచేసినట్లు తెలుస్తోంది. అతివేగమే ఇందుకు ప్రధాన కారణమని నివేదిక పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి. దీంతో ఆయన వాహన యజమానికి రెండువేల రూపాయల వరకు చలానా విధించారు. ఈ చలానాతో కేంద్ర మంత్రికి సంబంధం లేదంటూ చిరాగ్ సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. అతివేగంగా వెళ్లడం, దర్యాప్తు మెంట్ లోపాలను సులువుగా ఈ డిజిటల్ గుర్తిస్తుంది. ఈ సిస్టమ్ బీహార్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తోంది. ఆటోమేటిక్ చలానా జారీ కోసం అన్ని టోల్ ప్లాజా వద్ద సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసింది. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన వారికి జరిమానాలు విధించేందుకు ఈ సిస్టమ్‌ను ఆగస్టు నుంచి అమలు చేస్తోంది. వాహనాల ఫిటినెస్, కాలుష్య, డాక్యుమెంట్ లోపాలు, అతి వేగంగా వెళ్లిన వృద్ధు చలానా జారీ అవుతుంది.



3-9Pg6exHMNWJQE.qxd:3-9Pg6exHMNWJQE.qxd 01/01/01 9:30 AM Page 1



# కొండచరియలు విరిగిపడకుండా శాశ్వత పరిష్కారం : మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి



వరదబాధితులకు పులిహోర పొట్లాలు అందజేస్తున్న దేవదాయ మంత్రి ఆనంరామనారాయణ రెడ్డి, హోంమంత్రి అనిత

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 2, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ వెలసిన ఇంద్రకీలాద్రి కొండపై కొండచరియలు విరిగిపడకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని, ఈ దిశగా పరిష్కారా మార్గాన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఎండోమెంట్ కమీషనర్ ఎస్ సత్యనారాయణ, దుర్గమ్మ ఆలయ ఇఒ కెఎస్ రామారావులకు ఆదేశాలిచ్చారు. సోమవారం మంత్రి దుర్గమ్మ ఆలయంలో కొండచరియలు విరిగిపడిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి పరిస్థితిని కమీషనర్, ఇఒలు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మంత్రి వెంట పశ్చిమ ఎమ్మెల్యే యలమంచిలి సత్యనారాయణ పాల్గొన్నారు.

**- పులిహోర పొట్లాల పంపిణీ:** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం తరపున సిద్దం చేసిన 50వేల పులిహోర పొట్లాలను మంత్రి రామనారాయణ రెడ్డి, వంగలపూడి అనితలు వరదబాధితులకు పంపిణీ చేశారు. అలాగే ఎండోమెంట్ కమీషనర్ ఎస్ సత్యనారాయణ, ఇఒ కెఎస్ రామారావులు కూడా పంపిణీ చేశారు.

**- కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు:** వరదముంచెత్తుతున్న పవిత్ర కృష్ణమ్మ ఉగ్రరూపం నుండి శాంతించి ప్రజలను అనుగ్రహించాలని ప్రార్ధిస్తూ సోమవారం పవిత్ర కృష్ణ నదికి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించారు.

ఎండోమెంట్ కమీషనర్ సత్యనారాయణ, ఇఒ కెఎస్ రామారావులు ఈ పూజల్లో పాల్గొని కుంకమ, గాజులు, పూలు తదితర పూజాద్రవ్యాలు కృష్ణమ్మకు సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ ఇఇలు కెవిఎస్ కోటేశ్వరరావు, లింగం రమ, ఇంజనీరింగ్, అర్చక, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఫలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయత్నాలు..

**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడకు చేరుకున్న పవర్ బోట్స్. నిన్న కేంద్రంతో మాట్లాడిన తరువాత వివిధ రాష్ట్రాల నుంచి విజయవాడకు బోట్స్. బోట్స్ ద్వారా సింగ్ నగర్ ముంపు ప్రాంతంలో ఆహారం పంపిణీ. పెద్ద ఎత్తున బోట్స్ రావడంతో ఇళ్లనుంచి బాధితులను బయటకు తెచ్చే పనులు వేగవంతం. పునరావాస కేంద్రాలకు వెళ్లే వాళ్లకు దుస్తులు కూడా ఇవ్వాలన్న సీఎం, పాల ప్యాకెట్లు, ఆహారం నీళ్ల బాటిల్స్ అందిస్తున్న ప్రభుత్వం, ప్రైవేటు హోటల్స్ దుర్గగుడి, అక్షయపాత్ర ద్వారా ఆహారం సమకూర్చిన ప్రభుత్వం. ముంపు ప్రాంతాల్లో మరో సారి పర్యటనతో సహాయక చర్యలను పర్యవేక్షించిన సీఎం. ఫలితాన్నిస్తున్న ముఖ్యమంత్రి నిరంతర సమీక్షలు, మానిటరింగ్. సీఎం సూచనలతో క్షేత్ర స్థాయి పర్యటనలతో వేగంగా కదిలిన యంత్రాంగం నిరంతర పర్యవేక్షణతో ఉదయం వరకు ఆహారం సిద్దం చేసి పంపిణీ చేపట్టిన అధికారులు . ముంపు ప్రాంతాల్లో స్వయంగా సీఎం రాత్రంతా తిరగడంతో వేగం పుంచుకున్న సహాయక చర్యలు వర్షంలోనే బోటు ఎక్కి బాధితుల వద్దకువెళ్లిన ముఖ్యమంత్రి. అటు సిఎం సమీక్షలు, ఇటు క్షేత్రస్థాయిలో పర్యటనలతో వరద సాయంపనులు వేగవంతం ముంపు ప్రాంతంలో రిలీఫ్. కనిపిస్తుంది.

## వరద బాధితుల కోసం 3వేల సౌరవిద్యుత్తు దీపాలను సిఎం

### చంద్రబాబుకు అందజేసిన ఇంధన శాఖ



సౌరవిద్యుత్తు దీపాన్ని సీఎం చంద్రబాబుకు అందజేస్తున్న ఇంధనశాఖ అదనపు ప్రధాన కార్యదర్శి విజయానంద్

**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ వరద బాధితుల కోసం 3వేల సౌర విద్యుత్తు దీపాలను ఏపీ సీఎం చంద్రబాబుకు ఇంధనశాఖ అందజేసింది. వరద ముంపు కారణంగా విజయవాడలో పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలిగింది. దీంతో ప్రత్యామ్నయచర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను ఆదేశించారు. దీంతో మంత్రి ఈ అంశాన్ని ఇంధనశాఖాధికారులతో సమీక్షించారు. ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్ మూడువుల సౌర విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేసారు. వీటిని సీఎం చంద్రబాబుకు ఇంధనశాఖ అందజేసింది. ఆయన ఆదేశాల మేరకు ఇంధనశాఖ వరద బాధితుల అందజేసేందుకు సన్నాహకాలు ప్రారంభించింది.

# క్రికెట్ బాల్ తెచ్చిన తంటా

**- రెండు సామాజికవర్గాల మధ్య ఘర్షణ.. పలువురికి తీవ్రగాయాలు**

**- చిత్తూరు జిల్లా వి.కోటలో ఉద్రిక్త పరిస్థితులు !**

**వి.కోట, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త** చిత్తూరు జిల్లా వి.కోట పట్టణంలో సోమవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రెండు సామాజిక వర్గాల మధ్య ఘర్షణలు చెలరేగగా దాడులు చోటు చేసుకోవడంతో పలువురు తీవ్రంగా గాయపడి ఆస్పత్రి పాలయ్యారు. అసలు పట్టణంలో ఏక్షణాన ఏ ం జరుగుతుందోననే ఆ ందోళన జనంలో నెలకొంది. ఇంతకీ కారణం ఓ క్రికెట్ బాల్ తెచ్చిన తంటా.. స్థానికుల కథనం మేరకు వివరాలిలా.. వి.కోట పట్టణ ం మసీదు వీధిలో సోమవారం కొందరు యువకులు క్రికెట్ ఆడుతుండగా క్రికెట్ బాల్ మరో సామాజిక వర్గానికి చెందిన వారి ఇంటి వద్ద పడింది. ఈ గొడవ చిలికి చిలికి గాలివానగా మారి భారీ ఉద్రిక్తతలకు దారి తీసింది. క్షణాల్లోనే రెండు సామాజిక వర్గాల వారు వందల సంఖ్యలో పోగై ఘర్షణలకు దిగారు. ఓ వర్గం వారు చేసిన దాడుల్లో మరో వర్గంకు చెందిన నేతలు, కార్యకర్తలు తీవ్రంగా గాయపడి ఆస్పత్రి పాలయ్యారు. ఇరు వర్గాల వారు భారీగా రోడ్లపైకి చేరుకోవడంతో వాహనాల రాకపోకలు సైతం ఆగిపోయాయి.

పలమనేరు డిఎస్పీ ప్రభాకర్‌నాయుడు వి.కోటకు చేరుకుని పరిస్థితి సమీక్షించి ఇరువర్గాల వారిని శాంతింపజేసే యత్నాలు చేపట్టారు. సోమవారం రాత్రి బాగా పొద్దుపోయేవరకు వి.కోట పట్టణంలో వాతావరణం కొంత అలజడిగానే కన్పించింది.


# రానున్న 24 గంటల్లో మళ్లీ భారీ వర్షాలు వాతావరణశాఖ హెచ్చరికలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** దేశవ్యాప్తంగా ఎదుర్కొంటున్న తుపాను భీభత్సం కొంతమేర క్షీణించింది. ఆస్నాతుపాను వాయవ్య అరేబియా సముద్రంనుంచి దక్షిణంవైపు, నైరుతివైపు కదలింది. దీనితో ఇదే ప్రాంతంలో అల్పపీడన ప్రభావం ఏర్పడుతుందని భారత వాతావరణశాఖ హెచ్చరించింది. రానురాను నైరుతిదిశనుంచి కదులుతూ క్రమేపీ క్షీణించి వాయవ్య అరేబియా సముద్రంలో అల్పపీడన ప్రభావం ఏ ర్ప డు తు ం ద ని తెల్చింది. రానున్న 24 గంటల్లో గుజరాత్‌ప్రాంతంలో తేలికపాటి వర్షాలు కురుస్తాయని, ఒకదశలో భారీ అతిభారీ వర్షాలు కూడా కురుస్తాయని అంచనావేసారు. ఇక మధ్యమహారాష్ట్రలో కూడా తేలికపాటినుంచి ఒకమోస్తరు వర్షాలుగా ప్రారంభం అయి అతిభారీ వర్షాలుగా మారతాయి. మరాట్వాడా ప్రాంతంలో ఒకమోస్తరు వర్షాలుంటాయి, విదర్భలో తేలికపాటి ఒకమోస్తరు వర్షం ఎక్కువ ప్రాంతాల్లో ఉంటుంది. కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కూడా కురుస్తాయని తూర్పుమధ్యప్రదేశ్‌లో తీరప్రాంతాలుగా ఉన్న చోట్ల ఒకమోస్తరునుంచి భారీ వర్షాలుంటాయి. పశ్చిమమధ్యప్రదేశ్‌లో రానున్న 24 గంటల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అంచనావేసింది. ఇక పశ్చిమమధ్యప్రదేశ్‌లో మంగళవారం కూడా వర్షాలు పడతాయని తెలిపింది. తూర్పురాజస్థాన్‌లో కూడా వర్షాల తాకిడి ఎక్కువ ఉంటుంది. తెలంగాణలో కూడా ఉత్తరతెలంగాణప్రాంతంలోనే వర్షాలు ఎక్కువ ఉంటాయని అంచనా. సౌరాష్ట్ర, కచ్‌ప్రాంతాల్లో ఒకమోస్తరునుంచి భారీ వర్షాలుకురుస్తాయని భారత వాతావరణశాఖ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర వెల్లడించారు. తెలంగాణలోనిన ఇర్మల్, నిజామాబాద్,



జగిత్యాల్, పెద్దపల్లె, మంచిర్యాల, కామారెడ్డి, సంగారెడినడ, మెదక్, అదిలాబాద్; కుమరంభీమ్ ఆసిఫాబాద్‌జిల్లాల్లోను విదర్భరీజియన్‌లో నాగ్‌పూర్, అకోలా, వార్ధ, వాషిమ్, బుల్డానా అమ్రవరి, చంద్రాపూర్, యావత్‌మల్ జిల్లాల్లో వర్షాలుంటాయని అంచనా. ఇక మరాట్వాడా ప్రాంతంలో పర్భని, హింగోలి, ఉస్మానాబాద్, లాతూర్, బీడ్, నాందేడ్ జిల్లాల్లో కూడా భారీ వర్షాలు వస్తాయని కేంద్రం వెల్లడించింది. గుజరాత్‌లోని వల్సాద్, తాపి, దహోద్, మహిసాగర్, అరవల్లి, సాగర్‌కంతా, నవ్‌సారి, సూరత్, నర్మద, భరూచ్, వదోదర, పంచమహల్ జిల్లాల్లోవర్షాలుంటాయి. పశ్చిమ మధ్యప్రదేశ్‌లో ఝుబుబా, అలిరాజ్‌పూర్, బర్వాని, మాంద్‌సౌర్, ఖర్గోన్, ధర్, ఇండోర్, రత్లాం, ఉజ్జయిని, ఖాండ్వా, దేవాస్, సెహోర్, షాజాపూర్, అగర్, మాల్వా జిల్లాల్లో ఒకమోస్తరునుంచి భారీ వర్షాలు కురుస్తాయని అంచనావేసారు.

# భూమికి చేరువగా గ్రహశకలం



**న్యూయార్క్, సెప్టెంబరు 2:** రెండు ఫుట్‌బాల్ మైదానాల సైజులో ఉన్న ఒక గ్రహశకలం ఈనెలలోనే భూమికి చేరువగా రానున్నది. 2024 ఒఎన్ అని పేరుపెట్టిన 720 అడుగుల వెడల్పయిన గ్రహశకలం ఈనెల 15న మనగ్రహంనుంచి 6.20 లక్షల మైళ్ల దూరంలో వెళుతుందని ఈ దూరం చాలా పెద్దదిగా కనిపించినా ఖగోళ పరంగా ఇది చాలా దగ్గర అని భావిస్తారు. ఇది కేవలం 2.6 రెట్లు సమానం అని ఖగోళ శాస్త్రవేత్తల అంచనా. మన గ్రహం అంటే భూ గ్రహం చంద్రుని మధ్య దూరం అన్నమాట. అయితే దీనివల్ల భూమికి ఎలాంటి ముప్పు ఉండబోదని కూడా శాస్త్రవేత్తలు స్పష్టంచేసారు. ఇలాంటి దగ్గరి విదానం ప్రతి సంవత్సరాలకు సగటున ఒక సారు మాత్రమే జరుగుతుందని వర్చువల్ టెలిస్కోప్ ప్రాజెక్టు తెలిపింది. ఉత్తర అర్ధ గోళంనుంచి కనిపించే ఈ గ్రహశకలం స్టార్‌గజర్‌లు ఖగోళ శాస్త్ర ఔత్సాహికులకు అరుదైన అద్భుత మైనదృశ్యాన్ని అందిస్తుంది. స్కైగేజర్స్ సెప్టెంబరు 15న మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రారంభం అయ్యే దాని విధానాన్ని చూడవచ్చని, వర్చువల్ టెలిస్కోప్ లైవ్‌ఫీడ్‌ద్వారా ఇటి స్పష్టమైన ఆకాశంతో టెలిస్కోప్‌లు లేదా బలమైన బైనాక్యులర్‌ల సాయంతో కూడా దీనిని గమనించవచ్చని శాస్త్రవేత్తలు వెల్లడించారు. గ్రహశకలం 2024 ఒఎన్ యొక్క ఫెలబై దాని కూర్పు వేగం, భ్రమణ కాలం కక్ష్యమార్గంపై కీలకమైన డేటాను సేకరించడానికి ఖగోళ శాస్త్రవేత్తలకుఅరుదైన ఎంతో అమూల్యమైన సమాచారాన్ని అందిస్తుందని తేలింది. భూమికి సమీపంలో ఉన్న వస్తువులు అంచనావేయదగిన మోడల్‌లను మెరుగుపరిచేందుకు మన సౌర వ్యవస్థ సంక్లిష్ట డైనమిక్స్‌పై వెలుగునిచ్చేందుకు ఈసమాచారం చాలా ముఖ్యమైనదని తేలింది. నాసా ప్రకారం గ్రహశకలాలు 4.6 బిలియన్ సంవత్సరాలక్రితం సౌరవ్యవస్థ ఏర్పడిన తర్వాత మిగిలిపోయిన రాతిముక్కలు, అన్ని గ్రహశకలాలు ఒకేపరిమాణం ఆకారంలో ఉండకపోయినా ఇంచుమించు ఒకేఆకృతిని పోలి ఉంటాయి. గ్రహశకలాలు సూర్యునినుంచి వేర్వేరు దూరాలలో వేర్వేరు ప్రదేశాలలో ఏర్పడినందున ఏ రెండు గ్రహశకలాలుఒకేలా ఉండవు. చాలా గ్రహశకాలు వివిధ రకాల రాళ్లతో తయారుచేయబడ్డాయి. అయితే కొన్నింటిలో నికెల్ మరియు ఇనుము వంటి మట్టిలేదా లోహాలు ఉంటాయి. నాసా నిరంతరం భూమికి సమీపంలో ఉన్న వస్తువులను ట్రాక్‌చేస్తుంది. మరియు వాటిపథాల డేటాబేస్‌ను నిర్వహిస్తుంది. 150 మీటర్లుకంటే పెద్ద వ్యాసం మరియు 4.6 మిలియన్ మైళ్ల అంటే 7.4 మిలియన్ కిలోమీటర్లుకంటే దగ్గరగా ఉన్న గ్రహశకలాలు ప్రమాదకర గ్రహశకలాలుగా పరిగణిస్తారు. ఇందుకోసం నాసా గ్రహశకలం విక్షేప సాంకేతికతలను అభివృద్ధిచేస్తోంది. డబుల్ ఆస్టరాయిడ్ రీడైరెక్షన్ టెస్ట్ మిషన్ అంతరిక్షంలో ఒక గ్రహశకలం గమనాన్ని మార్చడానికి పరిశోధనలు పరీక్షలు కొనసాగుతున్నాయి.



# ముంపు గ్రామాల ప్రజలకు మంత్రి భరోసా

## బాపట్ల వరద ప్రాంతాలలో మంత్రి గొట్టిపాటి పర్యటన

## 40వేలమందికి ఆహార పొట్లాలు పంపిణీ

## 500మందితో విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు

**అద్దంకి , సెప్టెంబర్ 2 ప్రభాతవార్త ::** బాపట్ల జిల్లాలోని వరద ముంపు ప్రాంతాలలో రాష్ట్ర విద్యుత్‌శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ జిల్లాయంత్రాంగం, ప్రజా ప్రతినిధులతో కలిసి సోమవారం పర్యటించారు. ముంపు ప్రాంతాలైన బొమ్మవానిపాలెం, కొల్లూరు, పెద్దలంక, అన్నవరపులంక, ఈపూరు లంకతోపాటు పలు ముంపు ప్రాంతాలలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటించి ప్రజలతో మాట్లాడి వారి ఇబ్బందులు తెలుసుకున్నారు. కృష్ణానది నుండి వరద ప్రవాహం ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా పెరుగుతుండంతో జిల్లా పరిధిలోని 9 లంక గ్రామాలు ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు వారిని వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికార యంత్రాంగాన్ని అదేశించారు. ఆస్తి, ప్రాణనష్టం లేకుండా చర్యలు చేపట్టాలని కూడ సూచించారు. వరద ముంపు ప్రాంత గ్రామాల ప్రజలను సురక్షితమైన పునరావాసకేంద్రాలకు తరలించేందుకు అందుబాటులో వున్న బోట్లను కూడ వినియోగించాలని అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో పర్యటించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహాయక చర్యలనుకూడ దగ్గర వుండి పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటి వరకు బాధితులకు అందిన సహాయ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పునరావాస కేంద్రాలలో ప్రజలు ఎవరూ ఆకలితో వుండ కూడదని అన్నారు. మంత్రి స్వయంగా ఆహార పోట్లాల తయారి విషయమై తన స్వొంత నియోజకవర్గమైన అద్దంకి ప్రాంతంలో 40వేలమందికి సరిపడ ఆహారపొట్లాలను సిద్దం చేయించి, బాపట్ల, పొన్నూరు, రేపల్లె, విజయవాడ పలు ప్రాంతాలలో వరద ప్రభావిత, పునరావాస కేంద్రాలకు ఆహార పోట్లాలను వాహనాలలో తరలించారు. అదే విధంగా జిల్లాలోను, రాష్ట్రంలోను, వరద, ముంపు ప్రాంతాలలో విద్యుత్ శాఖ చేపట్టవలసిన మరమ్మత్తులపై ఆశాఖ అధికారులతో సమీక్ష చేశారు. విద్యుత్‌శాఖ సంబంధించి ప్రత్యేక కంట్రోల్ రూంను ఏర్పాటు చేసి, ప్రజల కొరకు 1912 టోల్‌ఫ్రీ నంబరుకు కాల్ చేయాలని మంత్రి సూచించారు. వరద ప్రభావం ఎక్కువగా వున్న ప్రాంతాలలో రాష్ట్రంలోని మూడు డిస్కంల సిఎండిలకు నిరంతరం పర్యవేక్షణ బాధ్యతలను మంత్రి అప్పగించారు. వరద ప్రభావం ఎక్కువగా వున్న సిపిడిసిఎల్ పరిధిలో విద్యుత్ సమస్యలను చక్క దిదే ందుకు ఈపిడిసిఎల్ నుంచి 300మంది, ఎస్‌పిడిసిఎల్ నుంచి 200మందికి పైగా టెక్నిషియన్‌లను రప్పించినట్లు మంత్రి వెల్లడించారు. వరద ఉధృతి, దాని ప్రవాహం, తగ్గిన వెంటనే 200టీంలను రంగంలోకి దింపే అందుకు ప్రణాళికలు సిద్దంచేశామని మంత్రి వెల్లడించారు. ఎటువంటి విద్యుత్ సమస్యలున్న టోల్‌ఫ్రీ నెంబరు కాల్ చేయాలని మంత్రి పెర్కొన్నారు. ఈ పర్యటనలో ఆయన వెంట బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి, ఎస్.పి. తుషార్‌డూడీ, ఎమ్మెల్యేలు నక్కా ఆనందబాబు, నరేంద్రవర్మ, తదితరులు వున్నారు.

# విద్యార్థులు నూతన టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి

## - పద్మభూషణ్ సేనాపతి క్రిస్ గోపాలక్రిష్ణన్

**- ఘనంగా ఎస్ఆర్ఎం 4వ స్నాతకోత్సవం - 18మంది విద్యార్థులకు బంగారు పతకాలు**

**మంగళగిరి,సెప్టెంబర్ 2,ప్రభాతవార్త :** ఇంజినీరింగ్ విద్యార్థ్ధులు ఎప్పటికప్పుడు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని దేశాభివృద్ధి కి తోడ్పాటును అందించాలని పద్మభూషణ్ సేనాపతి క్రిస్ గోపాలక్రిష్ణన్ పిలుపునిచ్చారు. రాబోయే 30ఏళ్ళలో భారత్ ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలుస్తుందనీ, నేటి తరం విద్యార్థుల భాగస్వామ్యం కోసం ప్రపంచం ఎదురు చూస్తుందని ఆయన అన్నారు. సోమవారం మధ్యాహ్నం ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ 4వ స్నాతకోత్సవం వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ అరోరా అధ్యక్షతన ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గోపాలక్రిష్ణన్ డిగ్రీలు అందుకున్న విద్యార్థులకు పలు ఆచరణాత్మక సూచనలు చేశారు. గౌరవాతిథిగా హాజరైన స్విగ్గీ కంపెనీ సీఈవో రోహిత్‌కుమార్ మాట్లాడుతూ, సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు తమకున్న ప్రతిభకు పదును పెట్టాలని సూచించారు. వర్సిటీ వ్యవస్థాపక చాన్సలర్ డాక్టర్ టిఆర్ పారివేందర్ మాటా ్లడుతూ, మానవ జీవితం సవాళ్ళతో ముడిపడి ఉంటుందనీ, ఒకో క సమస్యను పరిష్కరించుకుంటూ విజయ శిఖరాలను చేరుకోవాల్సి ఉంటుందన్నారు. వర్సిటీ కులపతి డాక్టర్ పి. సత్యనారాయణన్ మాట్లాడుతూ పట్టభద్రులుగా పట్టాలు పొందడం విద్యార్థులకు మరిచిపోలేని మైలురాయి వంటిదన్నారు. వర్సిటీ అభివృద్ధికి సహకారం అందిస్తున్న ప్రతి ఒక్కరికి డాక్టర్ సత్యనారాయణన్ ధన్యవాదాలు తెలిపారు. 4వ సా ్నతకోత్సవం సందర్భంగా యూనివర ్సటీ మొత్తం 1018 మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రధానం చేసింది. ముఖ్యఅతిధి సేవాపతి క్రిస్ గోపాలక్రిష్ణన్, స్విగ్గి సీఈవో రోహిత్‌కుమార్, వర్సిటీ చాన్సలర్ సత్యనారాయణన్ లు ఈ పతకాలను విద్యార్థులకు అందించి ప్రశంసించారు. ప్రతిభ కనబరిచిన 28మంది విద్యార్థులు బంగారు, వెంట, కాంస్య పతకాలు అందుకున్నారు. అకడమిక్ డీన్ డాక్టర్ కల్లూరి వినాయక్ ఆధ్వర్యంలో 18మంది విద్యార్థులకు బంగారు పతకాలు, 5గురికి వెండి, 5గురికి కాంస్య పతకాలు ప్రధానం చేశారు. అదేవిధంగా 24మంది పిహెచ్ విద్యార్థులు, మరో 26మంది ఎంటెక్ విద్యార్థులు, 835మంది ఇంజినీరింగ్, 11మంది సైన్సెస్, 60మంది ఎంబిఏ, 29మంది





బిబిఏ, 3బికాం చదువులు పూర్తి చేసుకొని డిగ్రీలు అందుకున్నారు. వీరితోపాటు ఈశ్వరీ స్కూల్ ఆఫ్ లిబరల్ ఆర్ట్స్ నుంచి 30మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేశారు. అనంతరం అతిథులను డాక్టర్ టిఆర్ పారివేందర్, డాక్టర్ సత్యనారాయణన్, మనోజ్ అరోరా లు ఘనంగా సత్కరించారు. ఇద్దరికీ జ్ఞాపికలను ప్రధానం చేశారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్‌కుమార్, డీన్లు డాక్టర్ వినాయక్, ప్రొఫెసర్లు విష్ణుపథ్, ప్రొఫెసర్ సివి టామి, డాక ్టర్ భరద్వాజ్, డైరెక ్టర్లు అనూప్‌సింగ్, రేవతీ బాలకృష్ణన్, పంకజ్ రాయ్ ఫెర్నాండేజ్, సీఎఫ్ఎవో సుమ, అరుంధతీ తదితరులు పాల్గొన్నారు.

# టెండర్ల మాయాజాలం:శివయ్యకు శఠగోపం

## కుళ్లుతున్న టెంకాయ చిప్పలు: దుర్గంధ భరితంగా మండపాలు

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 2 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో టెండర్ల మాయాజాలంతో శివయ్యకు శఠగోపం పడుతుంది. రాహుకేతుదోష నివారణ పూజల ద్వారా ఆలయానికి వచ్చే టెంకాయ చిప్పల టెండర్ మాయాజాలంతో శివయ్య ఆదాయాలకు లక్షల్లో నష్టం వాటిల్లుతుంది. ఓ వైపు శివయ్యకు నష్టం మరో వైపు రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకునే భక్తులకు దుర్గంధం భరించలేక ముక్కుపుటలదిరే దుర్వాసనతో సతమతమౌతున్నారు. అయితే సంబంధిత అధికారులు టెండర్లు పిలుద్దామంటూ మీన మేషాలు లెక్కిస్తున్నారు. అధికార పార్టీ నాయకులేమో టెండర్లు తమ అనుచరులకే దక్కాలనే లక్ష్యంతో వ్యవహారించటం చర్చనీయాంశంగా మారింది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకునే భకక్తులు ఉపయోగించే టెంకాయ చిప్పలను దేవస్థానానికి వదలిపెడతారు. ఇలా నెలకు లక్ష టెంకాయలు రావాలన్నది లక్ష్యం. ఈ మేరకు దేవస్థానం టెండర్లను పిలిచి ప్రైవేటు కాంట్రాక్టర్‌కు బాధ్యతలు అప్పగించి లాభం సాధిస్తారు. అయితే గత ప్రభుత్వ హాయాం నుంచి టెండర్లు నియమనిబంధనలు అటకెక్కాయి. ప్రస్తుత పాలకులు కూడా ఆదే విధానాలను అమలు చేస్తున్నారు. దాంతో శివయ్య ఆదాయాలకు శఠోపం, భక్తులకు దుర్గంధం మిగులుతుంది. గత వారం రోజులుగా రాహుకేతుదోష నివారణ పూజలకు భక్తులు సమర్పిస్తున్న టెంకాయ చిప్పలను కాంట్రాక్టర్ లేకపోవటంతో దేవస్థానం అమ్ముకోలేక కొన్ని వందల బస్తాలు కట్టి రూ.500 పూజా రాహుకేతు మండపం లోనూ, వెనుక పడేసారు. 15రోజులుగా ఇవి కుళ్ళి దుర్గంధం వెదజల్లుతుంది. ఇక మరి కొన్ని పోటు పై భాగంలో వేసారు. వర్షాలు కురు స్తుండటంతో అవి కుళ్లి పోయాయి. అవి దేనికి పనికి రాకుండా పోయాయి. ఆలయంలోని పూజా మండపాల్లో అడుగు పెట్టాలంటే ముక్కు పుటలదిరే దుర్వాసనతో భకక్తుఉ ఇబ్బందులు వ డు తు న్నా రు. అయితే దేవస్థానం అధికారులేమో టెండర్లు పిలుస్తున్నామంటూ కాలయాపన చేస్తున్నారు. కాళహస్తీశ్వరాలయంలో టెండర్ల నిర్వహణ ప్రహసనంగా మారింది. టెంకాయ చిప్పల సేకరణకు సంబంధించి పరిశీలించగా గతంలో కాంట్రాక్టర్ ఏడాదికి రూ.77లక్షలు చెల్లించి పాడుకున్నారు. అయితే ఆతని టెండర్ ఆగస్టు 15తో పూర్తి కావస్తుండటంతో తనకు నష్టం వాటిల్లిందని రూ.60 లేదా 61లక్షలకు అప్పగిస్తే కొనసాగుతానని దేవస్థానంను కోరారు. అయితే దేవస్థానం టెండర్‌ను పిలిచారు. కొత్తగా టెండర్ రూ.52లక్షలకు దాఖలైంది. అయితే దేవాదాయశాఖ ఉన్నతాధికారులు తక్కువ మొత్తం కాబట్టి ఇవ్వటానికి వీలు లేదన్నారు. మళ్ళీ టెండర్ పిలవమన్నారు. ఇప్పటికే 20రోజుల నుంచి దేవస్థానంకు వచ్చిన కొబ్బరి చిప్పలు కుళ్ళి దుర్గంధం వెదజల్లుతుంది. వీటిని దేవస్థానమే అయినా స్థానికంగా వేలం వేసి అమ్మవచ్చు. కానీ అలా చేయరు. ఇప్పటికే లక్ష టెంకాయలు కుళ్ళుతున్నాయి. గతంలో టెండర్ దారుడు ఆర్నెల్ల సొమ్ములు చెల్లించి మిగిలింది బ్యాంకు గ్యారంటీ ఇవ్వాలి. కానీ నిబంధనలను మార్చారు. పాడుకున్న సొమ్ము అంతా ఒకే సారి చెల్లించాలనే నిబంధన విధించారు. దాంతో కాంట్రాక్టర్లు భయపడుతున్నారు. టెండర్లు పిలిచాము! శ్రీకాళహస్తీశ్వరాలయంలో కొబ్బరి చిప్పల దుర్గంధం గురించి సంబంధిత ఎఇఒ హేమామాలినిని వివరణ కోరగా టెండర్లు పిలిచామని కానీ కాంట్రాక్టర్లు ముందుకు రాలేదని మరోసారి మంగళవారం టెండర్ పిలిచినట్లు వివరించారు. కుళ్ళుతున్న టెంకాయ చిప్పల గురించి వివరణ కోరగా భనరదపరుస్తున్నామన్నారు.



మండపాల్లో కుళ్లిన కొబ్బరి చిప్పలు

# సామాజిక ఆహార అలవాట్ల మార్పుతోనే పోషకాహార లోపనివారణ: గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**హైదరాబాద్, సెప్టెం బరు 2, ప్రభాతవార్త:** సామాజిక, ఆహారపు అలవాట్ల మార్పుతో పోషకాహార లోపాన్ని నివారించవచ్చని గవ ర్నర్ జిష్ణుదేవ్ వర్మ పేర్కొన్నారు. పోషణ్ మాస్ (జాతీయ పోష కాహార మాసోత్స వం) సందర్భంగా కేంద్ర సమాచార సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయంలో నిర్వహించిన సమగ్ర సమాచార, అవగాహన కార్యక్రమాన్ని గవర్నర్ బిష్ణుదేవ్‌వర్మ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వివిధ రకాల సంస్కృతులు, భాషలతో కూడిన వైవిధ్యభరితమైన మన దేశంలో పోషకాహార అంశాలపై అవగహనతో కూడిన సమాచారాన్ని ప్రజలందరికి చేరవేయడం సవాలుగా మారిందన్నారు. పీఐబీ, సీబీసీ అదనపు డైరె క్టర్ జనరల్ శ్రుతి పాటిల్ మాట్లాడుతూ ఇటీవల ప్రసారమైన మన్ కీ బాత్ కార్యక్రమంలో చిన్నారులకు పోషకాహార ఆవశ్యకత గురించి ప్రధాని ప్రస్తావించారన్నారు.

# ప్రభుత్వాస్పత్రుల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలి



సోమవారం సచివాలయంలో ప్రభుత్వ ఆస్పత్రులు, మెడికల్ కాలేజీల్లో సెక్యూరిటీ బలోపేతంపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

## ప్రతి ఆస్పత్రిలో సెక్యూరిటీహౌస్‌ను నిర్మించాలి

### హాస్పిటళ్లలో భద్రతపై వైద్య ఆరోగ్య మంత్రి దామోదర రాజనర్సింహ సమీక్ష

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో భద్రతను కట్టుదిట్టంచేసి మహిళా వైద్యులు, నర్సింగ్ ఆఫీసర్లు, సిబ్బందికి రక్షణగా షీం టీంలను ఏర్పాటు చేయాలని వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. అలాగే, అన్ని టీచింగ్ హాస్పిటల్స్‌లో అవుట్ పోస్టులు శాశ్వత ప్రాతిపదికన నిర్మించడానికి చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సోమవారం సచివాల యంలో ప్రభుత్వ ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలలో సెక్యూరిటీ బలో పేతంపై సుప్రీం కోర్టు ఇచ్చిన నిబంధనలపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ప్రభు త్వం 2008లో రూపొం దించిన ప్రివెన్షన్ ఆఫ్ వయొలెన్స్, డ్యామేజ్ టు ప్రాపర్టీ యాక్ట్‌పై చర్చించారు. ఈ సంద ర్భంగా మంత్రి దామోదర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న టిమ్స్ ఆసు పత్రులలో ఇప్పటికే పోలీస్ అవుట్ పోస్టులను నిర్మించేందుకు స్థలాన్ని కేటాయించామన్నారు. రాష్ట్రంలోని 10 టీచింగ్ ఆసుపత్రులలో ఇప్పటికే పోలీస్ అవుట్ పోస్టులను నిర్మించడం జరిగిందన్నారు. ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలు తప్పనిసరిగా ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీ రెగ్యులేషన్స్ యాక్ట్ 2015 ప్రకారం గుర్తింపు పొంది ఉండాలని ఆదేశించారు. రాష్ట్రంలోని పిహెచ్‌సి నుంచి అన్ని ఏరియా హాస్పిటల్స్ వరకు ఆసుపత్రులలో భద్రతను కట్టుదిట్టం చేసేందుకు సిసి కెమెరాలను స్థానిక పోలీస్ స్టేషన్లకు అనుసంధానం చేయాలని ఆదేశించారు. భద్రతపై స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్‌వోపి) రూపొందించాలనీ, ఆసుపత్రి వైద్య శాఖ అధికారులు, స్థానిక పోలీసులు సమన్వయం చేసుకుని భద్రతను బలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టాలనీ, ఆసుపత్రులలో మహిళా డాక్టర్లు, నర్సింగ్ స్టాఫ్, సిబ్బంది భద్రతపై సుప్రీం కోర్టు ఇచ్చిన నిబంధనలపై హాస్పిటల్ సేఫ్టీ కమిటీని నియమించాలన్నారు. సుప్రీం కోర్టు ఇచ్చిన నిబంధనల మేరకు రాష్ట్ర జిల్లా స్థాయిలలో హాస్పిటల్స్ సేఫ్టీ భద్రతాపరమైన నియమాలను రూపొందించాలనీ, ఈ నెల 14లోగా రిపోర్టు సమర్పించాలని ఆదేశించారు. అలాగే, ఆసుపత్రి వైద్యులు నర్సులు భద్రతలో భాగంగా నమోదైన కేసులను యాక్ట్ 11 ఆఫ్ 2008 ప్రకారం రిజిస్టర్ చేయాలని ఈ సమీక్షలో నిర్ణయించారు. ఇప్పటివరకు నమోదైన కేసుల వివరాలను వెంటనే సమర్పించాలన్నారు. ఉమ్మడి 10 జిల్లాల ప్రాతిపదికన ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసి కేసుల విచారణ వేగవంతం అయ్యేలా కృషి చేయాలన్నారు. హోం శాఖ, వైద్య, ఆరోగ్య శాఖ విడివిడిగా సంయుక్తంగా చేపట్టాల్సిన చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రతీ ఆసుపత్రిలో సెక్యూరిటీ హౌజ్‌ను ఏర్పాటు చేయాలనీ, వైద్యులు, నర్సింగ్ ఆఫీసర్లు, సిబ్బంది భద్రతకు అవసరమైన అన్ని పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమీక్షలో రాష్ట్ర హోం శాఖ ముఖ్య కార్యదర్శి రవిగుప్తా, ఎస్పీఎఫ్ అదనపు డైరెక్టర్ జనరల్ అనిల్ కుమార్, ప్రజారోగ్యం కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్‌వి కర్ణన్, రాష్ట్ర న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి, డీఎంఈ డా.వాణి, నిమ్స్ డైరెక్టర్ డా.బీరప్ప, వివిపి కమిషనర్ డా.అజయ్ కుమార్, ఎంఎన్‌జె హాస్పి టల్ డైరెక్టర్ డా.శ్రీనివాసులు, ఎస్పీఎఫ్ అధికారి త్రినాథ్ పాల్గొన్నారు.

## వరద బాధితులకు అండగా నిలవండి

### భారీ వర్షాల నేపథ్యంలో బిజెపి కార్యకర్తలకు జెపి నడ్డా పిలుపు

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** తెలంగాణలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, వరదలపై కేంద్ర మంత్రి జెపి నడ్డా ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డికి ఫోన్ చేసి పరిస్థితులను తెలుసుకున్నారని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, అధికార ప్రతినిధి ఎన్వీసుభాష్‌లు తెలిపారు. భారీ వర్షాలకు పలువురు మృత్యువాత పడటం, ప్రజల ఆస్తులు ధ్వంసం అవడం, పెద్ద ఎత్తున రైతుల పంటపొలాలు దెబ్బతినడంపై విచారం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ సహాయ కార్యక్రమాలు చేపట్టాలని కిషన్‌రెడ్డికి సూచించారు. ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఆహారం, తాగునీరు అందించాలన్నారు. సహాయ, పునరావాస కార్యక్రమాల్లో పాల్గొనాల్సిందిగా రాష్ట్ర నాయకత్వానికి, కార్యకర్తలకు ఆదేశాలు జారీ చేయాలని కిషన్‌రెడ్డికి సలహా ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

## ఓయో, ఫ్యాబ్ హోటళ్ల నిర్వాహకులతో మహిళా భద్రతా విభాగం డిజి భేటీ

### మహిళలు, చిన్నారుల భద్రతపై కీలక సూచనలు

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** మహిళలపై జరుగుతున్న నేరాలను నివారించేందుకు రాష్ట్ర మహిళా భద్రతా విభాగం (డబ్ల్యుఎస్‌డబ్ల్యు) తీసుకుంటున్న చర్యలలో భాగంగా ఓయో, ఫ్యాబ్ హోటళ్ల నిర్వాహకులతో ఈ విభాగం డిజి శిఖా గోయల్ సోమవారం భేటీ అయ్యారు. ఓయో, ఫ్యాబ్ హోటళ్లకు వచ్చే సందర్శకులు ము ఖ్యంగా మహిళలు, చిన్నారుల రక్షణకు చేబట్టాల్సిన చర్యలను ఆమె ఈ సందర్భంగా వివరించారు, లక్డికాపూల్‌లోని డబ్ల్యుఎస్‌డబ్ల్యు కార్యాలయంలో జరిగిన ఈ భేటీ లో ఓయో, ఫ్యాబ్ హోటళ్ల తరపున ఆశిష్ సౌరవ్, సోవనా ష్రోఫ్, అనుపం సాహత్, దీప్ జైన్, ఇంతియాజ్, ఫారుఖీ పింజారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర భంగా శిఖా గోయల్ మాట్లాడుతూ ఓయో, ఫ్యాబ్ హోటళ్లకు వచ్చేవారి ఐడి కార్డులతో పాటు పూర్తి వివరాలను తీసుకోవడంతో పాటు వాటిని రిజిస్టర్‌లో నమోదు చే యాలని సూచించారు. సందర్శకులు వుండే గది బయట, వారు తిరిగే ప్రాంతాలలో సిసి కెమెరాలు కచ్చితంగా పనిచేసేలా చూడాలని సూచించారు. సందర్శకుల ఐడి కార్డులు అసలైవిగా వుండాలని ఆమె అన్నారు. సందర్శకుల గదిలో అత్యవసర సమయంలో సంప్రదించేందుకు పోలీసు నంబర్లు వుండేలా చూడాలని ఆమె తెలిపారు. హోటళ్లలో ఎలాంటి అసాంఘీక కార్యకలాపాలకు తావు వుండకూడదని, సందర్శకులు కూడా నిబంధనలు పాటించేలా చూడాలపి ఆమె ఈ సందర్భంగా కోరారు. హోటళ్ల నిర్వాహకులు నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆమె సూచించారు. నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళా భ ద్రతా విభాగం అధికారులు, స్థానిక పోలీసులతో కలిసి హోటళ్ల నిర్వాహకులతో తరచూ భేటీ అవుతుందని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో డబ్ల్యుఎస్‌డబ్ల్యు అధికా రులు పలువురు పాల్గొన్నారు.



మర్కజి మిలాద్ జులూస్ కమిటీ సభ్యులతో భేటీ అయిన కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి.

## మిలాద్ ఉన్‌నబీ నేపథ్యంలో మర్కజి మిలాద్ జులూస్ కమిటీతో కమిషనర్ భేటీ

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** ముస్లింలకు పవిత్రమైన మిలాద్ ఉన్‌నబీ వేడుకలు ఈ నెల 19న నిర్వహించేందుకు మతపెద్దలు అంగీకరించిన నేపథ్యంలో మర్కజి మిలాద్ జులూస్ కమిటీ సభ్యులతో కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి సోమవారం భేటీ అయ్యారు. కమాండ్ కంట్రోల్‌లో జరిగిన ఈ భేటీ సందర్భంగా కమిషనర్ కమిటీ సభ్యులకు కీలక సూచనలు చేశారు. మిలాద్ ఉన్‌నబీ వేడుకలు సాఫీగా నిర్వహించేలా చూడాలని ఆయన కోరారు. ఎక్కడ అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా చూడాలని కమిషనర్ కోరారు. మత సామరస్యానికి ప్రతీకగా ఉన్న హైదరాబాద్‌లో ఈ వాతావరణం మరింత పదిలంగా ఉండేందుకు అందరు సహకరించాలని ఆయన కోరారు. ఈ వేడుకల రోజున జరిగే ర్యాలీ సాఫీగా సాగేలా కమిటీ సభ్యులు, మతపెద్దలు పోలీసుల సూచనలను పాటించాలని, ఆయన సూచించారు. కార్యక్రమంలో అదనపు పోలీసు కమిషనర్ విక్రంసింగ్‌మాన్ (శాంతిభద్రతలు), దక్షిణమండల డిసిపి స్నేహామెహ్రా తదితరులు పాల్గొన్నారు.

## రాజశేఖర్‌రెడ్డి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర

### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ స్వర్గీయ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి సంక్షేమం అభివృద్ధి విధానాలతో ప్రజలలో చెరగని ముద్ర వేశారని దేశం ఉన్నంత కాలం ఆయన హృదయాల్లో గూడుకట్టుకొని ఉంటారని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో వైఎస్‌ఆర్ రాజశేఖర్‌రెడ్డి వర్థంతి జరిపారు. రాజశేఖర్‌రెడ్డి ఒక ముఖ్యమంత్రిగా కాకుండా సహచరుడిగా అందరితో కలిసి ఉండేవాడని గుర్తుచేసుకున్నారు. ఆయన ఆరోగ్యశ్రీ పేదల ఇళ్ళ పథకం, ఫీ రియంబర్స్‌మెంట్ ,రుణమఫి ఇలా ఎన్నో అమల్లోకి తెచ్చారు అన్నారు. గాంధీభవన్‌లో వైఎస్‌ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్, ఎంపి అనిల్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్, రోహిన్‌రెడ్డి చల్లా నర్సింహారెడ్డి నిరంజన్‌కుమార్‌రావు, అల్లం భాస్కర్ మెట్టుసాయికుమార్ బొజ్జ సంధ్యారెడ్డి, ప్రేమలత అగార్వాల్ తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి పిజిఇసెట్ వెబ్‌ఆప్షన్లకు అవకాశం

### 9న సీట్ల కేటాయింపు

### 10 నుంచి 13 వరకు కాలేజీల్లో చేరాలి

### అడ్మిషన్ల కన్వీనర్ రమేశ్‌బాబు

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లోని పీజీ ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన పీజీఈసెట్-2024కి సంబంధించి రేపటి(సెప్టెంబర్ 4) నుంచి వెబ్ ఆప్షన్లకి అవకాశం కల్పించారు. 4, 5 తేదిల్లో వెబ్ ఆప్షన్లకి వకాశం కల్పించినట్టు అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ పి రమేష్ బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వారికి ఈ నెల 6న ఎడిట్ ఆప్షనకి అవకాశమిచ్చారు. అనంతరం వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి ఈ నెల 9న సీట్ల కేటాయింపు చేయనున్నారు. సీటు పొందిన విద్యార్థులు ఈ నెల 10 నుంచి 13 వరకు ఆయా ఇంజనీరింగ్ కాలేజీల్లో చేరాలని సూచించారు. జులై 20న ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను జారీ చేయగా.. జులై 30 నుంచి ఆగస్టు 24 వరకు వివరాలను అప్‌లోడ్ చేయడానికి అవకాశమిచ్చారు. ఆగస్టు 25న కౌన్సెలింగ్‌కి అర్హులైన వారి పేర్లను ప్రకటించారు. వారికి రేపు, ఎల్లుండి వెబ్ ఆప్షన్లకి అవకాశం కల్పించగా.. 9న సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు.

## హెచ్‌ఎండిఎ ఆధ్వర్యంలో లక్ష మట్టిగణనాథులు సిద్ధం

### రేపటి నుంచి 33 ప్రాంతాల్లో ఉచితంగా పంపిణీ

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** హెచ్‌ఎండిఎ ఆధ్వర్యంలో లక్ష మట్టి గణపతులను పంపిణీ చేసేందుకు అధికారులు సిద్ధం చేశారు. ఎనిమిది ఇంచుల మట్టి గణపతులను లక్ష వరకు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఎన్‌జిఓలు, హెచ్‌ఎండిఎ ఆధ్వర్యంలో 33 ప్రాంతాలలో ఈ మట్టి గణపతులను పంపిణీ చేస్తున్నామని, సెప్టెంబరు 4వ తేది నుంచి 6వ తేది వరకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతులను పూజిద్దాం అనే నినాదంతో ఎకో గణేషా, గ్రీన్ గణేషా, క్లే గణేషా పేరుతో హెచ్‌ఎండిఎ 2017 ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది. నగర వ్యాప్తంగా ఎంపిక చేసిన 33 ప్రాంతాలలో ఈ మట్టిగణపతులను ఉచితంగా అందిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

## వరద సహాయక చర్యల్లో పాల్గొనాలి

### పార్టీ శ్రేణులకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని పిలుపు

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత నాలుగు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో వరదలు సంభవిస్తున్నాయని.. వరద సహాయక చర్యల్లో చురుకుగా పాల్గొనాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పార్టీ కేడర్‌ను ఆదేశించారు. భారీ వర్షాలతో కొన్ని జిల్లాల్లో వరదలు సంభవించాయని.. వాటితో ప్రాణనష్టం, ఆస్థినష్టం కూడా జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 18 మంది మరణించారని.. అసంక్యాక ప్రజానీకం నిరాశ్రయులయ్యారని గుర్తు చేశారు. చెరువులు, వాగులు కట్టలు తెగడంతో లోతట్టు ప్రాంతాలు మునిగి పోయాయని.. రహదారులపైకి నీరు రావడంతో రాకపోకలకి తీవ్ర అంతరాయం కలిగిందన్నారు. ఈ విపత్తులో వరద బాధితులను ఆదుకోవడానికి తక్షణమే పార్టీ శ్రేణులు కదలి సహాయక కార్యక్రమాల్లో పాల్గొనాలని తమ్మినేని పిలుపునిచ్చారు. వరదల కారణంగా నష్టపోయిన ప్రజలను ఆదుకోవడానికి తక్షణమే ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని తమ్మినేని డిమాండ్ చేశారు. మరణించిన కుటుంబాలకి ప్రభుత్వం ఆర్తికసాయం అందించి ఆదుకోవాలన్నారు. వరదల నేపథ్యంలో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వాటి నివారణకు తాత్కాలిక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర సర్కార్‌ని డిమాండ్ చేశారు. దెబ్బతిన్న పంటలను అంచనా వేసి నష్టపరిహారం అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గండ్లుపడిన కట్టలు, తెగిన చెరువులకి దెబ్బతిన్న రహదార్లకి వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు.



సంజయ్ దీక్షను విరమింపజేస్తున్న ఎంపి ఆర్.కృష్ణయ్య, మాజీ ఎంపి విహెచ్, కృష్ణమోహన్ తదితరులు

## కులగణనపై ప్రభుత్వం అఖిలపక్షం ఏర్పాటు చేయాలి

### రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** స్థానిక ఎన్నికలల్లో బిసి రిజర్వేషన్లను 42శాతంకు పెంచాలని గతతొమ్మిది రోజులుగా హైదరాబాద్ హాస్పిటల్‌లో ఆమరణ నిరాహారదీక్ష చేసునతన్న బిసి యూత్ అధ్యక్షులు సంజయ్ ఆమరణ నిరాహారదీక్ష తొమ్మిదోరోజుకు చేరుకుంది. ఈనేపథ్యంలో సంజయ్ ఆరోగ్యం బాగా క్షీణించడంతో సోమవారం ఎంపి.ఆర్.కృష్ణయ్యతోపాటు మాజీ ఎంపి. వి.హనుమంతరావు, బిసి కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ తదితరులు హాస్పిటల్‌కి వెళ్ళి సంజయ్‌కి నచ్చజెప్పి దీక్ష విరమింపజేశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వం బిసిరిజర్వేషన్ల పెంపు విషయంలో స్పష్టమైన విధానం అమలు చేయడం లేదన్నారు. కులగణన చేసి బిసి రిజర్వేషన్లు పెంచడానికి అభ్యంతరం ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వం ఏర్పడి 8నెలలు గడుస్తున్నా కులగణను చేపట్టడంతో జాప్యం చేయడం బిసిల వ్యతిరేక చర్యే అని ఎన్నికలకు ముందు కామారెడ్డి బిసి డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. బిసిల ఓట్లతో అధికారంలోకి వచ్చి, హామీలను అమల్లోకి తేకుండా నిర్లక్ష్యం వహించడం సరికాదని కావున ప్రభుత్వం వెంటనే స్పందించి అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బిసిసంక్షేమసంఘం జాతీయకన్వీనర్ గుజ్జకృష్ణ, బిసి ఫ్రంట్ చైర్మన్ గొరిగె మల్లేష్‌యాదవ్, పోతుల నరేందర్, రామకృష్ణ, నీలవెంకటేష్, జయంతి, రవియాదవ్ తదితరులు ఉన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో పార్టీ నేతలకు నోఎంట్రీన

### టిసిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలు పారదర్శకంగా సజావుగా జరగాలంటే రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఎవరు ప్రత్యక్షంగా పాల్గొకూడదని ఏఐసిసి ఆదేశాలను తూచతప్పకుండా పాటించాలని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. గాంధీభవన్‌లో యువజన ఎన్నిక నిర్వహణ సమావేశంలో ఆయన పాల్గొంటూ ఎంపిలు, ఎమ్మెల్సీలు ఎమ్మెల్సీలు, డిసిసి అధ్యక్షులు సినియర్ నాయకులకు ఏఐసిసి సూచనలు పాటించాలని కోరారు. యువజన కాంగ్రెస్ ఎన్నికలు ఏలాంటి ప్రలోభాలు లేకుండాజరగాలని సూచించారు. సంస్థాగత ఎన్నికలు ప్రజ్యామికంగా ఆరోగ్యకరమైన పోటీతో జరగాలని తెలిపారు.

## బిజెపి సభ్యత్వ నమోదు ప్రారంభోత్సవం వాయిదా

### మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో భారీ వర్షాలు జనజీవనాన్ని అతలాకుతం చేస్తున్న నేపథ్యంలో మంగళవారం నిర్వహించాల్సిన బిజెపి సభ్యత్వ నమోదు ప్రారంభోత్సవ కార్యక్రమం వాయిదా వేసినట్లు మాజీ ఎమ్మెల్సీ రాంచందరావు తెలిపారు. ముందుగా నిర్ణయించిన ప్రకారం మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అధ్యక్షతన కార్యక్రమం ప్రారంభం కావాల్సి ఉన్నప్పటికీ భారీ వర్షాల నేపథ్యంలో అధిష్టానం సూచన మేరకు ఈ కార్యక్రమాన్ని వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకున్నా మని, కొత్త తేదిని త్వరలో ప్రకటిస్తామన్నారు. అదేవిధంగా భారీ వర్షాలు, వరదల పరిస్థితులపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో పాటు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌లు ప్రధాని మోడి, కేంద్ర హోంమంత్రి అమిత్ షా దృష్టికి తీసుకుని వెళ్లినట్లు తెలిపారు. వరద భీభత్సం, విపత్తు దృష్ట్యా సకాలంలో స్పందించి రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలని సూచించారన్నారు. పలు జిల్లాల్లో భారీ వర్షం, వరదలతో వాటిల్లిన నష్టంపై సమీక్షించి, కేంద్ర ప్రభుత్వం తరుపున అవసరమైన సహాయక చర్యలు అందించేలా చర్యలకు ఆదేశాలు జారీ చేశారన్నారు. వరద బాధితులకు బిజెపి నాయకులు, కార్యకర్తలు సహాయం అందించాలన్నారు. సహాయక చర్యల్లో పాల్గొనాలని ప్రధాని మోడి, జాతీయ అధ్యక్షులు నడ్డా, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పిలుపునిచ్చారన్నారు.

## గణేశ ఉత్సవాలు, మిలాద్ ఉన్‌నబీ నేపథ్యంలో ఎస్‌ఐలకు కొత్వాల్ దిశానిర్దేశం

### విధినిర్వహణలో రాజీపడకూడదని హితవు

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** ఈ నెల ఏడవ తేదీన మొదలవున్న గణేశ ఉత్సవాలు, ఇదే నెల 19న జరగనున్న మిలాద్ ఉన్‌నబీ వేడుకల నేపథ్యంలో నగర పోలీసు విభాగంలోని శాంతి భద్రతలు, ట్రాఫిక్ విభాగాలకు చెందిన ఎస్‌ఐలతో కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి సోమవారం భేటీ అయ్యారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ ఆడిటోరియంలో జరిగిన ఈ భేటీలో యువ ఎస్‌ఐలు విధుల్లో ఎలా వ్యవహరించాలనే దానిపై కమిషనర్ దిశానిర్దేశం చేశారు. కొత్తగా పోలీసు శాఖలో ఎస్‌ఐలుగా చేరిన వారు భవిష్యత్తులో అనేక పదవులను అధిరోహించాల్సి ఉందని, వీటన్నింటికి ఎస్‌ఐ లుగా నిర్వహించే విధులే పునాదిగా ఉంటాయని ఆయన అన్నారు. జంట నగరాలలో జరిగే అతిముఖ్యమైన వేడుకల్లో గణేశ ఉత్సవాలు ఒకటని 11 రోజులపాటు సాగే ఈ ఉత్సవాల్లో పోలీసుల విధినిర్వహణపైనే అంతా ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు. ఆయా ప్రాంతాలలో గల ప్రజలు, గణేశ మండపాల నిర్వాహకులతో సమన్వయమై ఎస్‌ఐలు రాబోయే గణేశ ఉత్సవాలతోపాటు అనంతరం జరిగే మిలాద్‌ఉన్‌నబీ వేడుకలు ప్రశాంతంగా ముగిసేలా కృషి చేయాలని, ఎక్కడా తేడా రాకుండా చూడాలని, అసాంఘిక శక్తులను నిలువరించాలని శ్రీని వాస్‌రెడ్డి కోరారు. యువ ఎస్‌ఐలలో అనేక ంది భవిష్యత్తులో ఎస్‌పిల వరకు పదోన్నతులు అందుకునే వీలుందని, కొందరికి ఐపిఎస్ ర్యాంకు కూడా రావచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు పోలీసు కమిషనర్లు విక్రం సింగ్‌మాన్ (శాంతి భద్ర తలు), విశ్వప్రసాద్ (ట్రాఫిక్), జాయింట్ పోలీ సు కమిషనర్ (పరిపాలన) గజారావు భూపాల్, డిసిపిలు శిల్పవల్లి, చైతన్యకుమార్ తదిత రులు పాల్గొన్నారు. వేడుకలు సాఫీగా సాగేందు కు క్షేత్రస్థాయిలోని ఎస్‌ఐలు చేసే కృషి కీలకంగా ఉంటుందని కమిషనర్ తెలిపారు. ఈ విషయంలో శాంతిభద్రతలతోపాటు ట్రాఫిక్ విభాగాలకు చెందిన



కమాండ్ కంట్రోల్ ఆడిటోరియంలో ఎస్‌ఐలతో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి.

## తాగునీరు సరఫరాలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

### ఆయా బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

### పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త** గ్రేటర్ పరిధిలో తాగునీటి సరఫరాలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం. దానకిషోర్ అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో సోమవారం మాసాబ్‌టాంక్‌లోని టియుఎఫ్‌ఐడిసి కార్యాలయంలో జలమండలి ఎండి అశోక్‌రెడ్డి, ఈడి మాయంక్ మిట్టల్‌తో పాటు ఉన్నతాధికారులతో తాగునీటి సరఫరా సమావేశం నిర్వహించారు. సివరేజ్, తాగునీటి సరఫరాలో ఎదురయ్యే సమస్యలను దూరం చేసేందుకు జీఎం, డిజీఎం, మేనేజర్లు, ఇతర సిబ్బంది, క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు. వర్షాల వల్ల తాగునీరు కలుషితమయ్యే అవకాశం ఉన్నందున నీటిని సేకరించింది మొదలు వినియోగదారులకు సరఫరా చేసే వరకు నిల్వ చేయడం శుద్ది ప్రక్రియ, క్లోరినేషన్, పంపింగ్, ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్‌పై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో జలమండలి అధికారులు, జిహెచ్‌ఎంసి అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. వాటర్ లాంగింగ్ పాయింట్‌లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ముంపు ప్రాంతాల్లోని నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలని అధికారులను ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశాలు జారీ చేశారు. సాధ్యమైన ప్రాంతాల్లో క్లోరిన్ బిల్లలను పంపిణీ చేయాలన్నారు. కలుషిత సరఫరా అయ్యే ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. పనిచేసే ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మ్యాన్‌హోల్స్ తెరవకుండా చూడాలన్నారు. కంట్రోల్ రూం ఏర్పాటు చేసి ప్రజాఫిర్యాదులపై సత్వరమే స్పందించాలని సూచించారు. భారీ వర్షాలకు జలమండలికి చెందిన ఆస్తుల నష్టం వివరాలను అందజేయాలన్నారు.

## కులగణనకు 48 గంటల్లో రూట్‌మ్యాప్ ప్రకటించాలి

### బిసి రిజర్వేషన్లు పెంచాకే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలి : కలెక్టరేట్ ముట్టడిలో జాజుల శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరిక

**హైదరాబాద్ (నాంపల్లి), సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కులగణన చేపట్టడానికి 48గంటల్లో రూట్‌మ్యాప్ ప్రకటించాలని, బిసి రిజర్వేషన్లు పెంచిన తర్వాతే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని, లేకుంటే సెప్టెంబరు 3వ వారంలో లక్షలాదిమందితో హైదరాబాద్‌ను దిగ్బందిస్తామని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరించారు. ఈ డిమాండ్‌తోనే బిసి సంక్షేమ సంఘం రాష్ట్రవ్యాప్త కలెక్టరేట్‌ల ముట్టడికి ఇచ్చిన పిలుపుమేరకు ఈరోజు హైదరాబాద్ జిల్లా కలెక్టరు కార్యాలయం ముందు కుందారం గణేష్‌చారి ఆధ్వర్యంలో పెద్దయెత్తున నినాదాలుచేస్తూ కలెక్టరు కార్యాలయంలోకి దూసుకెళ్లారు. ఉద్యమకారులు పోలీసులకు మధ్య తోపులాట అనంతరం జాజుల శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలో బిసి ప్రతినిధుల బృందం జిల్లా కలెక్టరు అనుదీప్ దుశెట్టికి విజ్ఞాపనపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ సమగ్ర కులగణన చేపట్టాలని ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి 8నెలలుగా వివిధ రూపాల్లో ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు కాలయాపనతో నిర్లక్ష్యం వహిస్తోందని దుయ్యబడుతూ రాష్ట్రంలోని 33 జిల్లాల కలెక్టరేట్ల కార్యాలయాలను భారీవర్షాలను లెక్కచేయకుండా ముట్టడించి నిరసనలు తెలిపామన్నారు. కులగణన కోసం సుప్రీంకోర్టు చెప్పిన విధంగా డెడికేషన్ కమిషన్ ఏర్పాటుచేసి కులగణన ఆధారంగా బిసి రిజర్వేషన్లను 42శాతానికి పెంచాలని, తర్వాతనే గ్రామపంచాయతీ ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం దొంగచాటు వ్యవహారంచేస్తే వినాయక చవితి తర్వాత లక్షలాదిమందితో హైదరాబాద్‌ను దిగ్బంధం చేస్తామని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించి బిసిలకు జనాభా ప్రాతిపదిక వాటాదక్కాలని స్పష్టం చేస్తుంటే ఆయన బొమ్మతో గెలిచిన ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం కులగణనపై మీనమేషాలు లెక్కబెట్టడం రాహుల్ ప్రతిష్టకు భంగం కలిగించడమేనని ధ్వజమెత్తారు. ఈ ఆందోళన కార్యక్రమానికి బిసి కులసంఘాల జెఏసి ఛైరన్ కుందారం గణేష్‌చారి, కన్వీనర్ బాలరాజ్‌గౌడ్, వేముల వెంకటేష్, మణిమంజరిలు నేతృత్వం వహించగా బిసి నేతలు సింగం నగేష్, మాదేశి రాజేందర్, సమతాయాదవ్, శ్యామల, దేవిక, సంధ్య, యాదయ్యగౌడ్, ప్రభాకర్, గౌతమి, వరలక్ష్మి, శంకరాచారి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, గణేశ్‌చారి, బాలరాజ్‌గౌడ్, వెంకటేష్, శ్యామల, దేవిక, యాదయ్యగౌడ్ తదితరులు

# పారాలింపిక్స్‌లో భారత్‌కు మరో స్వర్ణం, రజతం





## ఖాతాలో 9 కి చేరిన పతకాలు

## బ్యాడ్మింటన్‌లో పసిడితో మెరిసిన నితీశ్

## డిస్కస్ త్రోలో తళుకులతో యోగేశ్

**న్యూఢిల్లీ:** పారాలింపిక్స్‌లో భారత్ అథ్లెట్లు సత్తా చాటుతూ పతకాల వేటలో సాగుతున్నారు. దీంతో పతకాల పరంపర కొనసాగుతోంది. తాజాగా పారాలింపిక్స్‌లో భాగంగా సోమవారం జరిగిన క్రీడల్లో ఒక స్వర్ణం, మరో రజతం భారత్ ఖాతా లోకి చేరాయి. దీంతో భారత్ ఖాతాలో రెండో స్వర్ణం చేరినట్లయింది. పారిస్‌లో పతకమే లక్ష్యంగా పెట్టుకున్న నితీశ్ చరిత్ర సృష్టించాడు. పారా ఒలిం పిక్స్‌లో పురుషుల బ్యాడ్మింటన్ సింగిల్స్ పసిడి పోరులో నితీశ్ అదరగొట్టాడు. ఎఫ్‌ఎల్-3 ఈవెంట్‌లో భారత్ ప్లేయర్ నితేశ్ కుమార్ గోల్డ్ మెడల్ సాధించాడు. ఫైనల్లో నితేశ్ గ్రేట్ బ్రిటన్‌కు చెందిన డేనియల్ బెథెల్‌ను మూడు సెట్లలో ఓడించాడు. తొలి సెట్‌ను 21-14తో అలవోకగా గెలుపొందిన నితీశ్ రెండో సెట్ కోల్పోయాడు. అయితే నిర్ణయాత్మక మూడో సెట్‌లో పంజా విసిరిన భారత్ షట్లర్ నితీశ్ తన ప్రత్యర్థికి చెమటలు పట్టించాడు. డానియర్ కూడా ఏ మాత్రం తగ్గ లేదు. అయినా చివరకు అతడికి ఓటమి తప్పలేదు. ఆల్ ఓవర్‌గా బెథెల్‌పై 21-14, 18-21, 23-21 తేడాతో నితేశ్ విజయం సాధిం చాడు. కాగా పారాలింపిక్స్‌లో భారత్‌కు చెందిన డిస్కస్ త్రోయర్ యోగేశ్ కథునియా రజతంతో మెరిశాడు. సోమవారం నాటి ఫైనల్స్‌లో 22 ఏండ్ల ఈ అథ్లెట్ డిస్కస్‌ను తొలి ప్రయత్నంలోనే 42.22 మీటర్ల దూరం విసిరాడు.

ఎఫ్ 56 కేటగిరీలో యోగేశ్ కథూనియా ఈ రజత పతకం సాధించాడు. బ్రెజిల్‌కు చెందిన క్లాడి బటిస్ట్ డోస్ శాంటోస్ స్వర్ణ పతకం కైవసం చేసుకున్నాడు. పారాలింపిక్స్‌లో బటిస్ట్‌కు ఇది వరుసగా మూడో స్వర్ణం కావడం విశేషం. నేటి ఈవెంట్‌లో బటిస్ట్ తన ఐదో ప్రయత్నంలో డిస్కస్‌ను 46.86 మీటర్ల దూరం విసిరాడు. ఇది పారాలింపిక్స్ రికార్డు. ఈ కేటగిరీలో గ్రీస్‌కు చెందిన కాన్‌స్టాంటినోస్ జోయు నిస్ 41.32 మీటర్ల దూరం డిస్కస్‌ను విసిరి మూడో స్థానంతో కాంస్యం సొంతం చేసుకున్నాడు. కాగా పారాలింపిక్స్‌లో తొలిసారిగా భారత్ షూటర్ అవని లేఖరా స్వర్ణ పతకంతో బోణీ చేసింది. తదుపరి 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో మోనా అగర్వాల్, మనీశ్ నర్వాల్‌లు కాంస్యతంతో మెరిశారు. అంతరం 100 మీటర్ల రేసులో ప్రీతి పాల్ కాంస్యంతో కంచు మోత మోగించింది. అంతే కాకుండా 200 మీటర్ల టీ35 పరుగుల పోట ీలోనూ ప్రీతి మరో కాంస్యాన్ని కొల్లగొట్టింది. ఇదే సమయంలో పరుషుల హైజంప్ టీ 47లో యంగ్ అథ్లెట్ నిషాద్ కుమార్ రజత పతాకాన్ని సాధిం చాడు. అలాగే 10మీటర్ల ఎయిర్‌పిస్టల్ ఎస్‌హెచ్-1 విభాగంలో రుబీనా ఫ్రాన్సిస్ రజతంతో మెరిసింది. తాజాగా నితీశ్, యోగేశ్ సాధించిన స్వర్ణం, రజతంతో ప్రస్తుత పారాలింపిక్స్‌లో భారత్ పత కాల సంఖ్య 9 కి చేరింది. ఇందులో 2 స్వర్ణం, 3 రజతాలు, 4 కాంస్య పతకాలు ఉన్నాయి.



## ఇంగ్లండ్ చేతిలో శ్రీలంక చిత్తు

### 190 పరుగుల భారీ విజయం

**న్యూఢిల్లీ:** శ్రీలంక చిత్తు చిత్తుగా ఓటమిపాలైంది. లార్డ్స్ వేదికగా శ్రీలంకతో జరిగిన రెండో టెస్టులో 190 పరుగుల తేడాతో ఇంగ్లండ్ ఘన విజయం సాధించింది. దీంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే ఇంగ్లండ్ కైవసం చేసుకుంది. 483 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక 292 పరుగులకు ఆలౌట్ అయింది. లంక బ్యాటర్లలో కరుణ్‌రత్నే 55 పరుగులు, చందీమాల్ 58 పరుగులు, ధనుంజయ డి సిల్వా 50 పరుగులు చేసి హాఫ్ సెంచరీలతో పోరాడినప్పటికీ తమ జట్టును మాత్రం గెలిలించలేకపోయారు. ఇంగ్లండ్ బౌలర్లలో గౌస్ అట్కిన్సన్ 5 వికెట్లతో చెలరేగగా, క్రిస్ వోక్స్, స్టోన్ తలా రెండు వికెట్లు సాధించారు. అంతకు ముందు రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 251 పరుగులకే ఆలౌట్ అయింది. కానీ తొలి ఇన్నింగ్స్‌లో ఆతిధ్య జట్టుకు 231 పరుగుల భారీ లీడ్ లభించింది. ఈ ఆధిక్యాన్ని కలుపుకొని 483 పరుగుల భారీ టార్గెట్‌ను లంకేయులు ముందు ఇంగ్లీష్ జట్టు ఉంచింది. ఈ కొండంత లక్ష్యాన్ని ఛేదించడంలో శ్రీలంక విఫలమైంది. కాగా తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 427 పరు గులు చేయగా, శ్రీలంక 196 పరుగులకే ఆలౌట్ అయింది. ఇక ఈ మ్యాచ్ రెండో ఇన్నింగ్స్‌లలోనూ ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ సెంచరీలతో మెరిశాడు. తొలి ఇన్నింగ్స్‌లో 143 పరుగులు చేసిన జో రెండో ఇన్నింగ్స్‌లో 103 రన్స్‌తో సత్తా చాటాడు. అదేవిధంగా ఇంగ్లండ్ పేస్ బౌలర్ అటట్కిన్సన్ కూడా అద్భుతమైన ప్రదర్శన కనపరిచాడు. ఎనిమిదో స్థానంలో వచ్చి సెంచరీతో చెలరేగిన అట్కిన్సన్ బౌలింగ్‌లోనూ అదరగొట్టాడు. ఓవరాల్‌గా 7వికెట్లుపడగొట్టి ఇంగ్లండ్‌విజయంలో కీలకపాత్ర పోషించాడు.

## మహరాజా ట్రోఫీ ఛాంపియన్‌గా మైసూర్




**న్యూఢిల్లీ:** మహారాజా ట్రోఫీ - 2024లో మైసూర్ వారియర్స్ ఛాంపియన్‌గా అవతరించింది. కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ నిర్వహించిన ఈ టోర్నీలో భాగంగా బెంగుళూరు బ్లాస్టర్స్ జట్టుతో జరిగిన ఫైనల్ పోరులో 45 పరుగులతేడాతో మైసూర్ వారియర్స్ గెలు పొంది ట్రోఫీని ముద్దాడింది. బెంగుళూరులోని చిన్న స్వామి స్టేడియంలో జరిగిన ఈ టైటిల్ మ్యాచ్‌లో టాస్ గెలిచిన బెంగుళూరు బ్లాస్టర్స్ తొలుత బౌలింగ్ చేసింది. ఈ క్రమంలో ఓపెనర్ కార్తీక్ 71 పరుగులు, కెప్టెన్ కరుణ్ నాయర్ 66 పరుగులు చేసి అర్థ శతకాలతో మెరవగా, మిడిలార్డర్ బ్యాటర్ మనోజ్ భండాగే 13 బంతుల్లోనే 44 పరుగులతో దుమ్ము లేపాడు. అతడి ఇన్నింగ్స్‌లో 5 సిక్సర్లు, 2 ఫోర్లు ఉండగా, స్ట్రైక్ రేటు 338.46 కావడం గమనార్హం. కాగా ఈ టీ20 టోర్నీ ఆద్యాంతం బ్యాటింగ్‌తో అదరగొట్టిన మైసూర్ జట్టు కెప్టెన్ కరుణ్ నాయర్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచాడు. 12 మ్యాచ్‌లలో కలిపి 560 పరుగులు సాధించి సూపర్ ఫామ్ కొనసాగించాడు.

## రోహిత్ వద్దు..ధోనీ ముద్దు

### షాక్ ఇచ్చిన హెడ్ కోచ్ గంభీర్

**న్యూఢిల్లీ:** భారత్ క్రికెట్ టీమ్ కెప్టెన్ రోహిత్ శర్మకు టీమిండియా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ ఎవరూ ఊహించని షాక్ ఇచ్చాడు. ఈ నెల 19వ తేదీ నుండి బంగ్లాదేశ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో భారత్ జట్టు బరిలోకి దిగనుంది. అందుకు ఆటగాళ్లు సిద్దమవుతున్నారు. ఇదిలా ఉంటే గౌతమ్ గంభీర్ తన ఆల్ టైమ్ ఇండియా బెస్ట్ వన్డే ప్లేయింగ్ 11ను సెలక్ట్ చేశాడు. టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మను తమ జట్టులో చేర్చుకోకుండా దూరం పెట్టాడు. గంభీర్ తన టీమ్‌లో వీరేంద్ర సెహ్వాగ్‌ను ఓపెనర్‌గా చేర్చుకున్నాడు. ద్రవిడ్‌ను మూడో స్థానంలో, నాలుగో స్థానంలో సచిన్‌ను, విరాట్ కోహ్లీకి 5వ ర్యాంక్ ఇచ్చాడు.

## మహిళల బిగ్‌బాష్ లీగ్‌లో భారత్ ప్లేయర్లు




### టీమిండియా కెప్టెన్‌కు అవమానం

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా వేదికగా జరగబోయే ప్రతి ష్టాత్మక మహిళల బిగ్ బాష్ లీగ్ (డబ్ల్యూ బీబీఎల్)- 2024లో 6గురు భారత్ మహిళా క్రికెటర్లు ఆడనున్నారు. అయితే భారత్ మహిళా జట్టు కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్‌కు మాత్రం అవమానం జరిగింది. బిగ్ బాష్ లీగ్‌లో ఘనమైన ట్రాక్ రికార్డు కలిగిన హర్మన్‌పై ఏ ఫ్రాంచైజీ ఆసక్తి చూపకపోవడం గమనార్హం. మహిళల బిగ్ బాష్ లీగ్ నిమిత్తం నిన్న ఆటగాళ్ల వేలం జరిగింది. ఈ మహిళల బిగ్ బాష్ లీగ్ డ్రాఫ్ట్‌లో మొత్తం 19 మంది భారత్ మహిళా ఆటగాళ్లు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఇందులో కేవలం టీమిండియాలోని 6గురు మాత్రమే వివిధ ఫ్రాంచైజీల చేత ఎంపిక చేసుకోబడ్డారు. ఆరుగురు మహిళలా క్రికెటర్లను కొనుగోలు చేసిన వివిధ ఫ్రాంచైజీలు టీమ్ కెప్టెన్ హర్మన్‌ను తీసుకునేందుకు ఇష్టపడక పోవడం అభిమానుల్లో చర్చనీయాంశమైంది. టీమిండియాలోని వైస్ కెప్టెన్ స్మృతి మంధానను అడిలైట్ స్ట్రైకర్స్ ఫ్రాంచైజీ ముందస్తుగా (ఫ్రీ సైన్డ్) సొంతం చేసుకోగా, దయాలన్ హేమలత పెర్త్ ఫ్రాంచైజీ, యస్తికా భాటియా, దీప్తి శర్మలను మెల్ బోర్న్ స్టార్స్ ఫ్రాంచైజీ, ఆల్ రౌండర్ శిఖా పాండే, స్టార్ బ్యాటర్ జెమీయా రోడ్రిగ్స్‌లు బ్రిస్బేన్ హీట్ ఫ్రాంచైజీ ఈ డ్రాఫ్ట్ వేలంలో కొనుగోలు చేశాయి. కానీ హర్మన్‌ను కొనుగోలు చేసేందుకు ఫ్రాంచైజీలు ఏవీ ముందుకు రాలేదు. హర్మన్ బిగ్ బాష్ లీగ్‌లో 62 మ్యాచ్‌లు ఆడి 117.16 స్ట్రయిక్ రేట్‌తో 1,440 పరుగులు చేసిన ట్రాక్ రికార్డు ఉంది. 35 ఏళ్ల హర్మన్ మెల్‌బోర్న్ రెనెగేడ్స్, సిడ్నీ థండర్ తరపున 5 సీజన్ల పాటు బిగ్ బాష్ లీగ్‌లో పాల్గొంది.

## ఫ్లెక్స్ ఫ్యూయల్ వాహనాలపై జిఎస్‌టి కుదించాలి: గడ్కరీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** ఫ్లెక్స్ ఫ్యూయల్ వాహనాలపై జిఎస్‌టి తగ్గించాల్సిన అవసరం ఉందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ సూచించారు. ఈ తరహా వాహనాలపై జిఎస్‌టిని 12శాతానికి పరిమితం చేయాలన్నారు. జిఎస్‌టి తగ్గించడంలో రాష్ట్రాల ఆర్థిక మంత్రుల పాత్ర కీలకమని వ్యాఖ్యానించారు. బయో ఎనర్జీ అండ్ టెక్ ఎక్స్‌పోలో ఆయన మాట్లా డారు. శిలాజ ఇంధనాల వినియోగం తగ్గించి బయో ఫ్యూయల్ వాడకాన్ని ప్రోత్స హించాల్సిన అవసరం ఉందన్నారు. ఒకటి కంటే ఎక్కువ ఇంధన రకాలతో నడిస్తే వాటిని ఫ్లెక్స్ ఫ్యూయల్ వాహనాలు అంటారు. సాధారణంగా పెట్రోల్ ప్లస్ ఇథనాల్, మిథనాల్ వంటి ఇంధనాలతో వీటిని నడపొచ్చు. అయితే ఈ తరహా వాహనాలపై జిఎస్‌టి తగ్గించాలంటే రాష్ట్రాల ఆర్థికమంత్రుల సాయం ముఖ్యమన్నారు. ఇదే విష యమై గతంలో యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్య నాథ్‌ను కోరినట్లు చెప్పారు. ఇటీవల మహారాష్ట్ర ఆర్థిక మంత్రి అజిత్ పవార్ తోనూ ఇదే విషయమై మాట్లాడానని చెప్పారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ నేతృత్వంలో నిర్వహించే జిఎస్‌టి కౌన్సిల్ సమా వేశంలో ఈ అంశం గురించి లేవనెత్తాలని సూచించి నట్లు చెప్పారు. యేటా మన దేశం రూ.22 లక్షల కోట్ల విలువైన శిలాజ ఇంధనాన్ని దిగుమతి చేసుకుంటోందని గడ్కరీ అన్నారు. ఈ ఇంధన వాడకం అనేది పర్యావరణంపైనే కాకుండా ప్రభుత్వ ఖజానాపైనా భారం పడుతోం దన్నారు. అందుకే శిలాజఇంధనాల వాడకాన్ని తగ్గించి బయో ఫ్యూయల్ ను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. దీనివల్ల అటు వ్యవసాయ రంగానికీ మేలు చేకూర్చినట్లవుతుందన్నారు.




## 35% పెరిగిన టయోటా కిర్లోస్కర్ అమ్మకాలు

**ముంబై, సెప్టెంబర్ 2:** పండుగల సీజన్ సమీపిస్తున్న వేళ ప్రముఖ ఆటోమొబైల్ తయారీ కంపెనీ టయోటా కిర్లోస్కర్ అమ్మకాలు క్రమంగా పెరుగు తున్నాయి. తాజాగా కంపెనీ విడుదల చేసిన డేటా ప్రకా రం, ఆగస్టు నెలలో మొత్తం విక్రయాలు 35శాతం వృద్ధిని నమోదు చేసి 30,879 యూనిట్లకు చేరుకున్నాయి. గత యేడాది ఇదే నెలలో దేశీయ, ఎగుమ తుల్లో మొత్తం అమ్మకాలు 22,910 యూనిట్లు కాగా, ఈ సారి మరింత పెరగడం విశేషం. టయోటా కిర్లోస్కర్ ఉన్నతాధికారి శబరి మనోహర్, ఒక ప్రకటనలో మాట్లాడుతూ, పండు గల సీజన్‌ను సమీపిస్తున్నందున, మా ఉత్పత్తులకు డిమాండ్ ఉల్లాసంగా ఉంది. అన్ని డీలర్‌షిప్‌లలో విని యోగదారుల నుంచి మంచి డిమాండ్ లభిస్తుందని అన్నారు. ఎస్‌యువిలు, ఎంపివిలు కంపెనీ విక్రయాలు పెరగడానికి గణనీయంగా దోహదపడుతున్నాయి. ఈ సెగ్మెంట్ వాహనాలకు మార్కెట్లో పెరుగుతున్న ప్రాధాన్యతను ఇది ప్రతిబింబిస్తుంది. ఈ ధోరణి పట్టణకేంద్రాలకు మాత్రమే పరిమితం కాకుండా టైర్-2, టైర్-3 మార్కెట్‌లకు కూడా విస్తరించిందని ఆయన తెలి పారు. కంపెనీ వినియోగ దారుల నుంచి వస్తున్న డిమాంబ్ మేరకు ఆగస్టు లో ఇన్నోవా హైక్రాస్ జెడ్‌ఎక్స్ అండ్ జెడ్‌ఎక్స్ మోడ ళ్ల బుకిం గ్‌లను తిరిగి అందుబాటులోకి తెచ్చింది.




## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, సెప్టెంబర్ 2:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లనుంచి బలహీన సంకేతాలు కొనసాగినా, ఫైనాన్షియల్, ఐటి స్టాక్స్ మద్దతుతో సూచీలు వరుసగా 13వ రోజూ సూచీలు పరుగులు పెట్టాయి. ఈ క్రమంలోనే మరోసారి సరికొత్త రికార్డు గరిష్టాల వద్ద ముగిసాయి. సెన్సెక్స్ ఉదయం 82,725.28 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 82,725.28 పాయింట్ల వద్ద జీవన కాల గరిష్టాల వద్దకు చేరిన సూచీ, చివరికి 194.07 పాయింట్ల లాభంతో 82,559.84 పాయిం ట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 42.80 పాయింట్ల లాభంతో 25,278.70 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.92గా ఉంది. బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఐటిసి, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎన్‌టిపిసి, టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీఎయిర్ టెల్, ఎల్‌అండ్‌టి వంటి షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ 76 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా, బంగారం ఔన్స్ 2532 డాలర్ల వద్ద కొనసాగింది.

## సెబి చీఫ్‌పై కాంగ్రెస్ తీవ్ర ఆరోపణలు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2:** సెబి చీఫ్ మాధబి పురీ బుచ్‌పై కాంగ్రెస్ తీవ్ర ఆరోపణలు చేసింది. సెబి చైర్‌పర్సన్‌గా ఉంటూ, ఆమె ఐసిఐసిఐ బ్యాంకు నుంచి వేతనం తీసుకుంటున్నారంటూ ఆరోపించింది. ఈ మేరకు ఆ పార్టీ నేత పవన్ ఖేడా సోమవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. ఇది పరస్పర విరుద్ధ ప్రయోజ నాల కిందకే వస్తుందంటూ వ్యాఖ్యానించారు. ఇది ప్రజా సేవల్లో నైతికత, జవాబు దారీతనాన్ని ఉల్లంఘించడమే అవుతుందని పేర్కొన్నారు. ఒక కంపెనీలో పనిచేస్తూ ఒకచోట మాత్రమే వేతనం తీసుకోవాల్సి ఉంటుందని పవన్ అన్నారు. అలాంటిది సెబి చీఫ్ విషయంలో అలా జరగడం లేదన్నారు. సెబి పూర్తికాల సభ్యురాలిగా ఉన్న మాధబి ఐసిఐసిఐ బ్యాంకు, ప్రుడెన్షియల్ నుంచి వేతనం అందుకుంటున్నారని ఆరోపించారు. 2017-2024 మధ్య ఎంప్లాయీ స్టాక్ ఆప్షన్లు కూడా అందుకున్నారని పేర్కొన్నారు. ఒక అత్యున్నత నియంత్రణ సంస్థను నడిపిస్తున్న వ్యక్తులు ఇలా వేతనం అందుకోవడం సెబి నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు.

2017 నుంచి సెబి సభ్యురాలిగా ఉన్న బుచ్, 2022లో చైర్‌పర్సన్ అయ్యారని పవన్ వెల్లడించారు. గత యేడేళ్ల కాలంలో ఆమె సుమారు రూ.16 కోట్లకుపైగా వేతనం అందుకు న్నారని ఆరోపిం చారు. సెబి చీఫ్‌గా ఉంటూ ఐసిఐసిఐ నుంచి వేతనం ఎందుకు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై బయట వ్యక్తుల ప్రభావం పడకుండా పాదర్శకంగా విచారణ జరిపించాలని కోరారు. వేతనం అందుతుండడం వల్లే ఐసిఐసిఐ బ్యాంకుపై పలు విచారణలు నిలిచిపోయాయని ఆరోపించారు. సెబి చీఫ్ నియామకంలో కీలకమైన కేబినెట్ అపాయింట్‌మెంట్ కమిటీలో కీలక వ్యక్తులైన ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ సాను పవన్ ఖేడా తప్పుబట్టారు.




## ఎంఅండ్‌ఎం టోకు విక్రయాలు భేష్

**ముంబై, సెప్టెంబర్ 2:** మహీంద్రా అండ్ మహీంద్రా ఈ ఆగస్టులో మొత్తం తన టోకు అమ్మకాలు 9శాతం వార్షిక వృద్ధిని నమోదు చేసి 76,755 యూనిట్లకు చేరుకున్నాయి. దేశీయ ప్రయాణికుల వాహన అమ్మకాలు 16శాతం పెరిగి 43,277 యూనిట్లకు చేరుకున్నాయి. గతేడాది ఇదే సమయంలో ఈ అమ్మకాలు 37,270 మాత్రమే. కంపెనీ మొత్తం ఎగుమతులు గత నెలలో 26శాతం పెరిగి 3,060కు చేరాయి. గతేడాది ఆగస్టులో ఎగుమతులు 2,423. క్రితం యేడాది ఆగస్టులో ట్రాక్టర్‌విక్రయాలు, 21,676గా ఉంటే, ఈ యేడాది ఆగస్టు ఒకశాతం పెరిగి 21,917కు చేరాయని ఎంఅండ్‌ఎం తెలిపింది. ఈయేడాది రుతుపవనాలు ఆశాజనకంగాఉండడంతో ట్రాక్టర్ అమ్మ కాల్లో వృద్ధి అవకాశాలు మరింత పెరు గుతాయని మహీంద్రాఅండ్‌మహీంద్రా ఫార్మ్ ఎక్విప్‌మెంట్ సెక్టార్ ప్రెసి డెంట్, హేమంత్ సిక్కా తెలిపారు.




# వాణిజ్యం

## గాలా ప్రెసిషన్ ఐపిఒ షురూ..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2:** గాలా ప్రెసిషన్ ఇంజి నీరింగ్ ఐపిఒకు అనూహ్య స్పందన లభిం చింది. సోమవారం ప్రారంభమైన నిమిషాల్లోనే షేర్లన్నీ పూర్తిగా సబ్‌స్క్రైబ్ అయ్యాయి. 22.24 లక్షల షేర్లు పబ్లిక్ ఇష్యూలో అందుబాటులో ఉండగా, 47.77 లక్షల షేర్లకు బిడ్లు దాఖలయ్యాయి. రిటైల్ సెగ్మెంట్‌లో 3.15 రెట్లు, సంస్థాగతేతర ఇన్వెస్టర్ల విభా గంలో 2.54 రెట్ల షేర్లకు దరఖాస్తులు లభిం చాయి. సెప్టెంబర్ 4 వరకు సబ్‌స్క్రిప్షన్ కొనసాగుతోంది. గాలా ప్రెసిషన్ ఇంజినీరింగ్ తమ ఐపిఒ ధరకు రూ.503-529గా నిర్ణ యించింది. రిటైల్ ఇన్వెస్టర్లు రూ.14,812తో కనీసం 28 షేర్లకు బిడ్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. గరిష్ట ధర వద్ద మొత్తం రూ.168 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా నిర్దేశించు కుంది. ఈ ఐపిఒలో రూ.135.34 కోట్లు విలువ చేసే 25.58 లక్షల కొత్త షేర్లతో పాటు రూ.32.58 కోట్లు విలువ చేసే షేర్లు ఆఫర్ ఫర్ సేల్ కింద అందుబాటులో ఉన్నాయి. ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను తమిళ నాడులో కొత్త తయారీ కేంద్రం ఏర్పాటుపు, కొత్త పరికరాల కొనుగోలు, రుణ చెల్లింపులు వంటి వాటికి వినియోగిస్తామని కంపెనీ తెలిపింది. మరికొన్ని నిధులను కార్పొరేట్ అవసరాలకు కూడా వాడతామని చెప్పింది. గాలా ప్రెసిషన్ ఇంజినీరింగ్ డిస్క్ అండ్ స్ట్రిప్ స్ప్రింగ్స్, కాయిల్ అండ్ స్పైరల్ స్ప్రింగ్స్, స్పెషల్ ఫాస్టెనింగ్ సొల్యూషన్ వంటి టెక్నికల్ స్ప్రింగులకు సంబంధించిన ప్రెసిషన్ పరికరాలను తయారు చేస్తుంటుంది. కంపెనీ తమ ఉత్పత్తులను ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీలు, టైర్-1, ఛానెల్ పార్ట్‌నర్లకు అందచేస్తుంటుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14